మహిళ గుర్తింపుకై పెన్ను
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

3-10-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 246 పేజీలు: 12 వెల: 6.50



ఇజ్రాయెల్ తర్వాతి టార్గెట్ ఖమేనీ!
రైల్వే ట్రాక్ పేల్చివేత: జార్ఖండ్‌లో దుండగుల దుశ్చర్య
5లో




బుధవారం న్యూఢిల్లీలో స్వచ్ఛతా కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి రోడ్డు శుభ్రం చేస్తున్న ప్రధాని మోడీ



బుధవారం మచిలీపట్టణంలో స్వచ్ఛతసేవ కార్యక్రమంలో రోడ్లు శుభ్రం చేసిన సిఎం చంద్రబాబు

# రాష్ట్రంలో చెత్తపన్ను రద్దు

**సంక్రాంతి నుంచి పి-4 కార్యక్రమం అమలు**

**దీపావళి నుంచి మహిళలకు ఉచిత సిలిండర్లు**

**మచిలీపట్నంలో స్వచ్ఛతాసేవ కార్యక్రమంలో రోడ్లు శుభ్రం చేసిన సిఎం చంద్రబాబు**

**2025 డిసెంబర్‌కు బందరు పోర్టు నిర్మాణం పూర్తి**

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పేదరికం నిర్మూలించడమే ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు.ఈ క్రమంలోనే సంక్రాంతి నుంచి సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా సంక్రాంతి నుంచి పి-4 కార్యక్రమం అమలు చేయనున్నట్లు వెల్లడించారు.ఆకలి,దారిద్ర్యం అనే పరిస్థితులులేని సమాజం ఏర్పాటు చేసే దశగా ఈ కార్యక్రమంలో ఉంటుందన్నారు.రాష్ట్రంలో ఇక నుంచి చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు ప్రకటించారు.నేటి నుంచి ఎక్కడా చెత్తపన్ను వసూలు చేయవద్దని ఆదేశించారు..గాంధీ జయంతి సందర్భంగా మచిలీపట్టణంలో నిర్వహించిన స్వచ్ఛత సేవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్వేచ్ఛత సేవా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు, నగరానికి చెందిన వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి సిఎం చంద్రబాబు స్వయంగా రోడ్డులు ఊడ్చారు.ఈ క్రమంలోనే ఆయన నేషనల్ కాలేజీ సెంటరులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిని అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మచిలీపట్టణంలో జరిగిన గాంధీజయంతి సభలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు.మహాత్మాగాంధీ అహింసా సిద్ధాంతంతో ముందుకు వెళ్లారన్నారు.బానిసత్వం వద్దు, స్వాతంత్రమే ముద్దు అని నినదించారు.2014 అక్టోబరు2 స్వచ్ఛ భారత్‌కు ప్రధాని నరేంద్రమోడీ శ్రీకారం చుట్టారన్నారు.దీనికి అందరం ఆయనకు అభినందనలు చెప్పాలి.నీతి ఆయోగ్‌లో స్వచ్ఛ భారత్‌పై ఉపసంఘం ఏర్పాటు చేసారు.దీనికి తాను చైర్మన్‌గా ఉన్నాను,చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను, రాష్ట్రంలో 2019లో వచ్చిన ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. రోడ్లపై 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. సంవత్సరంలోపు చెత్త మొత్తం శుభ్రం చేయించాలని పురపాలక మంత్రి పి,నారాయణను ఆదేశించామన్నారు.

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ధ్యేయంగా ముందుకు వెళ్లాలి,2029 నాటికి ఈ లక్ష్యానికి చేరుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సేవకులు కావాలన్నారు.భవిష్యత్తులో రోడ్లపై చెత్త ఉండకూడదన్నారు.ప్రజలు ఆరోగ్యం బాగుండంటే దానికి కారణం స్వచ్ఛసేవకులే, కొందరు స్వార్థపరులు ఆంధ్ర జాతీయ కళాశాలను కబ్జా చేసారు. ప్రభుత్వం దాన్ని స్వాధీనం చేసుకుంటుందన్నారు.జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్యపేరు మీద వైద్యకళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు. సంక్రాంతినుంచి పి-4 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం.,డ్వాక్రా సంఘాల తరహాలో స్వచ్ఛ సేవకుల కోసం ప్రత్యేక గ్రూపులు ఏర్పాటు చేస్తామన్నారు.స్వచ్ఛ సేవకుల కుటుంబాలను ఆదుకుంటామన్నారు. >>2



బుధవారం కుమార్తెలతో కలిసి తిరుమలేశుని ధ్వజస్తంభం వద్ద మొక్కుతున్న డి.సిఎం పవన్ కల్యాణ్

## కుమార్తెలతో కలిసి పవన్

# శ్రీవారి దర్శనం

- ప్రాయశ్చిత్త దీక్ష విరమణ
- డిక్లరేషన్‌పై చిన్నకుమార్తె తరపున సంతకం
- భక్తితో అన్నప్రసాదం స్వీకరణ
- వారాహి డిక్లరేషన్ బుక్‌కు స్వామివారి ఆశీస్సులు

**తిరుమల,అక్టోబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి,జనసేనాని పవన్ కల్యాణ్ ఇద్దరు కుమార్తెలతో కలిసి బుధవారం ఉదయం కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. దేవుని లడ్డూల తయారీలో కల్తీనెయ్యి ఉపయోగించారని వివాదంతో స్వామి అపచారం జరిగింది... క్షమించమని వేడుకుంటూ ఆయన చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకూడా విరమించారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో పవన్‌కల్యాణ్ ఇద్దరు కుమార్తెలు ఆద్యకొణిదెల, పలీనా అంజలి కొణిదెలతో కలిసి ఆలయ మహాద్వారం నుండి లోనికెళ్ళారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనంద నిలయంలోనికి చేరుకుని ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ భాస్కర్, వింగ్ విఎస్‌ఒ ఎస్టీవిరామ్‌కుమార్ ,అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలను డిసిఎం పవన్‌కల్యాణ్‌కు అందజేశారు. వారివెంట తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ హరిప్రసాద్ ఉన్నారు. కాగా శ్రీవారి దర్శనం ముగించుకుని దీక్షను కూడా పవన్ విరమింపజేశారు. ఇదిలా >>2



# ఆరని మంటలు

## భారీ దాడులకు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్

## ఇరాన్ అణు, చమురు కేంద్రాలే టార్గెట్

## ఐక్యరాజ్యసమితి చీఫ్‌పై ఇజ్రాయెల్ నిషేధం

**బీరూట్, అక్టోబరు 2:** దక్షిణ లెబనాన్‌లోనికి ప్రవేశించి హెజ్‌బొల్లా సొరంగకేంద్రాలన్నింటినీ ధ్వంసంచేసేందుకు వెళ్లిన ఇజ్రాయిల్ సైనికుల్లో ఎనిమిది మంది ఇరాన్ సైన్యం చేతిలో హతులవడంపై ఇజ్రాయిల్ కలవరపాటుకు గురయింది. ఇరాన్ అతిపెద్ద తప్పుచేసిందని, ఇందుకు భారీ మూల్యం తప్పదని ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయిల్‌ప్రధాని చేసిన హెచ్చరికలతో పశ్చిమాసియా ప్రాంతం మొత్తం అతలాకుతలం అవుతోంది. మూడో ప్రపంచ యుద్ధం రానున్నదన్న సంకేతాలను వదులుతోంది. ఇరాన్ సుమారుగా 200కిపైగా క్షిపణులు ప్రయోగించిన సంగతి తెలిసిందే. అయితే ఇరాన్‌ర క్షణవ్యవస్థ ఐరన్‌డోమ్‌సాయంతో వాటన్నింటినీ తిప్పికొట్టామని ప్రకటించింది. ఈలోపు ఇజ్రాయెల్‌లోని అత్యంత శక్తివంతమైన సంస్థ మొసాద్, ఇతర విభాగాల కమాండోలు భూమిపైనుంచే హెజ్‌బొల్లా స్థావరాలను అంతంచేసే లక్ష్యంతో దక్షిణ లెబనాన్ సరిహద్దులను దాటివెళ్లారు. సమర్థవంతంగా కార్యాచరణ అమలుచేస్తున్న తరుణంలోనే ఎనిమిది మంది సైనికులను ఇరాన్ హతమార్చిందని ఇజ్రాయిల్‌ప్రకటించింది. ఇరాన్‌ను ఓడించక తప్పదని ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. ఇరాన్‌లోని అణుకేంద్రాలు, చమురుకేంద్రాలే లక్ష్యంగా దాడులుచేస్తామని,ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించింది.

ముందురోజు దాడివల్ల పెద్దగా నష్టం లేకపోయినా దాడికి మా స్పందన తప్పదని ఇజ్రాయిల్ ఐడిఎఫ్ అధికారులు తేల్చిచెప్పారు. ఇరాన్ అణుకేంద్రాలే లక్ష్యంగా ముందుకువెళ్లే అవకాశాలున్నట్లు ఐడిఎఫ్ తీరుతెన్నులు స్పష్టం చేస్తున్నాయి. ఇరాన్ తమదేశాన్ని లక్ష్యంగా చేసుకుని దాడికి దిగిన క్షిపణులు విఫలం అయ్యా యన్నారు. ఇరాన్ దాడిచేయడంద్వారా తీవ్రమైన తప్పుచేసిందని అందుకు మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్‌నెతన్యాహు అన్నారు. దాడిచేసేవారిపైనే ఎదురుదాడిజరుగుతుందని స్పష్టంచేసారు. కాగా ఇజ్రాయెల్ సైనికస్థావరాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణుల దాడులుచేసింది. వీటిలో ఒక క్షిపణి ఇజ్రాయెల్‌రాజధాని టెల్ అవీవ్‌లోని మొస్సాద్ ప్రధాన కార్యాలయం సమీపంలోపడింది. దీనితో భారీగుంత ఏర్పడింది. ఈదాడులతో అప్రమత్తం అయిన ఇజ్రాయెల్ తమ దేశపౌరులను అలర్ట్‌చేసింది. పౌరులపై దాడులుచేయాలన్నది తమ లక్ష్యం కాదని ఇరాన్‌ప్రకటిస్తూ హెజ్‌బొల్లాచీఫ్, హమాస్ చీఫ్‌ల హత్యకునిరసనగానే తాము దాడులుచేసినట్లు ప్రకటించుకుంది. నెవాటిమ్ ఎయిర్‌బేస్‌తోపాటు అక్కడున్న ఎఫ్35 యుద్ధవిమానాలు, నెవాటిమ్ మిలిటరీ స్థావరాలే లక్ష్యంగా దాడులుచేసామని ప్రకటించారు.

**ఐక్యరాజ్యసమితి చీఫ్‌పై ఇజ్రాయెల్ నిషేధం**

ఓవక్కదాడులు ప్రతిదాడులతో అతలాకుతలం అవుతుంతే ఇజ్రాయెల్ మరో కీలకనిర్ణయం ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియో గ్యుటెర్రెస్ తమ దేశంలోనికి ప్రవేశించకుండా ఆదేశం నిషేధం ప్రకటించింది. ఇరాన్ మిసైల్‌దాడిని ఖండించకపోవడంతో ఇజ్రాయెల్‌కు ఆగ్రహం కలిగింది. ఇజ్రాయెల్‌లో పర్యటించకుండా బ్యాన్ విధించింది.

యుఎన్ సెక్రటరీ జనరల్ గ్యుటర్రెస్ వక్తిత్వంలేని మనిషి అని ఇజ్రాయెల్ మంత్రి కాట్జ్ విమర్శించారు. ఇరాన్ దాడిని ఖండించలేని ఎవరికైనా ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించే అర్హత లేదని తేల్చిచెప్పారు. ఇజ్రాయెల్‌పై గత ఏడాదిఅక్టోబరులో జరిగిన దాడిని కూడా గుటెర్రెస్ ఖండించలేదని, కాని ఇజ్రాయెల్ తమ దేవ పౌరు లకు రక్షణ కల్పిస్తున్నదన్నారు.

## స్వచ్ఛతా అభియాన్ కింద

# రూ.10 వేల కోట్ల ప్రాజెక్టులు

**పదేళ్లు పూర్తి సందర్భంగా స్వచ్ఛతా కార్యక్రమంలో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** దేశంలోని ప్రతి పౌరుడు పరిశుభ్రతను పాటించడం తమ జీవితంలో భాగంగా మలుచుకోవాలని, స్వచ్ఛతా అనేది జీవితకాలం పాటించాల్సిన ముఖ్య ఆవశ్యక విధానమని ప్రధానిమోడీప పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక్కసారితో ముగిసిపోయే హామీ కాదని చెప్పిన మోడీ స్వయంగా పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్‌భారత్‌మిషన్‌ప్రారంభించి పదేళ్లు పూర్తియిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ 140 కోట్ల మంది భారతీయుల చేతుల్లోనే స్వచ్ఛతను ఒక ప్రజాఉద్యమంగా తీసుకువచ్చామని, ప్రతిఒక్కరూ ఈమిషన్‌లో మరింతగా భాగస్వాములు కావాలన్నారు. పక్షంరోజులపాటు నిర్వహించిన సేవా పక్వాడాలో సుమారు 27 లక్షలకుపైగా కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించామని 28 కోట్లమందికిపైగా ప్రజలు భాగస్వాములయ్యారని ఇదొకశుభపరి ణామం అని అన్నారు. పారిశుధ్య కార్మికులు, ఆధ్యాత్మిక వేత్తలు, క్రీడాకారులు, సెలబ్రిటీలు, స్వచ్ఛంద సంఘాలు, మీడియా సిబ్బందికూడా ఈ స్వచ్ఛ్ భారత్‌మిషన్ విజయవంతం కావడానికి కీలకంగా పనిచేసారని కొనియాడారు. పదివేలకోట్ల విలువైన స్వచ్ఛతాప్రాజెక్టులు బుధవారం ప్రారంభం అయ్యాయని మిషన్ అమృత్ కింద జల, మురుగునీటి శుద్ధిప్లాంట్లను వివిధ నగరాల్లో ఏర్పాటు చేసామన్నారు. నమామిగంగే ప్రాజెక్టు, గోవర్ధన్ ప్లాంట్‌ల ఏర్పాటుతో వ్యర్థాలనుంచి బయోగాస్ ఉత్పత్తిచేసి స్వచ్ఛభారత్‌మిషన్‌మరింత గర్వకారణంగామారిందన్నారు. వెయ్యిసంవత్సరాలు గడిచినా కూడా నేడు ప్రారంభించిన స్వచ్‌భారత్ అభియాన్ గుర్తుకువస్తుందని ఈ మిషన్‌ప్రపంచం లోనే అతిపెద్ద, విజయవంతంమైన కార్యాచరణ అని, ప్రజలు భాగస్వామ్యంతో ప్రజల పర్యవేక్షణ లోనే నడిచిన అతిపెద్దప్రణాళిక అని మోడీ చెప్పారు. పదేళ్లక్రితం 60శాతం మంది బహిరంగ మరుగుదొడ్లనే ఆశ్రయించేవారని కానీ ఇపుడు బహిరంగ వ్యవస్థనే నిర్మూలించుకోగలిగామని చెప్పారు. పాఠశాలల్లో ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం వల్ల బాలికల హాజరుశాతం కూడా పెరిగిందన్నారు.

యునిసెఫ్ అధ్యయనంలో గ్రామీణ కుటుంబాలు ప్రతి ఏటా పరిశుభ్రతను పెంపొందించుకోవడం ద్వారా సాలీనా 50వేల రూపాయలు ఆదా చేసుకోగలుగుతున్నారన్నారు. ఈసందర్భంగా 9600 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. పారిశుధ్యం, స్వచ్ఛతకు సంబంధించిన ప్రాజెక్టులే వీటిలోఉన్నాయి. అమృత్, అమృత్ 2.0, క్లీన్‌గంగ జాతీయ మిషన్ కింద 15 బయోగ్యాస్‌ప్లాంట్ల ప్రాజెక్టులుకూడా గోబర్ధన్ పథకం కిందప్రారంభించామని మోడీ చెప్పారు. కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖమంత్రి మనోహర్‌లాల్‌ఖట్టర్, సహాయ మంత్రి జైశక్తి రాజ్‌భూషన్ చౌదరి, తోఖాన్‌సాధు, వివిధ మంత్రిత్వశాఖల కార్యదర్శులు పాల్గొన్నారు

## 'రైల్వే రన్నింగ్ సిబ్బంది పని ఒత్తిడిని ఆపాలి'

### నల్లబ్యాడ్జీలతో మజ్దూర్ యూనియన్ నిరసన

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 2 ప్రభాతవార్త:** గుంతకల్లు రైల్వే డివిజన్‌లో లోకోరన్నింగ్ సిబ్బందిపై ఉన్న పనిభారాన్ని తక్షణం తగ్గించి, పనిఒత్తిడిని ఆపాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ముక్తకంఠంతో డిమాండ్ చేసింది. మహాత్మా గాంధీజయంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక చీఫ్ క్రూ కంట్రోలర్ లాబీ కార్యాలయం వద్ద తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు శాంతియుతంగా సత్య గ్రహం స్ఫూర్తితో రైల్వే లోకో రన్నింగ్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ బ్రాంచ్ కార్యదర్శి యస్.ఎం.బాషా తదితరులు మాట్లాడుతూ.. గుంతకల్లు డిపోకు చెందిన సిబ్బందిని గుత్తి-గుంతకల్లు ఎల్ఆర్ఎస్ ఇవ్వడాన్ని వెంటనే ఆపాలని, గుంతకల్లు డిపో సిబ్బందికి గుత్తి, తోరణగల్లు, రాయచూరులలో పనిచేయించడాన్ని ఆపాలని, హెడ్ క్వార్టర్స్ బైపాస్ పనివిధానాన్ని, 72 గంటల పని విధానాన్ని ఆపాలని 30 గంటలకు ఇచ్చే పిఆర్‌ను రెగ్యులర్‌గా ఇవ్వాలని, ప్రస్తుతం ఉన్న పని విధానాన్ని కొనసాగించాలని మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.

# కల్తీ నెయ్యి కనుకనే తక్కువ ధర

## తిరుమలలో దోపిడిపై ప్రతి ఒక్కరికి ఖైదు తప్పదు

## వాస్తవాలు చెప్పే బాధ్యత సిఎంపై ఉంది

## టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణా రెడ్డి

**నెల్లూరు, అక్టోబరు 2, ప్రభాతవార్త వైద్యం:** ప్రజల చేత ఎన్నుకోబడిన వ్యక్తి ప్రభుత్వాలు, ప్రజలను మోసం చేస్తుంటే వాటిని వారికి తెలియజేయాల్సిన బాధ్యత ఒక ముఖ్యమంత్రిగా చంద్రబాబుపై ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో వెంకటరమణారెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ప్రజలకు జీవోలను తెలియపరిచే విధంగా చేస్తున్న ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడు అని ఆయన కొనియాడారు. అందులో భాగంగానే తిరుమల కూడా చంద్రబాబు బహిర్గతం చేయడంలో ఎలాంటి తప్పులు లేదన్నారు. కాళహస్తికి తిరుపతికి మధ్య ఉన్న వైష్ణవి మిల్క్ డైరీ ఫ్యాక్టరీకి సంబంధించిన నెయ్యితో నింపిన టాంకర్ రెండో తేదీన ఏడోనెలలో సాయంత్రం 6గంటలకు బయలు దేరిన ట్యాంకర్ తిరుమలకి వెళ్లాల్సి ఉండగా దిండిగల్ ఏ ఆర్ ఫుడ్స్‌కి వెళ్లిందని ఆయన తెలియజేశారు. తిరిగి అదే ట్రక్కు జులై 4వ తేదీ మూడు గంటల 50 నిమిషాలకు తిరుమలకి చేరుకుందన్నారు. వైష్ణవి ఫుడ్స్‌కి సంబంధించిన ట్రక్కు లేబుల్ని ఏఆర్ ఫుడ్స్ లేబుల్‌గా మార్చుకొని తిరుమలకి చేరుకుందన్నారు. ఏఆర్ ఫుడ్స్‌కి సప్లయర్స్ వైష్ణవి మిల్క్ డైరీ సంస్థ అన్నాడు. ఏఆర్ ఫుడ్స్‌కి సరఫరా చేసే శక్తి లేదన్నాడు. ఒకే ట్రక్కు 2వేబిల్స్‌తో గొడ్డు మాంసం, జంతు కళేబరాలతో తయారు చేసిన నెయ్యిని లడ్డులలో వాడి హిందువుల మనోభావాలను జగన్ అండ్‌కో దెబ్బతీశారని ధ్వజమెత్తాడు. వైవి సుబ్బారెడ్డి ఈవో ధర్మారెడ్డి భూమా కరుణాకర్‌రెడ్డిలతో పాటు జగన్‌తో సహా ముంబై, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లలోని కంపెనీలతో ముందుగానే మాట్లాడుకుని టెండర్లను పిలవడం జరిగిందని ఆనం ఆరోపించారు. 800 కిలోమీటర్లు ఉన్న నిబంధనలను వైఎస్సార్సీ నాయకులు ఆయా కంపెనీలతో కుమ్మక్కై కావాలనే దీనిని వెయ్యి 5 వందల కిలోమీటర్లకు టెండర్ల నిబంధనలను మార్చాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించాడని వైవి సుబ్బారెడ్డి 2023లో మల్గంగా అనే మిల్క్ ప్రొడక్ట్ కంపెనీకి నెయ్యి కేజీ రూ.496 లకే ఆర్డర్ ఇచ్చాడని తెలిపారు. 496 రూపాయలు నుంచి రూ.296లకి ఏ విధంగా నెయ్యి ధరని తగ్గిస్తారని దానికి సమాధానం చెప్పాలన్నారు. ఒక ఏడాదిలో 50 శాతం తగ్గితే ఈ నెయ్యి ఎక్కడి నుంచి వస్తుందోప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. నెయ్యి ధరలను తగ్గించడంలో వైవి సుబ్బారెడ్డి తప్పు చేశాడా భూమా కరుణాకర్‌రెడ్డి తప్పు చేశాడా తెలియాల్సి ఉందన్నారు. జగన్‌కి రైట్ హ్యాండ్ అయినా సుబ్బారెడ్డి రూ.496కి ఒప్పుకున్నాడని లెఫ్ట్ హ్యాండ్ అయినా కరుణాకర్‌రెడ్డి రూ.294 రూపాయలకే కేజీ నెయ్యి ధరలను పెట్టారన్నారు. నాణ్యమైన ఆవు నెయ్యి ఈ ధరకు రావడం సాధ్యమేనా అని వీళ్ళ ఇద్దరిలో ఎవరు దోపిడి చేశారు తేల్చాల్సి ఉందన్నారు. అందుకనే దీనిపై సిట్ వేయడం జరిగిందన్నారు.





గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో మహాత్మునికి నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము



గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో మహాత్మునికి నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ



బుధవారం మచిలీపట్నంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు

# మహాత్ముడికి నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2:** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆయనకు నివాళులర్పించారు. బుధవారం ఉదయం ఢిల్లీలోని గాంధీ స్మారకం రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లి మహాత్ముడికి అంజలి ఘటించారు. అంతకుముందు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని ఆయనకు నివాళులర్పించారు. సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతోనే బాపూజీ జీవితం గడిచింది. ఆయన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి అని గాంధీజీని గుర్తుచేసుకున్నారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు రాజ్‌ఘాట్ వద్ద జాతిపితకు నివాళులర్పిం చారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్‌సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ తదితరులు మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు.

## మహాత్మునికి, లాల్‌బహదూర్ శాస్త్రికి సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** అహింసా మార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్లు తెలంచి బ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి విముక్తి కలిగించిన మహాత్ముడి బోధనలు నేటికీ అనుసరణీయమని సిఎం చంద్రబాబు అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన నివాళి అర్పించారు. ఆత్మాభామానం, ఆత్మగౌరవం వేరెవరో పరిరక్షించరు. మనకు మనమే వాటిని కాపాడుకోవాలని గాంధీ చెప్పిన మాటలు స్ఫూర్తిదాయకమన్నారు. జాతిపిత చూపిన బాటను అనుసరిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లడమే మన ముందున్న కర్తవ్యమని చెప్పారు. జై జవాన్ జై కిసాన్ పిలుపునిచ్చి దేశాన్ని ముందుకు నడిపించిన నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి అని చంద్రబాబు తెలిపారు. ఆయన నిజాయితీ నిరాడంబరత, వ్యక్తిత్వం, త్యాగశీలత అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని చెప్పారు.

## అధిక వడ్డీలు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు

### - మంత్రి అనిత హెచ్చరిక

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె స్పందించారు. ఆమె మీడియాతో మాట్లాడుతే కాల్‌మనీ వ్యాపారులపై కఠినంగా స్పందిస్తామన్నారు.కిస్తీలకు ముందే వడ్డీ కోత, సమయం దాటితే డబుల్ కిస్తీ పేరుతో చేసే కాల్ మనీ వ్యవహారంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక వడ్డీలు, అక్రమ వసూళ్లతో వేధిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటివి జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోజూవారీ వడ్డీ పేరుతో సామాన్య ప్రజలను జలగల్లా పీల్చిపిప్పి చేసేవారిని సహించబోమ న్నారు. వసూళ్ల పేరుతో అమాయకులను బలి చేసే వారిపై ఉక్కుపాదం మెపుతామని చెప్పారు. వడ్డీ వ్యాపారాలను సీరియస్‌గా తీసుకున్నామని మంత్రి అనిత తెలిపారు. వైకాపా నేత కాల్ మనీ దందాకు తాము బలయ్యామని ఇటీవల ఏలూరులో బాధితులు ఆరోపించారు. అప్పు ఇచ్చి దానికి ఇష్టమొచ్చినట్లు వడ్డీలు కట్టించుకునే వారని, సమయానికి కట్టకపోతే అసభ్యపదజాలంతో తిట్టేవారని వాపోయారు. భయపడి కట్టినా ఇంకా బకాయి ఉన్నారంటూ వేధించేవారని పేర్కొన్నారు. అప్పు ఇచ్చిన సమయంలో తీసుకున్న ప్రామిసరీ నోట్లతో ఇప్పుడు కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఏలూరు ఎస్పీతో మంత్రి అనిత ఫోన్‌లో మాట్లాడివివరాలు తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు పాదయాత్రకు నేటికి 13 ఏళ్ళు అన్నారు. వస్తున్నా,మీ కోసం పేరిట ఆయన నిర్వహించిన పాదయాత్రలో అనేక సమస్యలు గుర్తించి పరిష్కరించారు.ఇంకా ఆ దిశలో కృషి చేస్తున్నారన్నారు.

## చంద్రబాబు మోసాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు

### మాజీ సిఎం జగన్

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగు నెలలు కాకముందే ప్రజల్లో చంద్రబాబు పట్ల ఆగ్రహం పెరిగిందని మాజీ సిఎం, వైయస్సార్సీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలో పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులతో మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ 4 నెలల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. సూపర్‌సిక్స్ లేదు. సూపర్ సెవెన్ లేదన్నారు. చంద్రబాబు మోసాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. స్కూల్స్ పోయాయి, చదువులు పోయాయి, విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి, ఆరోగ్య శ్రీ, డోర్ డెలివరీ, వాలంటర్లీ వ్యవస్థ, రైతు భరోసా వ్యవసాయం ఇలా మొత్తంపోయాయని పేర్కొన్నారు. ఇలా అన్ని అంశాల్లోక పరిపాలన కుప్పకూలింది. విద్య వైద్య వ్యవసాయ రంగాల్లోరాష్ట్రం తిరోగమనంలో ఉందని మాజీ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ఇక రాష్ట్రంలో రెడ్ బుక్ పరిపాలన కొనసాగుతోందని వైఎస్సార్సీ అధినేత జగన్ విమర్శించారు. తప్పుడు కేసులు పెడుతున్నారు. లా అండ్ ఆర్డర్ ఎక్కడా కనిపించడంలేదు. పారదర్శకత అన్నది ఎక్కడా లేదు. విజయవాడ వరద బాధితుల కష్టాలు వర్ణనాతీతం ఎన్యుమరేషన్‌ను సరిగ్గా చేయలేక పోయారు. కలెక్టర్ల కార్యాలయం చుట్టూ బాధితులు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు.పరిపాలన ఇంత ఘోరంగా ఉంది. అందుకనే ప్రజలను డైవర్ట్ చేయడానికి కొత్త టాపిక్స్ తెరమీదికి తెస్తున్నారు. ఆ కొత్త టాపిక్స్ ఏంటో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. వీళ్ల చేసిన పనులతో దేవుడికే ఆగ్రహంతెప్పిస్తున్నారు అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే పార్టీ బాగుంటేనే మనం అంతా బాగుంటాం అని వైఎస్ జగన్ అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ప్రాధాన్యత ఉంటుంది. నేను కేవలం మీ అందరి ప్రతినిధిని మాత్రమే పార్టీ మన అందరిదీ అన్న విషయాన్ని గుర్తించండి పార్టీకోసం కష్టపడేవారికి, ఆ ప్రక్రియలో నష్టపోయినవారికి పూర్తిగా అండగా ఉంటాం వారికే ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని మాజీ సీఎం చెప్పుకొచ్చారు.దేశంలో అత్యంత బలమైన పార్టీగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని మొదలుపెట్టాం పార్టీకి లక్షల మంది కార్యకర్తలు, కోట్ల మంది అభిమానులు ఉన్నారు.వీరందర్నీ మన పార్టీ వ్యవస్థల్లోకి తీసుకురావాలి.పార్టీ పిలుపు ఇస్తే పైస్థాయి నుంచి కింది స్థాయి వరకూ కదలిక రావాలి అని సూచించారు.

## విద్యుత్ ఛార్జీలపై వామపక్షాల ఆందోళన

**ఒంగోలు, ప్రభాతవార్త :** ఎన్నికల ప్రచారంలో అప్పటి వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని విమర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తాను అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అలాగే వ్యవహరిస్తున్నారు. విద్యుత్ ఛార్జీలను పెంచబోమంటూ ఐదేళ్ల ఇవే ధరలను కొనసాగిస్తామని చెప్పిన చంద్రబాబు సర్దుబాటు ఛార్జీల పేరుతో ధరల బాదుడుకు దిగారని విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ట్రూఆఫ్ ఛార్జీల పేరుతో రూ.8వేల 114 కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్న సమాచారంతో వామపక్షాలు వాడవాడలా ఆందోళనకు దిగాయి. ట్రూఆఫ్ ఛార్జీల ప్రతిపాదనలను విరమించుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందంటూ బాదుడు మొదలు పెట్టింది కూటమి సర్కారు. గత ప్రభుత్వం ఇదే రకంగా ట్రూ ఆఫ్ ఛార్జీలను అమలు చేసి విద్యుత్ ఛార్జీల భారం మోపింది. అప్పుడు ఆ ధరలపై మండిపడ్డ చంద్రబాబు ఇప్పుడు అదే మార్గంలో పయనిస్తుండటం విడ్డారంగా ఉందని వామపక్షాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ప్రజలపై భారం మరింత మోపడానికి తెలియకుండానే ఈ విద్యుత్ ఛార్జీల మోత పడనుంది. సర్దుబాటు ఛార్జీల పేరుతో వడ్డనానికి దిగితే ఆందోళనకు దిగుతామని సీపీఎం నేతలు హెచ్చరిస్తున్నారు. మరో వైపు ప్రభుత్వం నుంచి ఈ ప్రతిపాదనలపై ఎలాంటి కామెంట్స్ రాలేదు. ఎవరు దీనిపై స్పందించక పోవడంతో విపక్షాలు, ప్రజలు మరింత బలపడే అవకాశం ఉంది. నిజానికి కూటమిగా ఏర్పడిన టిడిపి, బిజెపి కూడా తమ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యుత్ ఛార్జీలను పెంచబోమని చెప్పింది. దీంతో పాటు ప్రతి ఎన్నికల ప్రచార సభలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌లు బాదుడే బాదుడు అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. వైఎస్సార్సీ ఓటమికి విద్యుత్ చార్జీలు పెంచడం కూడా ఒక కారణమని అంటారు. చిరు వ్యాపారులు ముఖ్యంగా విద్యుత్ ఛార్జీలు చెల్లించలేక అనేక ఆర్థిక ఇబ్బందులు పడ్డారని అనేక మంది గుర్తు చేస్తున్నారు. కాని కూటమి ప్రభుత్వం మాత్రం అధికారంలోకి వచ్చిన వంద రోజుల తరువాత ఈ విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదన తేవడంపై విపక్షాలే కాదు జనాగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురికాక తప్పదన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని స్మార్ట్ మీటర్లు తొలగిస్తామని, ప్రజలకు ఇచ్చే హామీలను నిలబెట్టుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక లేఖ కూడా రాశారు. గత ప్రభుత్వం వ్యవసాయ పంపుసెట్లకు అక్రమంగాబిగించిన స్మార్ట్ మీటర్లను తొలగిస్తామని మీరు ఎన్నికల్లో వాగ్దానం చేశారు. ఆ మేరకు తొలగించాలని కోరుతున్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, స్మార్ట్ మీటర్లు తొలగిస్తామని మీరు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఆయన చంద్రబాబుకు రాసిన లేఖలో శ్రీనివాస్ వివరించారు.

## డల్లాస్‌లో గాంధీ విగ్రహాన్ని సందర్శించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,అక్టోబర్ 2,ప్రభాతవార్త :** గతవారం రోజులుగా అమెరికాలో తన పర్యనను విజయవంతంగా కొనసాగిస్తున్న రాష్ట్ర సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమలు,గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా డల్లాస్ లోని గాంధీ విగ్రహాన్ని సందర్శించారు.రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన ్న పాత్రుడితో కలసి స్థానిక తెలుగు సంఘాల ఆధ్వర్యంలో ఈ పర్యటన సాగింది .అహింసా, శాంతి ఆయుధంగా స్వేచ్ఛ,సమానత్వంకోసం పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానేత జాతిపిత మహాత్మాగాంధీ అని మంత్రి కొండపల్లి కొనియాడారు.ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను గుర్తుచేసుకొని, భవిష్యత్ తరాలు మహాత్మాగాంధీ బాటలో పయనించాలని మంత్రి పిలుపునిచ్చారు.రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ ప్రపంచదేశాల్లో సుప్రసిద్ధులని,శాంతి సమానత్వం కోసం ఆయన అహింసా మార్ ్గంలో జరిపిన పోరాటం భవిష్యత్ తరాలకు స్ఫూరి ్తదాయకమన్నారు.

## సాగు నీటి సంఘాల ఎన్నికలకు ఉత్తర్వులు జారీ

**విజయవాడ, అక్టోబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. భారీ, మధ్య,చిన్న నీటి పారుదల శాఖల ప్రాజెక్టుల వారీగా సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరుగనున్నాయి. సాగునీటి సంఘాల ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కమీషనర్‌కు ఆదేశాలు జారీచేసింది. ప్రాజెక్టుల పరిధి ఆధారంగా ఓటర్ల జాబితాను సవరించాలని అధికారులకు సూచించింది. ఆయకట్టు, డిస్ట్రిబ్యూటర్‌లు, ప్రాజెక్టుల పరిధిలో కొత్తగా వచ్చిన ప్రాంతాలను కలిపి ఓటర్ల జాబితాను సిద్ధంచేయాలని ఆదేశించింది

## 10న మంత్రిమండలి సమావేశం

**విజయవాడ,అక్టోబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మంత్రి మండలి సమావేశం 10వ తేదిన సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరుగుతుంది.ఈ సమావేశంలో ఉచితంగా మూడు సిలెండర్ల పంపిణీ,సంక్రాంతికి పి-4 కార్యక్రమం అమలు, రాష్ట్రంలో చెత్తపన్ను రద్దు, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి ఏర్పాటు తదితరంశాలపై చర్చించే అవకాశం ఉంది.అమరావతి రాజధాని పున:నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై కేబినేట్‌లో ప్రస్తావించి తగిన నిర్ణయం తీసుకుంటారు.



## కాంతులీనుతున్న శ్రీవారి ఆలయం

తిరుమలేశుని వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుద్దీప కాంతులతో తిరుమలేశుని ఆలయం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.



డిక్లరేషన్‌పై చిన్నకుమార్తె తరపున సంతకం చేస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

## పవన్ శ్రీవారి దర్శనం

>> ఉండగా తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా ఉండటం, వైకుంఠమ్ క్యూలైన్లలో సామాన్యభక్తులు నిరీక్షిస్తుండటంతో పవన్ కొంతసమయంలోపే వెంకన్నను దర్శించుకుని వెలుపలకు వచ్చేశారు.

**స్వామివారి చెంత వారాహిడిక్లరేషన్ బుక్:**

సనాతన ధర్మపరిరక్షణకోసం తనవంతు కృషి చేస్తానని చెప్పిన ఉపముఖ్యమంత్రి వపన్‌కల్యాణ్ ఆ బాధ్యతలను భుజాలకెత్తుకున్నారు. ఇప్పుడు దీనికి సంబంధించి వారాహిడిక్లరేషన్ బుక్‌ను శ్రీవారి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయం వెలుపల ఆ పుస్తకాన్ని ఆయనచేతిలోనే పట్టుకున్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆయన వారాహి డిక్లరేషన్ పుస్తకాన్ని చూపారు.ఇందులోని విషయాలను గురువారం(నేడు)సాయంత్రం తిరుపతిలో జరిగే బహిరంగసభలో ఆయన వెల్లడించనున్నారు. ఇందుకు జనసేన పార్టీ నేతలు అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టారు.

**ఆలయ సాంప్రదాయంతో చిన్నకుమార్తె డిక్లరేషన్:**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్నకుమార్తె పలీనా అంజలి కొణిదెల అన్యమతస్థురాలు కావడం,అదే సంప్రదాయాల ప్రకారం పెరగడంతో టిటిడి అధికారులు ఆమె నుండి హిందూ మతంపై విశ్వాసం, శ్రీవారిపైనమ్మకం ఉందని డిక్లరేషన్‌ను తీసుకున్నారు. ఆ పుస్తకాన్ని టిటిడి అధికారులు డిసిఎం బసచేసిన అతిథిగృహం వద్దకు తీసుకొచ్చారు. దీనిపై పలీనా సంతకం చేయడంతోబాటు ఆమె మైనర్ కావడంతో తండ్రి పవన్ సంతకం చేశారు.

**అన్నప్రసాదం స్వీకరణ:**

ప్రాయశ్చిత్తదీక్ష చేపట్టి తిరుమలేశుని దర్శనానంతరం దీక్ష విరమించిన పవన్ కుమార్తెలతో కలసి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాదం భవనం చేరుకున్నారు. అక్కడ సామాన్య భక్తులతో కలసి డిసిఎం అన్నప్రసాదం స్వీకరించారు. భక్తులకు వడ్డిస్తున్న అన్నప్రసాదాలను ఆయన పరిశీలించారు. నాణ్యత, రుచి బావుందని అభినందించారు. అక్కడ నుండి అతిథిగృహం చేరుకున్నారు. ఆలయం వెలుపల తన చిన్న కుమార్తెను అభిమానులకు చూపించారు.

**మీడియాపై ఆంక్షలు:**

ఉపముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా పవన్‌కల్యాణ్ తిరుమల పర్యటనలో ఈ సారి టిటిడి అధికారులు మీడియాపైఆంక్షలు విధించారు. పూర్తిగా మీడియాప్రతినిధులను పవన్‌కల్యాణ్ కార్యక్రమానికి గొల్లమండపంపైకే పరిమితం చేశారు. ఆలయం వెలుపలకు వచ్చినా కూడా మీడియాను అనుమతించలేదు. ఆ తరువాత అన్న ప్రసాద భవనంలోకి కూడా మీడియాను అనుమతించక పోవడంతో మీడియాప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. అయితే సాయంత్రం వరకు కూడా టిటిడి అధికారులు ఈ విషయంపై స్పందించలేదు. కొందరు టిటిడి అధికారులు కావాలనే మీడియాను అడ్డుకున్నారనే ఆరోపణలు వినిపించాయి.

## విజయవాడలో కుండపోత

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్తప్రతినిధి:** నగరంలో బుధవారం మద్యాహ్నాం కుండపోత వర్షం కురిసింది. ప్రధాన రహదారులు జలయయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కరెన్సీనగర్, కారల్‌మార్క్స్, మహాత్మాగాంధీ అనుసం ధాన రహదారులపై వాన నీరు భారీగా చేరింది. భారీ వర్షం కారణంగా ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల పనులకు అంతరాయ మేర్పడింది. వన్‌టౌన్ (పాతబస్తీ), కృష్ణలంక, భాస్కరరావుపేట, చిట్టినగర్, కొత్తపేట, మోగల్రాజపురం, గుణదల పడవల రేవు ఇతర ప్రాంతాల్లోని శాక్తేయ ఆలయాలు,పందిళ్ల వద్ద నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అలంకరణలు,లైటింగ్ తదితరలు దెబ్బతిన్నాయి. బస్‌స్టేషన్ దగ్గర రైల్వే వంతెన దిగువన దాదాపు రెండు అడుగుల నీరు చేరి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించింది. ప్రధాన రహదారుల్లోని లోతట్టు ప్రాంతాల్లోకి చేరిన వర్షపునీటిని తొలగించేందుకు విజయవాడ నగర పాలక సంస్థ సిబ్బంది రంగంలోకి దిగారు.ఇటీవల వరద ముంపుకు గురైన ప్రాంతాల్లోను నీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## రాష్ట్రంలో చెత్తపన్ను రద్దు

>> డ్వాక్రా సంఘాలకు ఎంఎస్‌ఎంఇల హోదా కల్పిస్తామన్నారు.బెజవాడకు అకాల వర్షాలు వచ్చాయి. బుడమేరు పెద్ద ఎత్తున వరద వచ్చింది. గత ప్రభుత్వం బుడమేరు గండ్లను పూడ్చలేదు, గొంతు వరకు నీళ్ళున్నాయి. భోజనం,నీళ్ల కుడా ఇవ్వలేక పోయామన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టరేట్‌లో ఉన్నా వరదపై యుద్ధమే చేసామన్నారు. స్వచ్ఛసేవకులు నన్ను అర్థం చేసుకున్నారు.వరద వల్ల అంటు వ్యాధులు రాకుండా అడ్డుకోగలిగామన్నారు.స్వచ్ఛ సేవకుల కృషి వల్లే ఇది సాధ్యమైందన్నారు.బెజవాడలో వరద బాధితులకు చరిత్రలో ఎప్పుడు ఇవ్వని ప్యాకేజీ ఇచ్చామన్నారు.,వరద సాయం కింద పెద్ద ఎత్తున విరాళాలు కుడా వచ్చాయన్నారు. రూ.450కోట్లు విరాళాలు రూపంలోనే వచ్చాయి.నేను చేసిన పనికి గుర్తింపు లభించింది. అదే నాకు కిక్ అని అభివర్ణించారు.అనంతపురంలో రథం తగులబెట్టి నెపం మనమీద నెట్టే ప్రయత్నం చేసారు. రామతీర్థంలో రాముడి తల తీసేస్తే ఎంక్వైరీ లేదు,మూడు సింహాలు దొంగిలిస్తే విచారణ లేదు,ఇకపై నేరాల కట్టడికి డ్రోన్లు ఉపయోగిస్తామన్నారు. ప్రతి ఇంటికి కరెంటు,గ్యాస్ ఇస్తామన్నారు.

గతంలో దీపం పథకం మనమే పెట్టామన్నారు. మనం చేసిన పనులను అప్పటికప్పుడు మరిచిపోతున్నారు. అందుకే కష్టాలు వస్తున్నాయి. టిడిపి చేసిన పనులను మరిచిపోయినప్పుడల్లా భూతం వస్తోంది. ఇబ్బందులు వస్తున్నాయన్నారు.దీపావళి నుంచి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం,2027 నాటికి ఇంటింటికి కుళాయి అందిస్తామన్నారు.జల్‌జీవన్ ద్వారా కేంద్రం ఇచ్చే నిధులను గత ప్రభుత్వం వినియోగించుకోలేదన్నారు. రిజర్వాయర్లు వీటిని ప్రజలకు ఇమ్మంటే ఆ స్కీంను గత ప్రభుత్వం ఆటకెక్కించింది.పవన్ కల్యాణ్,తాను ఆలోచించాం.మూడేళ్లలో ఇంటింటికి స్వచ్ఛమైన నీరు ఇస్తాం.ఇంటింటికి చెత్తను సేకరిస్తాం.మంగినపూడి బీచ్‌ను నాశనం చేసారు. మేం మంగినపూడి బీచ్‌ను టూరిజం స్పాటుగా అభివృద్ధి చేస్తామన్నారు. డిసెంబరు 2025 నాటికి బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పోర్టు పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో పోర్టు పనులను పరిశీలించిన అనంతరం సిఎం మీడియాతో మాట్లాడారు. మచిలీపట్నంను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పోర్టుకు అనుసంధారంగా వచ్చే పరిశ్రమలను ఆహ్వానిస్తామన్నారు. బందరు కళాశాలకు పూర్వవైభవం తీసుకొస్తామని సిఎం తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా గుంటూరు జిల్లా తాడేపల్లి నుండి హెలికాప్టర్‌లో మచిలీపట్టణం ఏ.జె. కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన హెలిపాడ్ కు చేరుకున్న ముఖ్యమంత్రి కి రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ , కొలుసు పార్థసారథి , కొల్లు రవీంద్ర ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్సీ కంచుమూర్తి అనురాధ, ఎమ్మెల్యేలు వెనిగళ్ళ రాము, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజు, మండలి బుద్ధ ప్రసాద్ , యార్లగడ్డ వెంకట్రావు , ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్ ప్రభృతులు పుష్పగుచ్ఛాలు మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.

## వారం - వర్జ్యం

తేది : 03-10-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
శుద్ధ పాడ్యమి, రా. 2.58,
హస్త మ. 3.31,
వర్జ్యం రా. 12.33-2.22,
దు.ఉ. 10.05-10.53, మ. 2.53-3.41
శుభసమయం : ఉ. 7.40-8.30,
సా. 5.30-6.30
రాహుకాలం - మ. 1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సహాయం కోసం ప్రత్యర్థులు మీ దగ్గరకు రావడం విశేషం. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**వృషభం:** చిరకాల స్వప్నం నెరవేరే సమయం. సంతానం నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మిథునం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పోటీ పరీక్షలు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**సింహం :** క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. నూతన భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**కన్య :** గృహనిర్మాణ ఆలోచనలు కార్య రూపం దాలుస్తాయి. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**తుల :** రాజకీయ, కళా,పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం:** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. శ్రమ అధికం.

**ధనుస్సు:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. భాగస్వామ్య వ్యాపారాలలో అధిక లాభాలు పొందుతారు.

**మకరం:** కాంట్రాక్టులు లాభిస్తాయి. ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. సోదరుల నుండి శుభవార్తలు.

**కుంభం :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మీనం :** నిరుద్యోగుల శుభవార్తలు వింటారు. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# దేవదేవుని బ్రహ్మోత్సవాలకు నేడు అంకురార్పణ

## - రేపు ధ్వజారోహణం, సిఎం చంద్రబాబురాక - పట్టువస్త్రాలు సమర్పణ

**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి సాలకట్ల బ్రహ్మోత్స వాలకు తొలిఘట్టంగా వైఖానస ఆగమోక్తంగా "అంకురార్పణ"తో మొదలవుతుంది. గురువారం రాత్రి 7గంటలకు సర్వసేనాధిపతి విశ్వక్సే నులవారు ఆలయం నుండి ఊరేగింపుగా నైరుతి మూలన ఉన్న వసంతమండపంలో అర్చకులు పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, ఆస్థానం నిర్వహిస్తారు. పుట్టమన్ను సేకరించి, నవధాన్యాలను మొలకెత్తిస్తారు. అక్కడ నుండి సేనాధిపతి ఊరేగింపుగా ఆలయంలోనికి చేరుకుంటారు.

**- రేపు సాయంత్రం ధ్వజారోహణం:** తిరుమలలో కన్నులపండువగా 4వతేదీ నుండి 12వతేదీ వరకు తొమ్మిదిరోజులు పాటు జరగ నున్న గోవిందుని వార్షిక బ్రహ్మోత్స వాలకు శుక్రవారం (రేపు) సాయంత్రం ధ్వజారోహణం చేపడతారు. సాయంత్రం 5.45గంటల నుండి 6గంటల మధ్య మీనలగ్నంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ఇప్పటికే ఏడుకొండలు, ఆలయం పరిసరాలు పూర్తిగా గ్యాలరీలు, ఇనుపకంచెల బందీగా మారిపోయింది. నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లే తిరుమలకొండ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. శ్రీదేవి భూదేవితో కలసి శ్రీమలయప్పస్వామికి శుక్రవారం ఉదయం బంగారువాకిలిలో విశేష సమర్పణ చేస్తారు. యాగశాలలో సంప్రదాయ కార్యక్రమాల అనంతరం ఉత్సవర్లతో బాటు అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, సేనాధిపతి ధ్వజపటం తదితరా లను తిరుచ్చిలో నాలుగుమాఢవీధుల్లో ప్రదక్షిణ గా ఆలయానికి వేంచేపుచేస్తారు. సాయంత్రం మీనలగ్నంలో ధ్వజస్తంభంపైకి గరుడపటాన్ని అధిరోహిస్తారు. ఆ తరువాత రాష్ట్రప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పవిత్రంగా పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఈ కార్యక్రమం అనంతరం ఏడుకొండలవాని వాహన సేవలు ఆరంభమవుతాయి. తొలివాహ నంగా శుక్రవారం రాత్రి 9గంటలకు వైకుంఠ శ్రీమ హావిష్ణువు కలియుగప్రత్యక్షదైవంగా ఏడుతలల పెద్దశేషవాహనంపై మలయప్పస్వామి అధిరోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు. అక్టోబర్ 11వతేదీ రాత్రి అశ్వవాహనసేవవరకు వివిధ వాహనసేవలు ఉదయం,రాత్రి వేళల్లో ఆగమోక్తంగా జరుగుతాయి. బ్రహ్మోత్స వాలలో ఐదవరోజురాత్రి జరిగే గరుడసేవకు సిఎం పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఈ ఆనవాయితీని 2004 నుంచి బ్రహ్మోత్స వాల ప్రారంభంరోజే సమర్పించడం జరుగుతుంది. అనంతరం రంగనాయకుల మండపంలో 2025కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలు ఆవిష్కరిస్తారు. తొమ్మిది రోజులు స్వామివారికి సుప్రభాతం మినహా మిగిలిన తోమాల, అర్చన,వారపుసేవలైన కల్యాణోత్స వం, డోలోత్స వం, ఆర్జితబ్రహ్మోత్స వం, వసంతోత్స వం, సహస్రదీపాలంకరణ సేవలు రద్దుచేశారు. బ్రహ్మోత్స వాలు జరిగే తొమ్మిదిరోజుల సమయంలో సర్వదర్శనం మాత్రమే అనుమతించనున్నారు. మిగిలిన సేవలన్నీ టిటిడి రద్దుచేసింది.

# తిరుమల సమాచారం

## చెన్నైనుండి తిరుమలకు గొడుగులు

### - గరుడసేవకు తీసుకువస్తున్న ట్రస్ట్



**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి రేపటి నుండి జరిగే వార్షిక బ్రహ్మోత్స వాలలో ఐదవ రోజురాత్రి గరుడవాహనసేవకు వినియోగించేందుకు అవసరమైన నూతన గొడుగులు తిరుమలకు ఊరేగింపుగా బయలుదేరాయి. చెన్నై నుండి ప్రతి ఏటా సాంప్రదాయంతో కాలినడకన ట్రస్టు సభ్యులు 11గొడుగులు తీసుకువస్తారు. ఈ గొడుగులు 7వతేదీ ఉదయం తిరుమలకు చేరుకుంటాయి. 2గొడుగులను తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారికి సమర్పిస్తారు. మిగిలిన 9 గొడుగులను తిరుమల శ్రీవారికి అంద జేస్తారు. ఆనవాయితీప్రకారం గొడుగులను చెన్నైలోని హిందూధర్మార్థ సమితి ట్రస్టీ ఆర్ఆర్ గోపాల్జీ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఊరేగింపుగా తీసుకువస్తారు. ఈ గొడుగులకు ప్రత్యేకపూజలు నిర్వహించారు.

# వాడ వాడల్లో బాపూజీ జయంత్యుత్సవాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని వాడ వాడల్లో పూజ్యబాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం,వైకాపా, బిజెపి,జనసేనలు వేర్వేరుగా కార్యక్రమలను నిర్వహించారు. అన్నదానాలు, రక్తదానాలు, బట్టల పంపిణి కార్యక్రమాలను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సారధ్యంలో బాపూజీ జయంతిని పట్టణ నడిబొడ్డులోని తేరువీధిలో, గాంధీవీధిలో, పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం కోసం పూజ్యబాపూజీ చూపిన మార్గాన్ని తెలుగుదేశం ప్రభుత్వం అచరిస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను మంజూరు చేస్తున్నామన్నారు. నిర్లక్ష్యం నిరాదరణకు గురైన గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలతోముందుకు వెళుతున్నామని వివరించారు. వైకాపా సారధ్యంలో గాంధీ జయంతిని నిర్వహించారు. మాజీ ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి, మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ అడగుజాడలే ఆదర్శం అన్నారు. ఎంఎల్‌ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పార్టీ అనుచరులతో కలసి ఎన్‌టిఆర్ భవన్ వద్ద శ్రమదానం జరిపారు. అలాగే సమాజం పచ్చగా ఉండాలని చెట్లును నాటారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కమిషనర్ బి.ఎస్ గిరి సారధ్యంలో గాంధీజి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. గాంధీకి నివాళులర్పించారు. ఆయన ఆదేశించిన సేవా కార్యక్రమాల్లో భాగంగా పరిసరాల పరిశుభ్రతను పాటించారు. జనసేన పార్టీ సారధ్యంలో పార్టీ కార్యాలయ ఆవరణలో నియోజకవర్గ ఇన్‌చార్జి వినూత కోట సారధ్యంలో గాంధీజి, లాల్ బహూదూరు శాస్త్రి చిత్రపటాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ బత్తెయ్యనాయుడు సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి పూజలుజరిపి నివాళులర్పించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తి మండలంలో:** శ్రీకాళహస్తి మండలంలోని బాపూజీకి నివాళులర్పించారు. ఎపిబిసి సంఘం సారధ్యంలో గాంధీజీకి నివాళులర్పించారు. కాగా శ్రీకాళహస్తి ఎంపిడిఓ రఫీఖాన్ సారధ్యంలో గాంధీజయంతి వేడుకలను నిర్వహించారు.

**ఏర్పేడు మండలంలో:** ఏర్పేడు మండలంలోని పాపానాయుడుపేటలో ఎంజిఎం ట్రస్టుసారధ్యంలో అధ్యక్షుడు అర్జున్‌బాబు సారధ్యంలో పాపానాయుడుపేటలో గాంధీజయంతిని నిర్వహించారు. గాంధీజి విగ్రహానికి పాలాభిషేకం జరిపారు. పుష్పాలంకారం జరిపారు. వంద మహిళలకు పట్టు చీరలను పంపిణి చేసారు. యువనేస్తం సారధ్యంలో అధ్యక్షుడు మునిశేఖర్ సారధ్యంలో రాజుల పాళెం గిరిజన కాలనీలో గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బత్తినయ్యకాలనీ ఎస్ఓఎస్ విలేజ్ ఇండియా సారధ్యంలో గాంధీ జయంతి సందర్భంగా శ్రమదాన్ స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాలను నిర్వహించారు. పేటలో సర్పంచ్‌మేకళత్తూరు లలితాక రుణాకర్ సారధ్యంలో గాంధీ జయంతి నిర్వహించారు.



గాంధీ విగ్రహానికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే వెంకటసుధీర్‌రెడ్డి



## వరదబాధితులకు తెలంగాణకు సిఎం ఆర్ భూరి విరాళం

### - సిఎం రేవంత్‌రెడ్డికి 25లక్షల చెక్కును అందజేసిన మావూరి

**విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త** ఆపత్కాలంలో అన్నివిధాలా ఆదుకుంటున్న సి ఎం ఆర్ సంస్థ మరో బృహత్ కార్యక్రమానికి ముందుకు వచ్చింది ఇటీవలి కాలంలో వచ్చిన ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల వరదబాదితుల్ని ఆదుకునేందుకు రూ. 25లక్షల సాయం ప్రకటించింది. సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఆందజేశారు.

హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో 25లక్షల రూపాయల చెక్కు అందజేసి జ్ఞాపికను కూడా అందజేశారు.

## శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాలకు గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను ఆహ్వానించిన దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను రాజ్ భవన్‌లో కలిసి విజయవాడ కనకదుర్గమ్మ, శ్రీశైలం భ్రమరాంబికా దేవి దసరా నవరాత్రి మహోత్సవాలకు ఆహ్వానించారు మంత్రి ఆనం. రాజ్ భవన్‌లో దేవాదాయ కమిషనర్ శ్రీరామ్ సత్యనారాయణ శ్రీశైలం విజయవాడ దేవస్థాన ఇఓలు, వేద పండితులతో కలిసి దసరా ఉత్సవాలకు గవర్నర్‌కు ఆహ్వానపత్రికలు అందజేసి గౌరవప్రదంగా రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. ఆహ్వానించారు.

# భారీ చోరీ ఛేదించిన పోలీసులు

## - ఇద్దరు అరెస్ట్.. రూ.13 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం - రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో ఈ ఏడాది మే నెలలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు ఛేధించారు. ఈ చోరికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి సుమారు రూ.13 లక్షల విలువైన 212 గ్రాముల బంగారం, 2 కిలోల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది మే 5వ తేదీన కొత్తపేట గ్రామంలోని బ్యాంకు కాలనీకి చెందిన రామోజు అనురాధ తన ఇంటికి తాళాలు వేసి కుటుంబ సభ్యులతో కలిసి రాజమండ్రి వెళ్ళారు. 9వ తేదీన తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోని బీరువాలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలతో పాటు విలువైన వాచీ తదితర వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఎం.అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో కొత్తపేట డిఎస్పి వై.గోవిందరావు పర్యవేక్షణలో దర్యాప్తును వేగవంతం చేసిన సిఐ విద్యాసాగర్, ఎస్సై సురేంద్ర ఈ చోరికి పాల్పడిన కొత్తపేట మండలం వాడపాలెంకు చెందిన బండారు మణికంఠ, చింతపల్లి వెంకటరాజులను బుధవారం అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బంగారు, వెండి ఆభరణాలు, వాచీ విలువ సుమారు 13 లక్షలు ఉంటుందని, నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని సిఐ తెలిపారు. నిందితులను అరెస్టు చేయడంలో చురుగ్గా పనిచేసిన సిసిఎస్ సిఐ డి.ప్రశాంత్, ఎస్సై జి.సురేంద్ర, ఏఎస్సై ఏ.బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుళ్లు డిఎస్ స్వామి, ఎం.వీర్రాజు, కానిస్టేబుళ్లు ఆర్.సుబ్రహ్మణ్యం, జి.కృష్ణసాయి, డి.అర్జునరావు, ఎస్.బ్లేసన్ తదితర సిబ్బందిని అభినందించారు. దసరా సెలవులు నేపథ్యంలో బంధువుల ఇళ్ళకు వెళ్లే వారు ముందుగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే చోరీలను అరికట్టేందుకు నేరాలు జరిగితే నిందితులను గుర్తించేందుకు వీలుగా ప్రతీ ఒక్కరూ తమ వీధుల్లో సామూహికంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సిఐ కోరారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయ ఎఇఓ సస్పెన్షన్: ఆలయ పాలనలో సంస్కరణలు

## గత పాలనలో అవినీతి అవకతవకలపై విచారణ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయ ఎఇఓ ఎకే ధనపాల్‌ను సస్పెన్షన్ చేస్తూ ఆలయ ఇఓ తిరుపతి ఆర్‌జెసి శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం తేది 02.10.2024 మేరకు ఎఇఓను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారి చేసారు. ఆయన సస్పెన్షన్‌కు సంబంధించి 9 కారణాలను పేర్కొంటూ 21 రోజుల్లో వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. గత నెల 30న ఇఓ గోశాలను ఆకస్మికంగా తనిఖీ చేసినపుడు గుర్తించిన అంశాలతో సస్పెన్షన్ చేసినట్లు పేర్కొన్నారు.

**బాధ్యతారాహిత్యాంగా విధుల నిర్వహణ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన గోశాలలో పని చేస్తున్న గోపాలకాస్‌లు 4 గురు ఉండాల్సి ఉండగా కేవలం ఇద్దరుమాత్రమే పనిచేస్తున్నట్లు ఇలా చేయటానికి ఇక్కడ పర్యవేక్షణకు నియమించిన ఎఇఓ ధనపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు పేర్కొన్నారు. గోశాలలో ఒక్కొక్క షెడ్డులో కేవలం 20 ఆవులుండాల్సిన చోట 92 ఆవులను గుర్తించారు. ఈ విధానాలు గోవుల ప్రాణాలకు సంకటం అని పేర్కొన్నారు. కాగా గోశాలలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉన్నట్లు ఇఓ గుర్తించినట్లు పేర్కొన్నారు. గోశాలలో సిమెంటు పేమెంట్‌తో ఆవులు గిట్టల వ్యాధితో బాధపడుతున్నట్లు వివరించారు. గోశాలలో గంగ్రవ్వ స్వామి ఆలయం ఉందని అక్కడ పారిశుధ్యం చూడ టానికే అస హ్యం గా ఉన్నట్లు గుర్తిం చినట్లు సస్పెన్షన్ కు కారణాలు పేర్కొన్నారు.



ఎకె ధనపాల్

**షాపుల్లో అవకతవకలు:** ఇక ఆయన ఎఇఓగా పలు నిబం ధనలను తుంగలో తొక్కి కమిషనర్ ఆదేశాలను కూడా పక్కన పెట్టి నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. దేవాదాయశాఖ కమిషనర్ మహేశ్వరి శివకామేశ్వరి ట్రేడర్స్‌కు విభూది, పిడకలు ధూప్ స్టిక్స్‌కు అనుమతించగా ఎఇఓ తన ఇష్టారాజ్యంగా ఈ అనుమతించిన దుకాణాల్లో కమిషనర్ అనుమతించిన వస్తువులతో పాటు దీపాలు, దూది వత్తులు చందనం,శేష వస్త్రం,పసుపు కుంకుం మరియు పూజా సామగ్రి అంతా విక్రయిస్తున్నా పట్టించుకోకుండా వ్యవహారించారన్నారు. కమిషనర్ స్పష్టంగా దేవస్థానం అనుమతించిన స్టాల్స్‌లో ఖచ్చితంగా ప్లాస్టిక్ వాడరాదని ఆదేశిస్తే కమిషనర్ ఆదేశాలను తుంగలో తొక్కి పిడకలు, ధూప్ స్టిక్స్. విభూదిలను ప్లాస్టిక్ బాక్సుల్లో అనుమతించినట్లు సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దేవాదాయశాఖలో పని చేస్తున్న ఉద్యోగులు ఎలాంటి కాంట్రాక్టులు చేయరాదనే నిబంధన ఉన్నా పట్టించుకోకుండా ఆలయానికి సంబంధించిన గంగాధరం సతీమణి సుగుణ అవకాశం కల్పించారు. ఎఇఓ ధనపాల్ ఉద్దేశపూర్వకంగా నిబంధనలను అతిక్రమించినట్లు సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కారణాలతో ఎఇఓ ధనపాల్‌ను విధుల నుంచి తప్పించి ఆయన నిర్వహిస్తున్న బాధ్యతలను డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. సస్పెన్షన్ కాలంలో ఎఇఓ హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలని ఉదయం సాయంత్రం బయోమెట్రిక్ సంతకం చేయాలని ఇఓ ఆదేశించారు.

## స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నారని ఖ్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో రా పాల్గొన్నారు. గాంధీ జయంతి రోజున బందరు గడ్డపై ఇలాంటి కార్యక్రమం సంతోషంగా ఉంది. చారిత్రక నేపథ్యం కలిగిన మచిలీపట్నం కాలక్రమంలో నిర్లక్ష్యానికి గురైంది. అన్న నందమూరి తారకరామారావు చొరవతో బందరుకు తాగునీటి సమస్య తీరింది. పెరిగిన జనాభా నేపథ్యంలో మరో రెండు చెరువులు కావాలి. బందరుని వేదిస్తున్న మురుగునీటి సమస్యకు ఇప్పుడిప్పుడే శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం కావాలి. బందరుని వేధిస్తున్న మురుగునీటి సమస్యకు ఇప్పుడిప్పుడే శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తున్నాం. బందరులో డంపింగ్ యార్డును వీలైనంత త్వరగా తరలించాలి. బందరు వాసుల చిరకాల కోరిక పోర్టును వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాం. కేంద్ర సహకారంతో పర్యాటక అభివృద్ధికి తోడ్పాటు అందించాలి. మత్స్య కారులకు ఇబ్బంది లేకుండా కామన్ డెవెల్మెంట్ కేంద్ర ఏర్పాటు చేయాలి. గోల్డ్ కవరింగ్ పరిశ్రమకు ఎంఎస్ఎంఇ నీ జత చేసి మెరుగైన ఉపాధి కల్పించాలి. బందరులో ఉన్న మానవ వనరులు, సహజ వనరుల్ని ప్రపంచానికి పరిచయం చేయాలి.

## పద్మావతి మహిళ వర్సిటీలో ఎంబిఎ,ఎంసిఎ కోర్సులకు 5న స్పాట్ అడ్మిషన్లు



**తిరుపతి,అక్టోబర్ 2ప్రభాత వార్తప్రతినిధి:** తిరుపతి శ్రీపద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో ఎంబిఎ, ఎంసిఎ,ఎంబిఎ మీడియా మేనేజ్ మెంట్ కోర్సులో ప్రవేశాలకు ఈనెల 5వతేదీ స్పాడ్అడ్మిషన్లు చేపడుతున్నట్లు వర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య పి,సువర్ణలతా దేవి తెలిపారు. 5వతేదీ ఉదయం 10గంటలకు ఎపి ఐసెట్-2024లో అర్హత సాధించిన, ఇప్పటివరకు అడ్మిషన్స్ పొందని విద్యార్థినులు మాత్రమే ఈ స్పాట్ అడ్మిషన్లకు అర్హులన్నారు. అర్హులైన విద్యార్థినులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తో పద్మావతి మహిళ వర్సిటీ అడ్మిషన్స్ఆఫీసులో హాజరుకావాలని ఆమె తెలిపారు. పూర్తివివరాలకు "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎస్‌పిఎంవివి.ఎసి,ఇన్"వెబ్‌సైట్‌లో చూడవచ్చన్నారు.

# కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని తిరుపతిలో కాంగ్రెస్ వినూత్న నిరసన



**తిరుపతి,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ,ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రజలను విభజించి పాలిస్తోందని ఆరోపిస్తూ తిరుపతిజిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్ళకునల్లరిబ్బన్లు కట్టుకుని వినూత్నరీతిలో నిరసన తెలిపారు. గాంధీజయంతి పురస్కరించుకుని బుధవారం ఉదయం తిరుపతి జిల్లాకేంద్రంలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బాలగురవంబాబు, నగర పార్టీ అధ్యక్షుడు గౌడపేరచిట్టిబాబు ఆధ్వర్యంలో ఏఐసిసి బిసి సెల్‌కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజా, పిసిసి ఎస్సీ విభాగం మాజీ కన్వీనర్ బోయన నరేంద్రబాబు తదితరులు కలసి గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ జెండాలు చేతపట్టి వినూత్న నిరసన తెలిపారు. దేశంలో బిజెపి అధికారంతో మతోన్మాద ధుశ్చర్యలకు పాల్పడుతోందన్నారు. దేశప్రజల సమస్యల పరిష్కారం కంటే అధికారంలో ఉండటమే ఆ పార్టీ లక్ష్యంగా ముందుగా సాగుతోందని విమర్శించారు. దేశంలో నేడు మహాత్మాగాంధీ కన్నకలల పరిపాలన కనుమరుగైందన్నారు. కుల,ప్రాంతీయ తత్వాలు,మతోన్మాదం చర్యలతో దేశం అతలాకుతలం అవుతోందన్నారు. బిజెపి అంతం కాంగ్రెస్ పంతం రాహుల్‌గాంధీ వెంటనడవాలన్నారు.



## రక్తదానం చేయడం సామాజిక బాధ్యత

### - శ్రీకాకుళం ఎస్పీ కెవి మహేశ్వరరెడ్డి
### - రక్తదానం చేసిన ఎంపి కలిశెట్టి, ఉన్నతాధికారులు

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), అక్టోబరు 2 ప్రభాతవార్త** రక్తదానం చేయడం సామాజిక బాధ్యత అని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలోని నడుకుదిటిపాలేంలో ఎన్ఇఆర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ మరియు శ్రీమహాలక్ష్మి యూత్‌క్లబ్ ఆద్వర్యంలో నిర్వహించిన ఎన్ఇఆర్ మెగా బ్లడ్ డొనెషన్ క్యాంప్‌ను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి పది మంది ప్రాణాలు కాపాడే అద్భుత అవకాశం రక్తదానం చేయడం వల్లే లభిస్తుందన్నారు. రక్తదానం వంటి బృహత్తర కార్యక్రమాలను ప్రోత్స హించాలన్నారు. రక్తదానం పట్ల ప్రజలకున్న అపోహాలను తొలగించాలని ఆయన సూచించారు. ఎన్నిసార్లు రక్తదానం చేసినా ప్రాణహాని ఉండదని ఆయన తెలిపారు. విద్యార్థులు, యువతీ యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బ్లడ్ డొనెషన్ క్యాంప్‌ను నిర్వహించిన అభినందించారు.

## గుంటూరు రైల్వే స్టేషన్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతితో పాటు స్వచ్ఛ భారత్

**సచివాలయం. అక్టోబర్ 2. ప్రబాతవార్త.** గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని గుంటూరుతో పాటు అన్ని రైల్వే స్టేషన్లలో అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతితో పాటు స్వచ్ఛ భారత్ దివస్‌ను గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) ఎం.రామకృష్ణతో పాటు రైల్వే సిబ్బంది ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముడి చిత్ర పటానికి పూల మాలల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. గుంటూరు రైల్వే స్టేషన్‌లోని సర్క్యులేటింగ్ ఏరియాలో మెగా శ్రమదాన్ కార్యక్రమాలు నిర్వహించి, అధికారులు మరియు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం రామకృష్ణ మాట్లాడుతూ స్టేషన్ పరిశుభ్రత, స్టేషన్‌కు అప్రోచ్ రోడ్లను శుభ్రం చేయడం, ట్రాక్‌లను శుభ్రపరచడం మరియు కార్యాలయాలను శుభ్రపరచడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యమన్నారు. ప్రతి రోజు స్వచ్ఛ స్టేషన్, స్వచ్ఛ రైలు, స్వచ్ఛ నీర్ మొదలైన నిర్దిష్ట కార్యాచరణ ఉంటుందన్నారు. పని ప్రదేశం, ఇల్లు పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు రైల్వే స్టేషన్‌లోని కాన్‌కోర్స్‌లో నుక్కడ్ నాటక్ నిర్వహించారు.

వార్త

సమస్యలను చేపట్టేవారి శక్తి సామర్థ్యాలపై వాటి పరిష్కారం ఆధారపడి ఉంటుంది.

-వివేకానంద

# మాటల్లోనే వ్యవ'సాయం'

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాటలేదంటారు. పాలకులు వ్యవసాయం విషయంలో వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతున్నది. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు రైతుల సంక్షేమంకోసం మరెన్నో పథకాలు, కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవనవిధానంలో ఆశించిన మార్పు రావడం లేదు. ఎవరెన్ని మాట్లాడినా, ఎంతో చేశామని చెప్పుకున్నా రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా,కారణాలు ఏమైనా దేశంలో రైతులు ఎంతో కాలంగా బలైపోతూనే ఉన్నారు. ఈ దుస్థితికి ఎంతోమంది మరెన్నో ప్రభుత్వ విభాగాలతోపాటు ప్రకృతి చేస్తున్న విన్యాసాలు కారణాలవుతున్నాయి. ప్రకృతి ఎందుకోఏమోకానీ పగబట్టి, పంతంపూని, రైతులపై దెబ్బమీద దెబ్బ వేస్తున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతాంగం అల్లాడిపోతున్నది. కొన్ని రాష్ట్రాలు అతివృష్టితో, వరదల బీభత్సాలతో విలవిల్లాడుతుంటే మరికొన్ని చుక్కనీటికోసం అర్రులు చాస్తున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో అతివృష్టి, కుంభవృష్టిలతో వరుణదేవుడు విరుచుకుపడుతుంటే మరికొన్ని ప్రాంతాలు సాగునీటి సంగతి దేవుడెరుగు తాగునీటికి కటకటలాడుతున్నాయి. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో కురిసిన వర్షాలు సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. ప్రధానంగా ఆంధ్రప్రాంతంలోని బుడమేరు పొంగి ప్రజలపై పడింది. తెలంగాణలో మున్నేరు ఉప్పొంగి పంటలను తుడిచిపెట్టింది. కొన్ని ప్రాంతాల్లో రైతులు తమ పొలాలను గుర్తుపట్టలేనంతగా ఇసుకమేటలు వేసింది. ఆ భూములు సాగుచేయడానికి మరో రెండు,మూడు యేళ్లుపట్టే అవకాశాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు కావాల్సింది మాటలు, వాగ్దానాలు కాదు. ఎవరి దయాదాక్షిణ్యాలమీదనో బతకాలని దేశంలోని ఏ రైతు కోరుకోవడం లేదు. కోరుకోడు కూడా.వారికి న్యాయబద్ధంగా రావాల్సింది, కావాల్సింది సకాలంలో అందిస్తే చాలు. ఈ బాధ్యతలు నిర్వహించడంలో పాలకులు విఫలమవుతుండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఈ వైఫల్యాలే అన్నదాతల ఆత్మహత్యలకు వ్యవసాయరంగం కుదేలుకు కారణమవుతున్నాయి. ఈ విషయాన్ని విస్మరించి ఏదో చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమో పెద్దలు ఆలోచించాలి. రాష్ట్రాలకు సంబంధించినంతవరకు ఆర్థిక వనరులనుబట్టి అంతోఇంతో చేయూతను అందిస్తున్నారు. వరద బాధితులకు చేయూతనిచ్చేందుకు ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు పెద్దఎత్తున విరాళాలు అందిస్తున్నారు. కానీ కేంద్రప్రభుత్వం కొన్ని రాష్ట్రాల పట్ల సవతితల్లి ప్రేమ చూపెడుతుందనే విమర్శలకు మంగళవారం కేటాయించిన నిధులు బలం చేకూరుస్తున్నాయి. వర్షాలు, వరదలవల్ల పదివేల మూడువందల ఇరవై కోట్లు నష్టం వాటిల్లినట్లు తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి నివేదిస్తే కేవలం నాలుగువందల పదహారు కోట్లు మంజూరు చేసింది. దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న ప్రకృతి విపత్తుల నష్టానికి సంబంధించి వివిధ రాష్ట్రాలకు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ నుంచి నిధులు విడుదల చేశారు. తెలంగాణలో మూడువందల యాభైఎనిమిది గ్రామాలు మునిగిపోయి రెండు లక్షల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇంకెంతోమంది నష్టపోయారని వివరించింది. పంటలు కొట్టుకుపోవడం,సాగుభూముల్లో ఇసుక మేటలు వేయడం, చెరువులు, కాలువలకు గండ్లు పడి భారీగా నష్టం వాటిల్లినట్లు తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి పంపిన నివేదికలో వివరించింది. కానీ కేంద్రం కేటాయించిన నిధులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. పొరుగునున్న మహారాష్ట్రకు పధ్నాలుగువందల తొంభైరెండు కోట్లు,ఎపికి వెయ్యిముప్పైఆరు కోట్లు, అసాంకు ఏడువందల పదహారు కోట్లు,బీహార్‌కు ఆరువందల యాభైఐదు కోట్లు, గుజరాత్‌కు ఆరువందల కోట్లు, పశ్చిమబెంగాల్‌కు నాలుగువందల అరవైఎనిమిది కోట్లు కేటాయింపులు చేశారు. ఖరీఫ్‌లో జరిగిన నష్టాన్ని పూడ్చుకొని రైతులు తిరిగి రబీకి సమాయత్తం కావాల్సి ఉంటుంది. మళ్లీ పెట్టుబడి అవసరం ఉంటుంది. ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన కేంద్ర పెద్దలు రెట్టింపు సంగతి అటుంచి వ్యవసాయానికి పెట్టుబడి ఖర్చులు రెండింతలుగా పెరిగిపోయాయి. విత్తే దగ్గరనుంచి విక్రయించే వరకు రైతులకు అన్నీకష్టాలే. ప్రతిస్థాయిలోనూ దళారుల దోపిడీకి గురవుతున్నారు.మొత్తం వ్యవసాయరంగానికి మూలంవిత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధర అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత ప్రధానమైనవి. నకిలీ,నాసిరకం విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి.గతయేడాది ఈ నకిలీ విత్తనాల విషయంలో ఒక లేఖకు స్పందించి తెలంగాణ హైకోర్టు ప్రభుత్వానికి నోటీసు జారీ చేసింది. వాస్తవానికి నకిలీ, నాసిరకం విత్తనాల సమస్యలు రాను రాను తీవ్రరూపం దాలుస్తున్నాయి.తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి,మొత్తం పెట్టుబడి, శ్రమంతా చేసిన తర్వాత కోతకు వచ్చే సమయంలో అవి నాసిరకమో, నకిలీవనో తేలితే రైతులు కుప్పకూలిపోతున్నారు.దేశవ్యాప్తంగావేలాది మంది నేలతల్లిని నమ్ముకున్న హాలికులే అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు.ఇదేదో ఇప్పుడు ఈప్రభుత్వాలు వచ్చిన తర్వాత మొదలుకాలేదు. గత రెండు, మూడు దశాబ్దాలుగా జరుగుతూనే వస్తున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఇలాంటి సమస్యలన్నీ వ్యవసాయరంగాన్ని కోలుకోకుండా చేస్తున్నది. దీంతో సాగు చేస్తేనే నష్టం వస్తుందనే ఆలోచనతో కొందరు రైతులు వ్యవసాయానికే మంగళం పాడుతున్నారు. ఇది విస్తరిస్తే ఏమవుతుందో పాలకపెద్దలు ఒక్కసారి ఆలోచించాలి.

# వన్యప్రాణుల సంరక్షణతోనే విపత్తుల కట్టడి!

**అంతరించే ప్రమాదంలో ఉన్న జంతువుల ఆవాసాలను కాపాడడం, అక్రమ వేటను అరికట్టడం, పోడు వ్యవసాయానికి ప్రత్యామ్నాయాలు వెతకడం, జాతీయ ఉద్యానవనాల ఏర్పాటు, అభయారణ్యాల నిర్వహణ, ఫారెస్ట్ రిజర్వుల అజమాయిషీ, అటవీ చట్టాలను కఠినంగాఅమలు చేయడం, అక్రమ అడవుల నరికివేతను అడ్డుకోవడం, అడవుల్లో మానవ రవాణా వ్యవస్థలను చేపట్టక పోవడం, విపత్తులో ఉన్న జీవజాతుల పునరుత్పత్తికి చర్యలు తీసుకోవడం, అడవుల్లో పెద్దఎత్తున మొక్కలు నాటడం లాంటి చర్యలు చేపట్టడం ద్వారా వన్యప్రాణుల సంరక్షణకు బీజాలు పడతాయి.వనానికి అందాన్నిచ్చే దట్టమైన వృక్షాలు, అనేక రకాల జంతుజాతులు సకల మానవాళికి జీవవైవిధ్యం కల్పిస్తూ అపూర్వ సేవలు అందిస్తున్నాయి. జీవవైవిధ్యానికి విఘాతం కలిగితే కరోనా లాంటి విశ్వమహమ్మారులు విజృంభిస్తాయని మనం ఎదుర్కొంటున్న చేదు అనుభవాలు తెలుపుతున్నాయి.**

డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

మనిషికి ఊపిరితిత్తులు ఎంత ముఖ్యమో భూగోళ పర్యావరణానికి అటవీ సంపద అంతే ప్రధానం. అటవీ సంపదలో దట్టమైన హరిత సంపదలు, అందులో అంతర్భాగమైన జీవజాతులు లేదా వన్యప్రాణులు వస్తాయి. అడవుల్లో ఉండే జంతు వృక్షజాలం మానవాళికి వెలకట్టలేని మేలును చేస్తున్నది. మానవ ప్రమేయం లేకుండా స్వతంత్రంగా అడవులలో జీవించే వృక్షజంతుజాలాన్ని వన్యప్రాణులుగా పిలుస్తారు.వన్యప్రాణుల్లో భారీ ఏనుగులు, జిరాఫీలు, రైనోలతో మొదలు పక్షులు, క్రిమికీటకాలు, సూక్ష్మ జీవులు వస్తాయి. 1952లో ఏర్పాటు చేసిన భారత 'జాతీయ వన్యప్రాణుల మండలి' చొరవతో వన్యప్రాణి సంరక్షణ చట్టం-1972తీసుకువచ్చి దేశవ్యాప్తంగా వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమాలు ఉద్యమంలా సాగుతున్నాయి. దేశవ్యాప్తంగా వన్యప్రాణులను అటవీ సంపదగా కాపాడుకుంటూ, జీవ వైవిధ్యాన్ని పదిలపరుచుకోవాలనే అవగాహన సమాజంలో కల్పించడానికి ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు, స్వచ్ఛంద కార్యకర్తలు కృషిచేయాల్సిన సమయం ఆసన్నమైంది.వన్యప్రాణులను ఆహారంగానే కాకుండా జంతు అవయవాలు, కలప అక్రమ వ్యాపారం కోసం చట్టాలను ఉల్లంఘించి వేటాడడం జరుగుతున్న మాట కఠిన వాస్తవం. వన్యప్రాణి ప్రాముఖ్యతను ప్రజలకు వివరించే సదుద్దేశంతో ప్రతి యేటా భారత ప్రభుత్వం అక్టోబరు రెండు నుండి ఎనిమిదో తేదీ వరకు 'ప్రపంచ వన్యప్రాణి వారోత్సవాల'ను ప్రతిష్టాత్మకంగా చేబడుతున్నది. అడవుల నరికివేతను కట్టడి చేస్తూ, జాతీయ ఉద్యానవనాలు, జీవావరణ నిల్వలు, వన్యప్రాణి అభయారణ్యాలు ఏర్పాటు చేయడం ద్వారా జీవ వైవిధ్యం కాపాడబడి, పర్యావరణ పరిరక్షణకు ఊతం ఇస్తుందన్న అవగాహన కలిగి ఉండాలి. 68వ ప్రపంచ వన్యప్రాణి వారోత్సవాలు -2024 థీమ్‌గా ' ప్రజలను భూగోళంతో కలపడం, డిజిటల్ విలక్షణత, వన్యప్రాణుల పరిరక్షణ' అనబడే అంశం తీసుకోబడింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతియేటా 5,500 రకాలైన జీవజాతులను స్వార్థ ప్రయోజనాల కోసం అక్రమంగా విక్రయిస్తున్నారని తేలింది. వన్యప్రాణుల పరిరక్షణతోనే జీవ వైవిధ్యం నెలకొంటూ కాలుష్యం తగ్గించబడి, పర్యావరణ సమతుల్యత సాధ్యపడుతుంది. వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా అటవీశాఖ నేతృత్వంలో సదస్సులు,సమావేశాలు, కార్యశాలలు, పలు రకాలైన పోటీలు, గోడ పత్రికల విడుదల, వీధి నాటికలు, జంతు, పక్షుల ప్రదర్శనశాల సందర్శనలు, వనసందర్శనలు, వనమహోత్సవాలు, వన్యప్రాణి పుస్తక పఠనం, వన్యప్రాణుల వీడియోలు చూపించడం, స్వచ్ఛభారత్, పర్యావరణ వేత్తలతో ముఖాముఖి లాంటి వేదికల ద్వారా ప్రజలకే కాకుండా విద్యార్థిలోకానికి వన్యప్రాణుల పరిరక్షణ అవసరాన్ని వివరిస్తారు. ఈ వారోత్సవాలలో వన్యప్రాణి పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలు, చట్టాల అమలులో పటిష్టత, అవసరమైన నూతన చట్టాల రూపకల్పన, జీవ సంరక్షణ అవసరం.అభయారణ్యాల ఏర్పాటు, జాతీయ ఉద్యానవనాల స్థాపన, అడవుల నరికివేతను వ్యతిరేకించడం వంటి అంశాలలో లోతైన చర్చలు జరుగుతుంది. భారత అడవుల్లో 91,797 రకాలైన జంతుజాతులు, 46,340 రకాల వృక్షజాతులు ఉన్నాయి. వీటికి తోడుగా 2,634 రకాల చేపల జలజాతుల సంపద మనదేశంలో ఉన్నది. ప్రపంచంలోని జీవజాతుల్లో 80శాతం వరకు జీవ వైవిధ్యం కలిగిన జంతు సంపద మన దేశంలోనే ఉంది. వీటిలో క్షీరదాలు, పక్షులు, సరిసృపాలు, ఉభయచరాలు లాంటి జీవుల అపార సంపద మన అడవులకు, మానవాళికి ఎనలేని సేవలందిస్తున్నాయి. ఉత్తరాన హిమాలయాల నుండి దక్షిణాన కేరళ అడవుల వరకు అపార జీవ వైవిధ్యంతో అటవీ గొర్రెలు, మేకలు, పులులు, చిరుతలు, అడవి




దున్నలు, గేదెలు, అటవీ పిల్లులు, జింకలు, లంగూర్స్, కోతులు, గాడిదలు, ముళ్లపందులు, దుప్పులు ఇలా రకరకాల జంతువులు వైవిధ్యభరిత 2000 రకాల పక్షులు, అపార క్రిమికీటకాలు లాంటి అసంఖ్యాక జంతుజాలం మన అడవుల సౌందర్యాన్ని ఇనుమడింపచేస్తున్నాయి. జాతీయ జంతువుగా పులి, జాతీయ పక్షిగా నెమలి గుర్తించబడినవి. మనదేశంలో అనేక అభయారణ్యాలు, జాతీయ ఉద్యానవనాలు, జంతు నిల్వల అడవులు ఉన్నాయి. టైగర్ ప్రాజెక్టు పథకంలో భాగంగా 21 టైగర్ రిజర్వులు నిర్వహించబడుతున్నాయి. అతిపెద్ద జీవ వైవిధ్యం కలిగిన 12 దేశాలలో భారత్ ఒకటిగా పేరు తెచ్చుకుంది. మనదేశంలోని ఈస్టర్న్ హిమాలయాలు వెస్టర్న్ ఘాట్స్ అంతర్భాగంలో ప్రపంచపు 20శాతం జంతుజాలం ఉంది. ఇండియాలో 3.64 శాతం భారత భూభాగంలో 1.2లక్షల చదరపు కిలోమీటర్ల పరిధితో 553 అభయారణ్యాలు ఉన్నాయి. స్వార్థపూరిత మానవుడు వన్యప్రాణుల అక్రమ వ్యాపారం పేరుతో పలురకాలైన క్షీరదాలు, సరీసృపాలు, పక్షులు, చేపలను వేటాడుతూ జీవ వైవిధ్యానికి ఎనలేని నష్టాన్ని కలిగిస్తున్నాడు. జీవ సమతుల్యతకు, పర్యావరణ పరిరక్షణకు, ఆహార చక్ర గమనానికి, జీవ వైవిధ్య పరిపుష్టికి, వృక్షరాజ్య విస్తరణకు, పర్యావరణ శుద్ధికి, వన్యజంతువు సంతాన స్థిరాభివృద్ధికి, పలు రకాలైన కాలుష్యాల కట్టడికి, వృక్షజంతుజాలల వైవిధ్యానికి కాపాడటానికి, పర్యాటకరంగ అభివృద్ధికి, క్రీడలు (ఫిషింగ్,వేట) పరిశోధ నలు మొదలగు అంశాలకు వన్యప్రాణుల సంరక్షణ అత్యంత అవసమరని గమనించాలి. వన్యప్రాణుల పరిరక్షణతో పలు అటవీ ఉత్పత్తులైన ఔషధాలు,తేనె, పట్టు,వెంట్రుకలు, ఈకలు, తోలు, చర్మాలు, దంతాలు వంటివి లభిస్తాయి. అడవుల నుంచి వంటచెరుకు, కలప,పండ్లు,కాయలు, పువ్వులు జిగురు లాంటి ఉత్పత్తులు కూడా ప్రత్యేకంగా లభిస్తాయి. మన సంస్కృతిలో భాగంగా ఏనుగు శిరస్సుగల గణపతి వెంట ఎలుక, దుర్గమాత వెంట పులి, సర్వసతి దేవి వెంట నెమలి, శ్రీరాముని వెంట వానరులు, ధైర్యసాహసాలకు ప్రతీకగా సింహం, శివుని మెడలో పాము వంటి జంతువుల సాహచర్యంతో వన్యప్రాణి ప్రాముఖ్యతను ఆధ్యాత్మికపాఠంగా బోధిస్తున్నాయి. వన్యప్రాణులతో మానవాళికి ప్రాణభయం, వాహనాల ధ్వంసం, సాధుజంతులపై దాడి, పంటచేను విధ్వంసం, క్రిమికీటకాలతో పంట తెగుళ్లు వంటి నష్టాలు కూడా వన్యప్రాణి పరిరక్షణకు సవాళ్లుగాఉన్నాయి. అడవుల నరికివేత, పోడు వ్యవసాయం, ప్రకృతి వైపరీత్యాలు, పారిశ్రామికీకరణ, డ్యాముల నిర్మాణం, రోడ్లువేయడం, రైలు మార్గాలు, జలాశయాల రూపకల్పన, అక్రమ సంపాదన జంతువేట, అటవీ సంపద దుర్వినియోగం, పర్యావరణ కాలుష్యం, భూతాపం, ఓజోన్‌పొర పలుచబడటం లాంటి కారణాలతో అటవీ జంతుజలానికి ప్రమాదం పొంచి ఉన్నది. సాధారణ జాతులు, విపత్తులో ఉన్న జాతులు, హానికర స్థితిలో ఉన్నజాతులు, అరుదైన జాతులు, అంతరించిపోయిన జాతులు వంటి పలు రకాలైన వన్యప్రాణులు ప్రమాద హెచ్చరికలు చేస్తున్నాయి. అంతరించిపోయిన వర్గంలో తెలుపు హెరోన్, స్యాండ్‌పైపర్, సైబేరియన్ క్రేన్, తెలుపు వల్చర్, సాఫిష్, రెడ్ టర్టిల్, రాక్‌ర్యాట్, పాండిచ్చెరిషార్క్, రీనోసీసరోస్, చేపలు తినే మొసళ్లు మొదలగు పలు జీవ జాతులు ఉన్నాయి. అంతరించే ప్రమాదంలో ఉన్న జంతువుల ఆవాసాలను కాపాడడం, అక్రమ వేటను అరికట్టడం, పోడు వ్యవసాయానికి ప్రత్యామ్నాయాలు వెతకడం,జాతీయ ఉద్యానవనాల ఏర్పాటు, అభయారణ్యాల నిర్వహణ,ఫారెస్ట్ రిజర్వుల అజమాయిషీ, అటవీ చట్టాలను కఠినంగాఅమలు చేయడం, అక్రమ అడవుల నరికివేతను అడ్డుకోవడం,అడవుల్లో మానవ రవాణా వ్యవస్థలను చేపట్టక పోవడం, విపత్తులో ఉన్న జీవజాతుల పునరుత్పత్తికి చర్యలు తీసుకోవడం, అడవుల్లో పెద్దఎత్తున మొక్కలు నాటడం లాంటి చర్యలు చేపట్టడం ద్వారా వన్యప్రాణుల సంరక్షణకు బీజాలు పడతాయి.వనానికి అందాన్నిచ్చే దట్టమైన వృక్షాలు, అనేక రకాల జంతుజాతులు సకల మానవాళికి జీవవైవిధ్యం కల్పిస్తూ అపూర్వ సేవలు అందిస్తున్నాయి. జీవవైవిధ్యానికి విఘాతం కలిగితే కరోనా లాంటి విశ్వమహమ్మారులు విజృంభిస్తాయని మనం ఎదుర్కొంటున్న చేదు అనుభవాలు తెలుపుతున్నాయి. భూమిని నివాసయోగ్యం గ్రహంగా కాపాడుకున్నప్పుడే భవిష్యత్ తరాలు పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్యకర వాతావరణంలో నివసిం చగలుగుతారు. జీవకోటి సమతుల్యత, జీవ వైవిధ్యసాధనకు వన్యప్రాణులను కాపాడుకోవడం అందరి బాధ్యత అని గుర్తించాలి. ●

విధి అంటూ ఎవరూ సృష్టించలేదు. మనకు మనమే సృష్టించుకున్నాం. మన మాట, ఆలోచన, ప్రవర్తన వల్ల మన జీవితానికి మనమే బాధ్యులం.



డబ్ల్యు ఎమర్సన్

వ్యక్తులను బట్టి సమాజం తీరు ఉంటుంది. ముందు వ్యక్తి మంచి ఆలోచనలకు, మంచి అలవాట్లకు మారాలి. అప్పుడే సమాజం బాగుంటుంది.



లాబోవ్

# దిసనాయకే శ్రీలంకకు తురుపు ముక్క కానున్నారా?

డా. చిట్యాల రవీందర్

శ్రీలంకలో ఈ మధ్యకాలంలో చారిత్రాత్మక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దేశం ఆర్థికసంక్షోభంలో చిక్కుకుపోయిన సమయంలో చారిత్రాత్మక నాయకత్వంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆ సంక్షోభంలో గందరగోళం నుంచి దేశాన్ని బయటకు తీసుకురావడానికి అనుర కుమార దిసనాయకే నాయకత్వం కీలకంగామారింది. ఇటీవలే ఆయన శ్రీలంక అధ్యక్షుడిగా ప్రమాణం చేయడం, రాజపక్స కుటుంబపాలన తర్వాత ప్రజల్లో ఒక కొత్త ఆశను నింపింది.కొత్త నాయకుడి వలసతో ఆర్థికస్థిరత్వం, అంతర్జాతీయ సంబంధాల పునరుద్ధరణ పట్ల ప్రజలు ఎదురుచూస్తున్నారు. దిసనాయకే నాయకత్వాన్ని అంచనా వేస్తే ఆయన అభ్యుదయవాద దృక్పథం, కట్టుదిట్టమైన ఆర్థిక విధానాలు, ప్రజాస్వామ్య విలువలను సౌందర్యంగా సమతుల్యం చేసుకోవడంవల్ల శ్రీలంక రాజకీయాల్లో గణనీయ మార్పులు వచ్చాయి. అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన తర్వాత, దిసనాయకే ముందు ఉంచిన సవాళ్లను ఎదుర్కోవడంలో దిశా నిర్దేశం చూపిస్తున్నారు. దేశం చరిత్రలోనే అతిపెద్ద ఆర్థిక సంక్షోభం, అంతర్గత రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొంటున్న సమయంలో, దిసనాయకే అధికారంలోకి రావడం గొప్ప సమయస్ఫూర్తిగా భావించవచ్చు. ప్రజలకు ఉన్న మొదటి ఆశ ఆర్థికంగా దేశాన్ని స్థిరపరిచి, ప్రజల నమ్మకాన్ని పొందడం. అధికారంలోకి వచ్చినవెంటనే ఐఎమ్‌ఎఫ్ సహకారం తీసుకునేందుకుఆయన ప్రాధాన్యం ఇచ్చారు. అంతర్జాతీయంగా పెట్టుబడులను ఆకర్షించేందుకు చైనాతోపాటు ఇతర అగ్రరాజ్యాలతో సాన్నిహిత్యాన్ని పెంచే దిశగా చర్యలు ప్రారంభించారు. దేశంలో టూరిజం, ఎగుమతుల రంగాలను వృద్ధి చేసేందుకు ప్రత్యేక పథకాలు ప్రకటించారు.మౌలికవసతుల పునర్నిర్మాణం దృష్టిలో ఉంచుకొని,దిసనాయకే రవాణావ్యవస్థ, విద్యుత్ రంగంలో భారీమార్పులకు నాంది పలికారు. పటిష్టమైన రవాణా వ్యవస్థతోపాటు విద్యుత్, నీటి సరఫరాలను సమతుల్యం చేసే విధానాలను ప్రోత్సహించారు. శుద్ధి వ్యవస్థలను సవరించడం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని మరింత దృఢంగా చేయడం ద్వారా దేశాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రయత్నించారు. దిసనాయకే సారథ్యం చేపట్టిన వెంటనే అతని విధానం ప్రధానంగా చైనా, భారత్ వంటి ప్రధాన దేశాలతో సంబంధాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టింది. శ్రీలంక భౌగోళిక స్థితిని దృష్టిలో ఉంచుకొని, వ్యూహాత్మక భాగస్వామ్యాలను సాధించడంలో ఆయన సఫలీకృతులయ్యారు. దానికితోడు విదేశీ పెట్టుబడులు, వాణిజ్య ఒప్పందాలను అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ రూపొందించారు. దిసనాయకే తన విదేశీ విధానంలో భారత్‌కు కీలక స్థానం ఇచ్చారు. భారత్‌తో వాణిజ్యసంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఆయన ప్రయత్నిస్తున్నారు.చైనా సరసన భారత్‌తో మంచి సాన్నిహిత్యం కలిగి, బలమైన వ్యూహాన్ని అనుసరించడంలో ఆయన చొరవ చూపించాలనుకుంటున్నారు. భారత్, శ్రీలంక మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు, సాంకేతిక సహకారంవంటి అంశాలు ఈవ్యూహంలో ప్రధానమైనవి.చైనాతో సంబంధాలను సమతుల్యం చేస్తూ నాయకే పెట్టుబడులను ఆకర్షించడంలో లక్ష్యంగాపెట్టుకున్నారు. చైనా సహకారంతో మౌలిక వసతుల అభివృద్ధి కోసం వివిధ ప్రాజెక్టులు శ్రీలంకలో చేపట్టబడ్డాయి.అయితే ఈ సహకారం వలన శ్రీలంక విదేశీ రుణభారం పెరగకుండా చూసేందుకు ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టబోతున్నారు. దిసనాయకే ప్రజాస్వామ్య విలువలను సుస్థిరం చేసేందుకు తన ప్రభుత్వంలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని కట్టుదిట్టం చేశారు. ●

# ప్రజావాక్కు



## చర్యలు చేపట్టాలి

ప్రపంచంలోనే హుండీ వలన అత్యంత ఎక్కువ ఆదాయంవచ్చే దేవుడుగా శ్రీ వెంకటేశ్వర స్వామిని చెబుతారు. శ్రీవెంకటేశ్వర స్వామికి భక్తులు ధన కనక వాస్తు వాహనాల ముడుపులతోపాటు తలనీలాలు కూడా సమర్పిస్తారు. గుండు గీయించుకుంటారు. అత్యంత దీక్షతో స్వామి వారిని దర్శించుకుంటారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి స్వామివారిని దర్శించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికి తెలిసేలా సొంత ధనాన్ని ఎక్కువ మొత్తంలో స్వామివారికి ముడుపుల రూపంలో సమర్పించాలి. ఇకపై స్వామి వారి సన్నిధానంలో ఎలాంటి కల్తీలేని లడ్డు ప్రసాదాన్ని ఎలాంటి అసౌకర్యాలు లేని స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## చిత్ర జగతిలో చీడ పురుగులు

ఎంతో ఘనమైన చరిత్ర ఉన్న తెలుగు చిత్ర పరిశ్రమలో నేడు కొన్ని చీడ పురుగులు వస్తున్నాయి. కొన్ని నెలల కిందట డ్రగ్స్ కేసులో కొందరు సినీ నటీనటులు అరెస్టు అయ్యి పరిశ్రమ పరువు అడ్డంగా తీశారు. ఇటీవల రేప్ కేసులో ఒకడ్యాన్స్ మాస్టర్ అరెస్టుఅయి సంచలనం రేపారు.అలాగే అవకాశాల కోసం మహిళలు దర్శకుల హీరోల అనుకూలతను పొందవలసిందే అని ఇటీవల కొందరు జూనియర్ ఆర్టిస్టులు వాపోవడంచూశాం. ఇవ్వని తెలుగు చిత్ర పరిశ్రమలో చీడ పురుగులుగా తయారై సినిమా పరిశ్రమ ఇమేజ్‌ని దెబ్బతీస్తున్నాయి. కావునా ఇకనైనా ఇలాంటివి పునరావృతం కాకుండా సినీరంగ పెద్దలు చూడాలి. వారిపై గట్టి చర్యలు తీసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## ఆధ్యాత్మికతను బోధించాలి

ప్రతి పాఠశాల, కళాశాల స్థాయిలో ప్రతీరోజు కొంత సమయాన్ని ఆధ్యాత్మిక బోధనలకు కేటాయించాలి. తద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సమాజంపై జాతి, దయ బాధ్యత పెరుగుతుంది. ఆధ్యాత్మిక బోధనలువలన నేరప్రవృత్తి తగ్గుతుంది.విద్యాలయాల్లో నిర్బంధ ఆధ్యాత్మిక విద్య బోధించేలా చర్యలు తీసుకోవాలి. ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత ఇవ్వాలి.

-ఎస్. రామారావు, శ్రీకాకుళంజిల్లా

## సంక్షేమ పథకాల క్యాలెండరు ప్రకటించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాలను వాస్తవంలోకి తీసుకురావడంలో జరుగుతున్న కార్యాచరణ ప్రక్రియలో జాప్యంకారణంగా సంక్షేమ పథకాలు అందుకోవాలను కొనే సామాన్యులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్రంలో వివిధ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆరు సంక్షేమ కార్యక్రమాలను 'సూపర్ సిక్స్' పేరుతో రూపొందించి ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేసి అఖండ విజయం సాధించడం ద్వారా పాలనా పగ్గాలు చేపట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయినప్పటికీ ప్రజలకి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో స్పష్టమైన విధి విధానాలు లేక పేదలకు సంక్షేమ ఫలాలు చేరడంలో కాలయాపన జరుగుతోంది. ఒక్క సామాజిక భద్రత పింఛన్ల పెంపు హామీ మాత్రమే అమలుకు నోచుకొని విజయవంతంగా కొనసాగుతోంది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## ఎ.ఐదే భవిష్యత్తు

రానున్న రోజుల్లో ఎ.ఐదే భవిష్యత్తు అని ఇటీవల పలు అంతర్జాతీయ నివేదికలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఎ.ఐతో అభివృద్ధి చెందిన,చెందుతున్న దేశాల్లో ఉత్పాదకత పెరుగుతుందని ఈ నివేదికలు వెల్లడిస్తున్నాయి. అదే సమయంలో దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా భారీ సంఖ్యలో ఉద్యోగాలకు కోత పడనుంది. మన పాలకులు తదనుగుణంగా తగిన కార్యాచరణతో యువ భారత్‌ను ఈ రంగంలో ప్రపంచంలో అగ్రభాగాన నిలబెడతారని ఆశిద్దాం.

-ఎం.ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

## మహిళలకు రక్షణ కల్పించాలి

పనిచేసే ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించాలి. స్కూల్స్, కాలేజీలు, ఆఫీసులలో పనిచేసే ప్రతి చోట ఉద్యోగినులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది. పనిచేసే ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలి. మహిళలపై దాడులకు పాల్పడితే విధించే కఠినమైన శిక్షలను విస్తృతంగా ప్రచారం చేయాలి. పోలీసు శాఖ కాలేజీల్లో, స్కూళ్లల్లో, మహిళలు పనిచేసే ప్రదేశాలల్లో మహిళలకు రక్షణకు యాజమాన్యాలు తీసుకోవాల్సిన చర్యల గురించి విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి. ఆచరణలో చూపించాలి.

-తోట యోగేందర్, నల్గొండ జిల్లా

# ప్రణాళికను పక్కన పెట్టిన కూటమి ప్రభుత్వం!

బొల్లిముంత సాంబశివరావు

రెండువేల ఇరవైనాలుగులో జరిగిన సాధారణ ఎన్నికల సందర్భంగా టిడిపి, జనసేన పార్టీలు సూపర్ సిక్స్ పేరుతో విడుదల చేసిన ప్రణాళికలో అనేక హామీలు ఇచ్చాయి. వాటన్నిటినీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని చెప్పాయి. ప్రజలు ఆ పార్టీలు చేసిన హామీలు నమ్మారు. మూడు పార్టీల కూటమి విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పడింది. తాము అధికారంలోకి వస్తే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తానని ఎన్నికల ప్రణాళికలో పేర్కొంది. ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'మోడల్' చట్టానికి అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వాలు, ఆయా రాష్ట్రాల్లో భూముల సర్వే చేపట్టి డిజిటలీకరణ చేస్తున్నాయి. దీనిద్వారా బహుళజాతి సంస్థలకు అవసరమైన భూములను వెంటనే కనుక్కొని, వాటిని సేకరించి వాటికి కట్టబెట్టటం, చిన్న, సన్నకారు రైతుల వద్ద మిగిలి ఉన్న కొద్ది భూములను కూడా అనేక అక్రమ మార్గాలలో సంపన్న వర్గాలకు దోచి పెట్టటం భూ సర్వే డిజిటలీకరణ లక్ష్యం. జగన్ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తెచ్చినప్పుడు దాన్ని టిడిపిపార్టీ బలపర్చింది.ఎన్నికలు ప్రకటించిన తర్వాత చట్టం చేసిన కేంద్ర ప్రభుత్వం ఊసెత్తకుండా జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేసింది. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చట్టాన్ని రద్దు చేసినట్లు ప్రచారం చేసుకుంటూనే, జగన్ ప్రభుత్వం చేయగా మిగిలిన గ్రామాల భూముల సర్వే చేస్తామని చెప్పటం ద్వారా మరో రూపంలో మోడీ ప్రభుత్వ చట్టాన్ని అమలు జరపటమే అవుతుంది. మరో ఎన్నికల వాగ్దానం రైతుల వ్యవసాయ మోటార్లకు కరెంట్ మీటర్లు పెట్టటం గురించి, వ్యవసాయ మోటార్లకు కరెంట్ మీటర్లు బిగించమని ప్రధాని రాష్ట్రాలకు తెలియ చేశాడు. మీటర్లు పెట్టటం అంటే ఉచిత కరెంట్‌కు తిలోదకాలు ఇవ్వటానికే. జగన్ ప్రభుత్వం మీటర్లు బిగించటానికి అంగీకరించి అమలు చేయటం ప్రారంభించింది. తాము అధికారంలోకి వస్తే మోటార్లకు మీటర్లు బిగించటాన్ని రద్దు చేస్తామని టిడిపి, జనసేన పార్టీలు చెప్పాయి. అధికారం చేపట్టిన తర్వాత మీటర్లు పెట్టము అనే ప్రస్తావనే తేవటం లేదు. జగన్ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ముందస్తు పంట పెట్టుబడి కింద ఏటా 13,500 వేలు రైతులకు ఇచ్చింది. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతిసంవత్సరం 20 వేలు ఇస్తామని టిడిపి,జనసేన మ్యానిఫెస్టో పేర్కొంది. అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తైనా ఇంతవరకు రైతులకు ముందస్తు పెట్టుబడి అందలేదు. ఇస్తుందా లేదా అన్నది కూడా తెలియటం లేదు. సేద్య అవసరాలకు చిన్న, పేద రైతులు వడ్డీకి అప్పులు చేయాల్సివచ్చింది. పంటల బీమాకు రైతులు చెల్లించాల్సిన ప్రీమియం మొత్తం తామేచెల్లిస్తామని చంద్రబాబు,పవన్ కల్యాణ్ రైతులకు హామీ ఇచ్చారు. ఖరీఫ్ పంటలకు ముందుగానే ప్రీమియం చెల్లించాల్సిఉన్నా, ఇంత వరకు చంద్రబాబు ప్రభుత్వం చెల్లించక పోవటం వలన నేటి వర్షాలకు, వరదలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించటానికి బీమా కంపెనీలు నిరాకరించాయి. ఫలితంగా రైతులు బీమా పరిహారం కోల్పోయారు. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని రీయింబర్స్‌మెంట్ చేస్తామని, పవర్ లూమ్‌కు 500యూనిట్లు, హ్యాండ్‌లూమ్‌కి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామన్న వాగ్దానంఅమలు కాలేదు. మగ్గం గల చేనేత వృత్తి కుటుంబానికి ప్రతి ఏడు ఇచ్చే 24 వేలు ఇప్పటికీ ఇవ్వలేదు.పేదరికంలో ఈ చేనేత కుటుంబాలుఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రభుత్వ సహాయం అందివుంటే కొంత ఊరటలభించేది. 59సంవత్సరాల మధ్య ఉన్న మహిళలకు 15వేలు ఇస్తామన్న పథకానికి ఇంతవరకు లబ్ధిదారుల ఎంపికేజరగలేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి మాట్లాడటంలేదు. ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్ల పథకం ఎప్పుడు అమలు జరుగుతుందో తెలియదు. బిసి,ఎస్టీ,ఎస్సీలకు 50ఏళ్లకే 4వేల పెన్షన్ అని చెప్పినా,అందుకు దరఖాస్తుల సేకరణే మొదలుకాలేదు. గీత వృత్తిదారులకుమద్యం షాపుల్లో 10శాతం కేటాయింపులు చేస్తామని చెప్పి, ప్రభుత్వ నిర్వహణ నుంచి మద్యం అమ్మకాలు తొలగించి ప్రైవేట్‌పరం చేయటంవలన గీత కార్మికులకు 10 శాతం కేటాయింపులు ప్రశ్నార్థకమే.పిల్లల చదువు కోసం అమ్మ ఒడిపథకం కింద ఇచ్చేడబ్బులు స్కూల్స్ తెరిచి మూడునెలలు గడిచినా ఇవ్వలేదు. అమ్మఒడి పథకం డబ్బులు రాకపోవటంతో పిల్లల చదువులకు ఆర్థికంగాఇబ్బందులు పడుతున్నారు.స్కూల్స్, కాలేజీల్లో పేద విద్యార్థులకు 25 శాతం కేటాయింపులను ప్రభుత్వం రద్దుచేసి కార్పొరేట్ స్కూల్స్, కాలేజీలకు లబ్ధిచేకూర్చింది. వైద్యవిద్యను ప్రైవేట్ పరంచేసి పేద విద్యార్థులను వైద్యవిద్యకు దూరం చేస్తున్నది. మత్స్యకారులకు వేట విరామసమయంలో జగన్‌ప్రభుత్వం 10వేలు ఇస్తే, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత 20వేలు ఇస్తామని టిడిపి,జనసేన పార్టీలు ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నాయి. వేట విరామసమయం అయిపోయి మూడునెలలు గడిచినా,కూటమి ప్రభుత్వం వారికి డబ్బులు విడుదలచేయలేదు.విరామ సహాయం అందక పేద మత్స్యకార కుటుంబాలు ఆర్థికఇబ్బందులపాలయ్యారు. ఇళ్లపట్టాలు పొందిన వారందరికీ కూటమి ప్రభుత్వం పక్కాఇళ్లు కట్టిస్తానని చెప్పి,అమరావతిలో జగన్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలన్నీ రద్దుచేయటం పేదలకు ఇళ్లనిర్మాణం ఎడల చంద్రబాబు వైఖరిని తెలియ చేస్తున్నది. ఇంకా చేసిన అనేక వాగ్దానాలుకూడా అమలుకు నోచుకోలేదు.ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు చేయటం, గెలిచిన తర్వాత వాటిని అమలు జరపకుండా పక్కదారిపట్టించటం చంద్రబాబు అనుసరించేవిధానం. తాజాగా జరిగిన ఎన్నికల్లో అదే విధానం అనుసరించాడు. రాష్ట్రం అప్పుల్లో ఉందని, నిధుల కొరత ఉందని తెలిసికూడా అలవికాని వాగ్దానాలు చేశాడు. వాగ్దానాల అమలుకుకేంద్రం సహాయం చేస్తుందని, సంపద సృష్టిస్తానని ప్రగల్భాలు పలికాడు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత పథకాలు అమలు జరపడానికి ఖజానాలో డబ్బులు లేవని చెప్పి,పథకాలకు తిలోదకాలు ఇస్తున్నట్లు పరోక్షంగాచెప్పటం జరిగింది. గ్రామీణ పేదలకు ఉపాధికల్పించే భూ పంపిణీ, పట్టణ పేదలకు ఉపాధి,చదువుకున్న యువతకు ఉద్యోగాలు, చేతివృత్తిదారులకు చేయూత లభిస్తే ఏ పథకాల అవసరం ప్రజలకు ఉండదు. పాలకప్రభుత్వాలు అలాంటి విధానాలు అమలు జరపకుండా సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసంచేస్తూ, అధికారాన్ని కాపాడుకుంటున్నాయి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com



మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బుధవారం ఢిల్లీలోని విజయ్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము



మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బుధవారం ఢిల్లీలోని విజయ్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోదీ

# ఇజ్రాయెల్ తర్వాతి టార్గెట్ ఖమేనీ?

## నెతన్యాహు పరోక్ష హెచ్చరిక!



**జెరూసలెం, అక్టోబరు 2:** ఇజ్రాయెల్‌పై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణుల వర్షాన్ని కురిపించడంతో పశ్చిమాసియా నిప్పు కణికలా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో చెప్పలేని స్థితి నెలకొంది. ఈ దాడికి టెహ్రాన్ ఖచ్చితంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఇజ్రాయెల్ ప్రధాని స్వయంగా చేసిన హెచ్చరిక ఇప్పుడు సంచలనంగా మారింది. దీంతో టెల్‌అవీవ్ దేనిని టార్గెట్ చేస్తుందనే అంశం చర్చనీయాంశమైంది. ఇజ్రాయెల్ ముందున్న ఆప్షన్లలో అణుస్థావరాల ధ్వంసం ప్రధానమైంది. టెహ్రాన్‌కు పశ్చిమ దేశాలతో ఘర్షణకు ఇవే కేంద్రబిందువు. ఇప్పుడు ఇజ్రాయెల్‌పై ఇరాన్ నేరుగా క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఇప్పుడు దాని అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకోవడానికి టెల్ అవీవ్‌కు అవకాశం లభించినట్లయింది. ఇజ్రాయెల్ మాజీ ప్రధాని నెఫ్తలీ బెన్నెట్ ఇదే విషయాన్ని బలంగా చెబుతూ ఎక్స్‌లో పోస్టు చేయడం గమనార్హం. మిడిల్‌ఈస్ట్ ముఖచిత్రం మార్చేందుకు ఇదే అద్భుతమైన అవకాశం. సాధారణంగా ఇరాన్ వ్యూహాల్లో దిట్ట. కానీ. ఇప్పుడు భారీ తప్పుచేసింది. మనం ఇప్పుడు ఖచ్చితంగా ఆ దేశ అణుస్థావరాల, ప్రధాన విద్యుత్తు కేంద్రాలనుధ్వంసం చేయాలి. ఉగ్ర ఆక్టోపస్ శిరస్సును లక్ష్యంగా చేసుకోవాలి. ఇప్పటికే దాని సామ్రాజ్యం తాత్కాలికంగా నిర్వీర్యం అయింది. ఇప్పుడు శిరస్సు లక్ష్యం కావాలి అని రాసుకొచ్చారు.

మొస్సాద్ కార్యకలాపాలను అనుసరించి కొన్ని ఎక్స్ హ్యాండిల్స్ కూడా ఇరాన్‌లో భారీ విద్యుత్ కేంద్రాల వీడియోలను పోస్టుచేస్తున్నాయి. అమెరికా మాజీ డిఫెన్స్ సెక్రటరీ విలియమ్ కోహెన్ కూడా టెహ్రాన్ అణుస్థావరాలను ధ్వంసం చేయవచ్చని విశ్లేషించారు. డెమోక్రటిక్ పార్టీ ప్రతినిధి జారెడ్ మాస్కోవిట్జ్ కూడా న్యూక్లియర్ కేంద్రాలను ధ్వంసం చేయడమే సరైన పని అని అభిప్రాయపడినట్లు న్యూస్‌వీక్ పేర్కొంది. మరోవైపు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటనను పరిశీలిస్తే ఐడిఎఫ్ దళాల గురి ఇరాన్ టాప్ లీడర్ ఖమేనీపై ఉన్నట్లు తెలుస్తోంది. నిరంకుశ పాలనను అంతంచేస్తామంటూ మొన్న ఆయన వీడియో సందేశం విడుదల చేశారు. ఆమర్నాడే ఇరాన్ క్షిపణుల దాడిచేసింది. దీనికి స్పందగా నెతన్యాహు ఇరాన్ పాకులు మా ఆత్మరక్షణ శక్తిని, మా శత్రువులపై ప్రతిదాడి చేసే సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేశారు. సిన్వార్, డెయిఫ్ ఇలానే అర్థం చేసుకోలేదు. నస్రల్లా, షుక్ర్ కూడా అలాగే వ్యవహరించారు. ఇప్పుడు ఇరాన్ కూడా ఇలానే చేస్తోంది. వారు అర్థం చేసుకొంటారు. మాపై ఎవరు దాడి చేశారో వారిపై మేం దాడి చేస్తాం అని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఇప్పుడు ఇరాన్ నాయకత్వం ఇజ్రాయెల్ రాడార్లోకి వచ్చిందని బలమైన సంకేతాలు వెళ్లాయి.

## హెజ్‌బొల్లా చీఫ్ హత్యకు నిరసనగా
# కాశ్మీర్‌లో ప్రదర్శనలు



**శ్రీనగర్, అక్టోబరు 2:** జమ్ముకాశ్మీర్‌లోని బుడగాం జిల్లాలో హెజ్‌బొల్లా చీఫ్ హసన్‌నస్రల్లా హత్యకు నిరసనగా ప్రదర్శనలు జరిగాయి. మధ్యకాశ్మీర్ జిల్లాలోని బుడగామ్ పట్టణంలో మాగమ్ మార్కెట్‌ప్రాంతంలో ఈనిరసనలు జరిగినట్లు పోలీసులు తెలిపారు. నస్రల్లా మృతికి సంతాపంగా నాలుగోరోజు పాటించిన నిరసనకారులు పెద్ద ఎత్తున నిరసనప్రదర్శనలు చేపట్టారు. ఈ ఆందోళనకారణంగా కొన్ని మార్కెట్‌కేంద్రాలను కూడా మూసివేసారు. గత శనివారం నస్రల్లా హత్యకు గురికాగా ఆయన భౌతికకాయానికి అంత్యక్రియలు ఆమరుసటిరోజే నిర్వహించారు. హెజ్‌బొల్లాకు మద్దతుగా మహిళలు, పురుషులు, చిన్నారులు కూడా మెయిన్‌రోడ్లపై గుమికూడారు. నల్లజెండాలు ప్రదర్శించారు. నస్రల్లా హత్యను తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన నినాదాలుచేసారు. ఇజ్రాయెల్, అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలుచేసారు. వైమానిక దాడులు నిలిపివేయాలని డిమాండ్‌చేసారు. అయితే నిరసన ప్రదర్శనలు శాంతియుతంగానే ముగిసాయి. ఎలాంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు చర్యలు పటిష్టం చేసారు. బుడగామ్ పట్టణంలోని మాగమ్ మారెనకట్‌లోని షాపులన్నింటినీ మూసివేసారు. ప్రస్తుతం పరిస్థితులు ప్రశాంతంగానే ఉన్నట్లు తేలింది.

## ఇరాన్‌దాడి వేళ బంకర్‌లోకి నెతన్యాహు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2:** ఇరాన్ దాడి వేళ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు సంబంధించినదిగా చెబుతున్న ఓ వీడియో వైరల్‌గా మారింది. దీనిలో ఆయన వేగంగా ఓ గదిలోకి పరిగెడుతున్న దృశ్యాలున్నాయి. ఇరాన్ హైపర్‌సానిక్ క్షిపణి ఇజ్రాయెల్ గగనతలంలోకి ప్రవేశించడంతో ఆయన రక్షణకోసం బంకర్‌లోకి పరుగెడుతున్నారంటూ సోషల్ మీడియాలో ఇరాన్ మద్దతుదారులు చెబుతున్నారు. వాస్తవానికి ఈ వీడియోపై కొన్ని సంస్థలు ఫ్యాక్ట్ చెకింగ్ చేయగా మూడేళ్ల క్రితం వీడియోగా తేలింది. 2021లో ఇజ్రాయల్ పార్లమెంట్ భవన్‌లోని కారిడార్లలో ఆయన హడావుడిగా పరుగెడుతున్న దృశ్యమది. నాడు సమావేశంలో హాజరయ్యేందుకు ఆయన ఆ విధంగా వెళ్లినట్లు తెలుస్తోంది. ఇరాన్ 180 క్షిపణులను ఇజ్రాయెల్‌పై ప్రయోగించింది. ఈ యేడాది టెల్‌అవీవ్‌పై జరిపిన రెండోదాడి ఇది. చాలావరకు క్షిపణులను కూల్చివేయడంతో ప్రాణనష్టం తప్పింది. భారత్‌లోని ఇజ్రాయెల్ దౌత్య ప్రతినిధి గయ్ నిర్ మాట్లాడుతూ తాము టెహ్రాన్‌కు తగిన జవాబు ఇస్తామని వెల్లడించారు. ఒకవేళ ఇరాన్ పూర్తిస్థాయి యుద్ధం కోరుకుంటే అది దాని భారీ తప్పుగా మిగులుతుందని వ్యాఖ్యానించారు.

## రైల్వే ట్రాక్ పేల్చివేత..
### ఝార్ఖండ్‌లో దుండగుల దుశ్చర్య!

**పాట్నా, అక్టోబర్ 2:** రైలు ప్రమాదాలే లక్ష్యంగా ట్రాకులపై రాళ్లు, పేలుడు పదార్థాలు పెట్టిన ఘటనలు ఇటీవల కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఝార్ఖండ్‌లో కొందరు దుండగులు దుశ్చర్యకు పాల్పడ్డారు. బొగ్గు రవాణాకు వినియోగించే ట్రాక్‌లో కొంత భాగాన్ని పేల్చివేశారు. దీని వెనుక క్రిమినల్ ముఠాల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఇది భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో భాగం కాదని అధికారులు వెల్లడించారు. ఝార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్ జిల్లాలో బొగ్గు రవాణాకు వినియోగించే రైల్వే ట్రాక్‌లో కొంత భాగాన్ని పేల్చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో 470 సెంటిమీటర్ల మేర ట్రాకు పేలిపోయినట్లు తెలిపారు. గోడ్డాలోని లాల్‌మాటియా నుంచి పశ్చిమ బెంగాల్ ఫరక్కాలోని తన పవర్ స్టేషన్‌కు బొగ్గును రవాణా చేసేందుకు ఈ ట్రాక్‌ను నిర్వహిస్తున్నట్లు ఎన్టీపిసి వెల్లడించింది

## ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు వద్దు: కేంద్రం

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ భీకర దాడులు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం ఓ కీలక ప్రకటన చేసింది. ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. యుద్ధ ప్రాంతాల్లోని భద్రతా పరిస్థితులను మేము నిశితంగా పరిశీలిస్తున్నాం. భారత పౌరులు ఇరాన్‌కు అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలి. ప్రస్తుతం ఇరాన్‌లో నివసిస్తున్న వారు అప్రమత్తంగా ఉండాలి. అవసరమయితే టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరపాలి అని కేంద్రం పేర్కొంది.



## ఉక్నా మిలిటెంట్‌ను కాల్చివేసిన ఆగంతకులు

**ఇంపాల్, అక్టోబరు 2:** తనకుతానుగానే ఇంపాల్ పట్టణ మిలిటెంట్ కమాండర్‌గా ప్రకటించుకున్న వ్యక్తిని గుర్తుతెలీని దుండగులు కాల్చి చంపారు. యునైటెడ్ కుకీ నేషనల్ ఆర్మీ (ఉక్నా)కుచెందిన మిలిటెంట్‌గా భావిస్తున్న ఈ కమాండర్‌ను చుర్‌చాంద్‌పూర్‌జిల్లాలోని లీషాంగ్ గ్రామంలో కాల్చివేసినట్లు తేలింది. సీఖోహావ్ హోయ్‌కిప్‌గా మృతుడిని గుర్తించారు. చుర్‌చాంద్‌పూర్ జిల్లాలోని కాప్రాంగ్‌గ్రామానికి చెందినవాడుగా గుర్తించారు. పోలీసుల వివరాలప్రకారం జిల్లాలోని తోర్బంగ్ బంగ్లాకు 1.5 కిలోమీటర్ల దూరంలో ఈ ఘాతుకం జరిగింది. హోయ్‌కిప్ మృతదేహాన్ని చుర్‌చాంద్‌పూర్ మెడికల్‌కళాశాల మార్చురీకి తరలించారు. ఈసంఘటనకు సంబంధించి మరింత లోతుగా దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## వాంగ్‌చుక్ అరెస్టుతో హైవేపై ట్రాఫిక్ నిలిపివేత
### లే లో సోనమ్ మద్దతుదారుల నిరవధిక ఆందోళన



**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఢిల్లీపోలీసులు అదుపులోకి తీసుకోవడంతో సింఘు సరిహద్దువద్ద ఉద్రిక్తతలు చెలరేగాయి. ఆయన మద్దతుదారులు దేశ రాజధానివైపునకు తరలివస్తున్న క్రమంలోనే ఢిల్లీపోలీసులు వాంగ్‌చుక్‌ను అదుపులోకి తీసుకోవడంలో లడక్ వాసులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. దీనితో ఒకటోనంబరు జాతీయ రహదారిపై ఆరుకిలోమీటర్ల పొడవునా అడ్డంకులు ఏర్పాటుచేసి ట్రాఫిక్‌కు తీవ్ర విఘాతం కలిగించారు. సుమారు రెండు డజన్లకుపైగా నిరసనకారులు కర్రలు, తారుడబ్బాలను రోడ్లపై వేసారు. స్థానిక పర్యావరణపరిరక్షణకోసం కృషిచేస్తున్న వాంగ్‌చుక్‌ను అరెస్టుచేయడంపై వారు ఒక్కసారిగా భగ్గుమన్నారు. ఫియాంగ్ పట్టణంనుంచే ఆరుకిలోమీటర్ల పొడవునా రోడ్లపై అడ్డంకులు ఏర్పాటుచేసి ట్రాఫిక్‌ను నిలిపివేసారు. దీనివల్ల పర్యాటకులకు తీవ్ర అంతరాయం కలిగింది. విదేశీ పర్యాటకులు కూడా భయాందోళనలకులోనయ్యారు. సుమారు వందకుపైగా కార్లు, 50కిపైగా ట్రక్కులు ఈ అంతరాయంలో నిలిచిపోయాయి. ఆందోళనకారులు ఎవ్వరినీ వెళ్లనీయడంలేదని దీనివల్ల తాము ఇక్కడే నిలిచిపోయామని మూడొందల మందికిపైగా పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేసారు. 30మందివరకూ ఉన్న విదేశీ పర్యాటకులు ఫియాంగ్‌లోని బౌద్ధకేంద్రాన్ని సందర్శించేందుకు వచ్చారు. ట్రాఫిక్ నిలిచిపోవడంతో 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న లేహ్‌పట్టణానికి వెళ్లాలని భావించారు. కార్లలోనే తమ బ్యాగేజిని భద్రంచేసుకుని వారు కాలినడకన బయలుదేరారు. ప్రస్తుతం ఇక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా ఉందని విదేశీ పర్యాటకుల గైడ్ గిల్‌హ్యాండ్ చెప్పాడు. కేవలం మిలిటరీ వాహనాలను మినహాయించి మరెఇతర వాహనాన్ని కూడా వెళ్లనీయడంలేదని ఆతడుచెప్పాడు. వాంగ్‌చుక్‌తో పాటు వందమందికిపైగా మద్దతుదారులు రాజధానికి ర్యాలీగా బయలు దేరారు. రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో లడక్‌ను చేర్చాలని దీనివల్ల కొన్ని గిరిజన ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తి కలుగుతుందని, తమ వనరులను పరిరక్షించుకోగలగుతుతామని వాదిస్తున్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో తనతోపాటు 150 మంది మద్దతుదారులను కూడా అదుపులోకి తీసుకున్నారని, వెయ్యిమందికిపైగా పోలీసులు తమను బలవంతంగా అదుపులోకి తీసుకున్నారని, వారిలో అందరూ వృద్ధులున్నారని, 80ఏళ్లు దాటిన మహిళలుకూడా ఉన్నారని, మరికొందరు మాజీ సైనికులు కూడా ఉన్నారన్నారు. బాపూ ఘాట్‌కు శాంతియుతంగా ర్యాలీకి వెళ్లాలనే వచ్చామని, అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇదేనా మన దుస్థితి అంటూ వ్యాఖ్యలు పోస్టు చేసారు. కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ కూడా వాంగ్‌చుక్‌నుఅదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. లడక్ భవిష్యత్తుకోసం కృషిచేస్తున్న పౌరులపై ఈ చక్ర వ్యూహం ఎందుకు మీ అహంకారానికి ఇదే నిదర్శనమని అన్నారు.

## ప్రశాంత్ కిశోర్ రాజకీయ పార్టీ
# 'జన్‌సురాజ్' ఆవిర్భావం



**పాట్నా, అక్టోబరు 2:** మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ ఎన్నికలరాజకీయాల్లోకిన ప్రవేశించారు. ఆయన పార్టీ జన్‌సురాజ్‌గ్రూప్‌ను రాజకీయ పార్టీగా ప్రారంభించారు. రానున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లోను తమ పార్టీ పోటీచేస్తుందని ప్రకటించారు. ఎన్నికల సరళిని మొత్తంమార్చేసే లక్ష్యంతోనే తాను ఎన్నికల రాజకీయాల్లోకి వస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కుల ఎన్నికల రాజకీయాలను నిర్మూలించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన చెప్పారు. గడచిన రెండేళ్లుగా ఆయన రాజకీయ పార్టీ ప్రారంభించే లక్ష్యంగా కసరత్తులుచేస్తూ వస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గడచిన రెండేళ్లుగా ఆయన పర్యటించారు.

అంతకుముందే ఈ ఏడాదిలోనే ప్రశాంత్‌కిశోర్ తాను రాజకీయ పార్టీని ప్రారంభించేందుకు సిద్ధమేనని వెల్లడించారు. తన జన్‌సురాజ్‌పార్టీని ప్రజలకు ప్రత్యామ్నాయ అస్త్రంగా మార్చాలన్న లక్ష్యంతోనే రాజకీయ పార్టీని ప్రకటించినట్లు చెప్పారు. గడచిన 25 నుంచి 30 ఏళ్లలో బీహార్ ప్రజలు ఆర్జేడి లేదా బిజెపికి ఓట్లువేస్తున్నారని, ఈ ప్రత్యామ్నాయం లేని విధానానికి తమ పార్టీ ముగింపు చెపుతుందని అన్నారు. ప్రత్యామ్నాయంగా వచ్చే తమ పార్టీ ఎలాంంటి వంశపారంపర్య పార్టీలకు చెందినది కాదని, బీహార్‌ప్రజల ఆకాంక్షలమేరకే ఆవిర్భవించిన పార్టీ అని ప్రశాంత్‌కిశోర్ వెల్లడించారు.

## 'జాట్' ఓటుబ్యాంకుపైనే ప్రధాన పార్టీల ఫోకస్!



**చండీఘర్, అక్టోబరు 2 :** హర్యానాలోని 90 అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికల పుణ్యమా అని జాట్ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలన్నీ తాపత్రయపడుతున్నాయి. చిన్న రాష్ట్రంలో జాట్ సామాజికవర్గం అన్ని పార్టీలను ప్రభావితం చేస్తుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. 1966లో పంజాబ్‌నుంచి వేరుపడి ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించినప్పటినుంచి కూడా జాట్ ఓటర్లు హర్యానాలో కీలకపాత్ర పోషిస్తున్నారు. అయితే ఒబిసిలకంటే కొంతమేర తక్కువే ఉన్న ఈ సామాజికవర్గం జనతా హయాంలో మాజీ డిప్యూటిప్రధాని దేవీలాల్ హయాంనుంచి ప్రాధాన్యం పెంచుకోగలిగింది. చౌతాలాలకు ఇప్పటికీ హర్యానాలో పట్టున్న రాజకీయ కుటుంబంగా పేరుంది. ఎన్నికల ఫలితాలు వెల్లడిలో జాట్ వర్గం ఓట్లు కీలకంగా మారతాయి. ఒబిసిలు, ఎస్సీ ఓట్లకంటే ఇపుడు ప్రత్యక్ష ఎన్నికల్లో వీరి ప్రాబల్యం ఎక్కువ కనిపిస్తోంది. ఇపుడు బిజెపి ప్రతిపక్షంలోని కాంగ్రెస్ ఇతర పార్టీలకు అన్నింటికీ జాట్ ఓట్లే కీలకం అయ్యాయి. ఈ ఎన్నికల్లో జాటవర్గం, జాట్ వ్యతిరేకవర్గంగా విడిపోయి పనిచేస్తున్నాయి. కులం మతం ప్రాంతాలకు అతీతంగా అగ్నిపథ్ స్కీమ్, పాత పింఛన్‌వ్యవస్థ పునరుద్ధరణ, నిరుద్యోగం ప్రభుత్వ ఉద్యోగాలు, వృద్ధాప్య పింఛన్లు, నెలవారీ మహిళలకు ఆర్థికసాయం, శాంతిభద్రతల పర్యవేక్షణ వంటివి ఇపుడు ఈ వర్గాల్లో కీలకంగా పనిచేస్తున్నాయి. రైతులు జాతీయ స్థాయిలోనిర్వహించిన నిరవధిక ఆందోళనలో హర్యానా రైతులు కూడా కీలకపాత్రపోషించారు. అందువల్లనే ఇపుడు పదేళ్ల పాలనలో బిజెపికి ప్రభుత్వ వ్యతిరేకత సవాల్‌గా మారుతోంది.

రైతు చట్టాలను ఉపసంహరించుకున్నప్పటికీ ఆనిరసన సెగలు మాత్రం బిజెపిని వెంటాడుతూనే ఉన్నాయి. మాజీ హోంమంత్రి అంబాలా కంటోన్మెంట్ అభ్యర్థి అనిల్‌విజ్, నారాయణ్‌ఘర్ అభ్యర్థి పవన్ సైనీ, మల్లానా అభ్యర్థి సంతోష్ శార్వాన్, నర్వాణా అభ్యర్థి క్రిషన్‌బేడీ, తోహానా అభ్యర్థి దేవేందర్ బబ్లి, ఉక్లానా అభ్యర్థి అనూక్‌ధనక్‌లకు రైతులనుంచి ఎన్నికల ప్రచారంలో తీవ్ర నిరసన కూడా ఎదురయింది. అలాగే రెజ్లర్ల నిరసన కూడా బిజెపికి సమస్యలు తెచ్చిపెడుతోంది. వినేష్ ఫొగట్; సాక్షి మాలిక్, భజరంగ్ పూనియాలు రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై నిరవధిక నిరసన తెలిపిన సంగతి తెలిసిందే. మరోపక్క ఈ చిన్న రాష్ట్రంనుంచి ఆర్మీలోకి అనేక మంది వెళుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన అగ్నివీర్ పథకం వీరికి గండంగా మారింది. ఇది కేవలం తాత్కాలిక పథకంగానే వారు భావిస్తున్నారు. పారామిలిటరీ, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యతలుంటాయని ప్రభుత్వం వారికి నచ్చచెపుతూ వస్తోంది. ఇక బ్రాహ్మణ, ఎస్సీ ఓబిసి కూటమి, నాన్‌జాట్ ఓటుబ్యాంకు ఇపుడు ఎన్నికల్లో నిర్ణయాత్మక ఓటర్లుగా నిలిచారు. బిజెపి ఇపుడు జిటిరోడ్ బెల్ట్, దక్షణ హర్యానాపై ఫోకస్ పెంచింది. లోక్‌సభ ఎన్నికల్లో ఈప్రాంతంలో అంతగా రాణించలేదు. జెజెపి, ఎఎస్పీ, ఐఎన్‌ఎల్డీ, బిఎస్‌పిలకు ఈప్రాంతం కీలకంగా ఉంది. గురుగ్రామ్, ఫరీదాబాద్; భివాని మహేంద్రఘర్ నియోజక వర్గాల్లో మొత్తం 27 స్థానాలున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఈమూడు సెగ్మెంట్లలోను బిజెపి గెలిచింది. ఇపుడుఒబిసి ఓట్లను సమీకరించుకోవడంలో బిజెపి తలమునకలవుతోంది. ఇందుకోసమే ఒబిసి నేత నాయబ్‌సింగ్‌సైనీని ముఖ్యమంత్రిని చేసింది. ఒబిసి కులాలపరంగా మద్దతు సాధించవచ్చన్న భావనతో ఉంది. మరోపక్క బిజెపి, కాంగ్రెస్‌లకు తిరుగుబాటు అభ్యర్థుల బెడద కూడా ఎక్కువగా ఉంది. సుమారు 20 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెబెల్స్ బెడద కనిపిస్తోంది.


## రేపటి నుంచి ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 2 ప్రభాతవార్త:** అక్టోబర్ 4 నుంచి ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ షార్, శ్రీహరికోట, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలోని ప్రధాన కేంద్రాలలో ఒకటైన 'స్పేస్ పోర్ట్ ఆఫ్ ఇండియా' సాంప్రదాయకంగా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను విస్తృత ప్రజానీక కార్యక్రమాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

1999లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ప్రతి ఏటా అక్టోబర్ 4 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించాలని నిర్దేశించి 1957లో అక్టోబర్ 4న మానవుడు మొట్టమొదట తయారు చేసిన స్పుత్నిక్ అనే ఉపగ్రహాన్ని ప్రయోగించిన రోజు సందర్భంగా మరియు అక్టోబర్ 10వ తేదీ 1967లో ప్రపంచ దేశాలన్నీ అంతరిక్షాన్ని అన్వేషణకు శాంతియువమైన ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని ఒక ఒప్పందాన్ని నిర్ణయించిన రోజును ఉద్దేశిస్తూ ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిశా వంటి మూడు రాష్ట్రాలలో విస్తరించి ఉన్న ఏడు ఎంపిక చేసిన వేదికలలో అంతరిక్ష వారోత్సవాలు నిర్వహించనున్నారు. శ్రీహరికోటలో అక్టోబర్ 4న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అన్ని వేదికల వద్ద ప్రజల కోసం అంతరిక్ష ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు.

వేడుకల్లో భాగంగా అన్ని వేదికల వద్ద విద్యార్థులకు రాత క్విజ్, డ్రాయింగ్, ఎలక్యుషన్ పోటీలు నిర్వహిస్తు న్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ప్రమే యంతో ఎగ్జిబిషన్లు, వివిధ పోటీలు, వాక్ ఫర్ స్పేస్ వీక్ వంటి కార్యక్రమాలు అక్టోబర్ 4 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 4న శ్రీహరికోటలోని ఎంఆర్ కురుప్పు ఆడి టోరియంలో అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభ మవుతాయి. నెల్లూరులోని నారాయణ ఇంజనీ రింగ్ కాలేజిలో 7, 9 తేదీలలో, తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజిలలో 5, 7 తేదీలలో, భీమవరంలోని విష్ణు స్కూల్లో 6, 7 తేదీలలో, నరసారావుపేటలోని నరసారావుపేట ఇంజనీరింగ్ కాలేజిలో 7, 9 తేదీలలో, కడపలోని కెఎస్‌ఆర్‌ఎం ఇంజనీరింగ్ కాలేజిలో 7, 9 తేదీలలో, దండిగల్‌లోని గాంధీగ్రం రూరల్ ఇన్‌స్టిట్యూట్‌లో 8, 9 తేదీలలో, ధర్మపురిలోని పచముత్తు వుమన్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజిలో 7, 9 తేదీలలో, బర్‌గార్‌లోని వికాష్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్‌లో 4, 6 తేదీలలో ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయా వేదికలపై జరిగే ప్రదానోత్సవ కార్యక్రమంలో బహుమతులు అందజేస్తారు.

## వరదనీటిలో దించేసిన ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్
### పైలట్ ముందస్తు అంచనాలపై అధికారుల ప్రశంసలు



**పాట్నా, అక్టోబరు 2:** బీహార్‌లోని వరదపీడిత ప్రాంతాలకు వరదసాయం పాకెట్లు సరఫరా చేస్తున్న వాయుసేన హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండ్ కావాల్సి వచ్చింది. అతిపెద్దప్రమాదం నుంచి చాకచక్యంగా పైలట్లు తప్పించారని ఈ సందర్భంగా వైమానికరంగ నిపుణులు పేర్కొంటున్నారు. పైలట్ ముందస్తుగానే ప్రమాదాన్ని ఊహించి నీళ్లలోకి హెలికాప్టర్‌ను దించేయడంతో అతిపెద్దప్రమాదం తప్పిందని అధికారులు ప్రశంసించారు. కాగా హెలికాప్టర్‌లో ఉన్న నలుగురు వాయుసేన సిబ్బంది సురక్షితంగా బయటకు వచ్చేసారు.

దర్భంగా ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచి బయలు దేరిన ఈ హెలికాప్టర్ ముజఫరాపూర్ సమీపంలోని నయాగాంవ్ వద్దనీళ్లలో విధిగా దిగిపోవాల్సి వచ్చింది. వరదనీటిలో హెలికాప్టర్ వెనుక సగభాగం నీటిలోనే నిండిపోయింది. ఉపద్రవ కట్టడి సంస్థ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రత్యాయఅమృత్ మాట్లా డుతూ పైలట్ వివేకం వల్లనే అతిపెద్ద ప్రమాదం నుంచి బయట పడినట్లు చెప్పారు. ఇంజన్‌లో సాంకేతికలోపం తలెత్తినట్లు గుర్తించిన పైలట్ ముందస్తుగానే రక్షణ చర్యలుప్రారంభించి కనిపిస్తున్న వరదనీటిలోకి దించేసాడు. మొత్తం నలుగురినీ సమీప ఆసుపత్రికి తరలించారు.

# పారా క్రీడల అభివృద్ధికి కృషిచేస్తాం

## - పారా ఒలింపిక్స్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన షేక్ అర్షద్‌కు అభినందన



**మంగళగిరి,అక్టోబర్ 2,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పారా క్రీడల అభివృద్ధికి కృషిచేస్తామని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఉండవల్లిలోని నివాసంలో ఎమ్ఎఫ్ ఫౌండర్ ఆదిత్య మెహతా నేతృత్వంలో పారా క్రీడాకారులు మంత్రి లోకేష్‌ను కలిశారు.

ఇటీవల ప్యారిస్‌లో నిర్వహించిన పారాలింపిక్ స్‌లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచిన షేక్ అర ్షద్‌ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.

రాష్ట్రంలో పారా క్రీడల అభివృద్ధికి మద్దతుగా నిలుస్తామన్నారు.

# మాజీ ఎంపి నందిగం సురేష్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో ముగిసిన వాదనలు

**విజయవాడ,సెప్టెంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:**టీడీపి కేంద్ర కార్యాలయంపై దాడ ఇకేసులో అరెస్ట్ అయ్యి జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న బాపట్ల మాజీ ఎంపీ, వైసీపీ నేత నందిగం సురేష్,మరో నిందితుడు అవుతు శ్రీనివాసరుడ్డి బెయిల్ పిటీషన్లపై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. పోలీసుల తరపున సీనియర్ న్యాయవాది సిథ్ధార్థ లూథ్రా,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ వాదనలు వినిపించారు. దర్యాప్తు కీలక దశలో ఉన్న ఈ సమయంలో బెయిల్ ఇస్తే ప్రతికూల ప్రభావం చూపుతుదని,దాడి ఘటనలో సురేష్ పాత్ర ఉందని, ఘటన జరిగినపుపడు అక్కడే ఉన్నారని ప్రత్యక్ష సాక్షులు,సహ నిందితులు వాంగ్మూలం ఇచ్చారని తెలిపారు. సురేష్ సెల్‌ఫోన్‌ను అప్పగించాలని పోలీసులు కోరినా ఇవ్వలేదని చెప్పారు.సురేష్‌కు నేరచరిత్ర ఉందని, మేజిస్ట్రేట్ కోర్టులో పీటీ వారెంట్ పెండింగ్‌లో ఉందని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. వారి బెయిల్ పిటీషన్‌ను కొట్టివేయాలని కోరారు. పిటీషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు సిథ్ధార్థ దవే,పొన్నవోలు సుధాకర్‌రెడ్డి,పి.వీరారెడ్డి వాదనలు వినిపించారు. రాజకీయ ప్రతీకారంతో పిటీషనర్లపై కేసు పెట్టారని, ఇప్పటికే పోలీసు కస్టడీలో వారిపై విచారణ ముగిసిందన్నారు. ఇంకా జైలులో ఉండాల్సి న అవసరం లేదని, బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో ఈ నెల 4న తీర్పు వెల్లడించనున్నట్లు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కె కృపాసాగర్ తెలిపారు.

# గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి మూడు రోజుల ఎసిబి కస్టడీకి కోర్టు అనుమతి

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డిని కస్టడీకి ఇవ్వాలన్న పిటిషన్‌పై మంగళవారం ఏసీబీ కోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో వెంకటరెడ్డిని మూడు రోజుల పాటు ఏసీబీ అధికారుల కస్టడీకి కోర్టు అనుమతి నిచ్చింది. ఈ మేరకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. గనుల శాఖలో జరిగిన అవినీతి, అక్రమాలపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు సెప్టెంబరు 26న హైదరాబాద్‌లో ఆయనను అరెస్టు చేశారు. అనంతరం ఆయనను విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపర్యగా న్యాయమూర్తి ఆయనకు రెండు వారాలు పాటు రిమాండ్ విధించారు.

కాగా, వెంకటరెడ్డిని ఏడు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఏసీబీ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ఏసీబీ కోర్టు న్యాయమూర్తి బుధవారం నుండి మూడు రోజుల పాటు ఏసీబీ కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు అనుమతి నిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# సుప్రీంకోర్టు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ!

## -లడ్డూలకు కల్తీనెయ్యి ఘటనపై నేడు ఏం జరుగుతుందో..
## -'సిట్' కొనసాగించి దర్యాప్తు ముందుకు కదిలిస్తారా?

**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ దేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూల తయారీలో జంతువుల కొవ్వునూనెతో కల్తీనెయ్యి వాడారనే వివాదంపై విచారణ చేయాలా!అవసరం లేదా!?అనే అంశంపై సుప్రీంకోర్టు ధర్మాసనం గురువారం(నేడు) వెలువడించనున్న తీర్పు పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ కల్తీనెయ్యికేసులో సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం వెలువడిస్తుందోనని అటు శ్రీవారి భక్తులు ఇటు టిటిడి ఉద్యోగుల్లో ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే ఈ కల్తీనెయ్యిఘటన అంశంపై లోతుగా అధ్యయనం చేసి, విచారణ చేయాలని 9మంది పోలీసు అధికారులతో సిట్ బృందం ఏర్పాటైంది. ఈ బృందం గత శనివారం నుండి సోమవారం వరకు వరుసగా మూడురోజులు దర్యాప్తును వేగవంతంచేసింది. "సిట్"లోని గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి,సభ్యులుగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాధజెట్టీ, కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధనరాజు, తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు జి.సీతారామారావు, జె.శివనారాయణస్వామి, టి.సూర్యనారాయణ, అన్నమయ్యజిల్లా ఎస్‌బి సిఐ సత్యనారాయణ, ఎన్టీఆర్‌జిల్లా సిఐ కె.ఉమామహేశ్వర్, చిత్తూరు జిల్లా కల్లూరు సిఐ ఎం.సూర్యనారాయణ మూడు బృందాలుగా విడిపోయి విచారణ సాగించారు. సోమవారం ఈ అంశంపై సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలతో సిట్ విచారణకు తాత్కాలిక బ్రేక్ పడింది. ఇప్పుడు ఇదే అంశంపై గురువారం సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం వెలువడించ నుంది!కల్తీనెయ్యిఘటనపై దర్యాప్తుకు ముందుకు వెళ్ళమనే ఆదేశిస్తుందా,లేక కల్తీఘటనపై



ఆధారాలు సమర్పించి ఆ తరువాత బాధ్యులైన వారిని గుర్తించాలని తీర్పునిస్తుందా అనేది స్పష్టం కానుంది. ఇప్పటికే కల్తీనెయ్యి అంశంలో జంతువుల కొవ్వునూనె వాడారని, ఇతర ఆహారపదార్థాలతో తీసిన నూనె కలిపారనే ప్రధాన ఆరోపణలు. ఈ కేసు విచారణలో బిగ్‌ట్విస్ట్ నెలకొంది. కల్తీనెయ్యి సరఫరాలో కీలక సూత్ర,పాత్ర ధారులు ఎవరో తేల్చేపనిలో నిమగ్నమైన సిట్‌కు మంగళవారం ఉదయానికి బ్రేక్ పడింది. నేడు సుప్రీంకోర్టు ధర్మాసనం ఇవ్వనున్న తీర్పు ఆధారంగా కల్తీనెయ్యి ఘటనపై ఇప్పటికే రంగంలోకి దిగి విచారణ చేపట్టిన "సిట్" బృందం కొనసాగించాలా?వారితోనే దర్యాప్తు చేయాలా?స్వయంప్రతిపత్తసంస్థ(సిబిఐగానీ, సిట్టింగ్ జడ్జితో)తో విచారణ చేయించనుందా అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఇప్పటికే కల్తీనెయ్యి ఘటనపై తిరుపతి,తిరుమలలో టిటిడికి సంబంధించి నెయ్యి కొనుగోళ్లకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న పాలడైరీ యజమానులు, కాంట్రాక్టర్లు, పాలడైరీల సామర్థ్యం, నెయ్యిట్యాంకర్లు సరఫరా, టిటిడి మార్కెటింగ్ గిడ్డంగులు తనిఖీ తదితర అంశాలపై దృష్టి సారించి వివరాలు సేకరించారు. ఇప్పుడు తిరుమలలో దేవుని లడ్డూల తయారీలో నాణ్యతతో నెయ్యి వినియోగిస్తుండటంతో 3.50లక్షల లడ్డూలు రుచిగా, నాణ్యతగా ఉన్నాయని లక్షలాదిమంది శ్రీవారి భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో కల్తీనెయ్యి కారణంగానే లడ్డూల నాణ్యత లేదని, రుచి తగ్గిందనే భక్తులు ఆరోపణలు,ఫిర్యాదులు లెక్కకు మించి లేకపోలేదు. ఈ దశలో సుప్రీంకోర్టు ధర్మాసనం చేసే ప్రకటనపై కేసు ముందుకు కదలనుంది.

# బావ కళ్లలో ఆనందం చూడడం కాదమ్మా.. పురందేశ్వరీ.. భక్తుల కళ్లలో ఆనందం చూసేలా పనిచేయాలి : రోజా

**నగరి, అక్టోబరు 2 ప్రభాతవార్త:** బావ కళ్ళలో ఆనందం చూడడం కాదమ్మ పురంధేశ్వరి భక్తుల కళ్ళలో ఆనందం చూసేలా పని చేయాలని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మంత్రి రోజా అన్నారు. కోర్టు తీర్పు నేపథ్యంలో పురంధేశ్వరి చేసిన వ్యాఖ్లపై ఆమె బుధవారం మీడియాతో ఈ మేరకు స్పందించారు. ఆమె మాటలు వింటుంటే బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, టీడీపీ అధ్యక్షురాలు అర్థం కావడం లేదన్నారు. కూటమి ప్రభుత్వానికి చెందిన లాయరు కోర్టులో అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకపోవడంతోనే కోర్టు ఆధారాలు లేకుండా పవిత్రమైన తిరుమల లడ్డులప్రతిష్ట దిగజార్చేలా బహిరంగ ప్రకటనలు ఎలా చేస్తారని సీఎంను ప్రశ్నించడం జరిగిందన్నారు. ప్రెస్ మీట్లు పెట్టి పదే పదే లడ్డుల గురించి మాట్లాడిన చంద్రబాబు, లోకేష్, పవన్‌కల్యాణ్ ఎందుకు కోర్టులో మాట్లాడలేదన్నారు. తప్పు చేసిన బావను వెనకేసుకు వచ్చే ఆవిడకు 140 కోట్ల హిందువుల మనోభావాలు దెబ్బతీసిన చంద్రబాబు ప్రకటనలో నిజనిజాలు ఎంతుందో బీజేపీ పెద్దల సహకారంతో కనిపెట్టాల్సి న బాధ్యత లేదా అని



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రోజా

ప్రశ్నించారు. తప్పు చేసిన వారిని గుర్తించి వారిని శిక్షించాలని తిరుపతికి చెందిన అమ్మాయిగా కోరుతున్నానన్నారు. సినిమా షూటింగ్‌లా రోజుకో వేషం వేసుకుని హిందూ మనోభావాలు పవన్ కల్యాణ్ దెబ్బతీస్తున్నారన్నారు. ఏ రోజు హిందువుల గురించి మాట్లాడని ఆయన నేడు చంద్రబాబు డ్రామాలో మీరు పాలు పంచుకుంటూ ఇలా ప్రవర్తిస్తున్నారన్న సందేహం వ్యక్తమవుతుందన్నారు. తప్పు చేశారు కాబట్టే దేవుడు ప్రాయశ్చిత దీక్ష ఆయనచేత చేయిస్తున్నాడన్నారు. ఆయన ఎన్నికల ముందు మాట్లాడిన మాటలకు ఇప్పటి మాటలకు పొంతన లేదన్నారు. భిన్నమైన ప్రకటనలు చేసిన టీటీడీ ఈవోను కూడా విధుల నుంచి తప్పించి విచారించాలన్నారు. అలాగే నెయ్యి కొనుగోలు కమిటీలో ఉన్న వారికి కూడా నోటీసులు ఇచ్చి విచారించాలన్నారు. ఇంత జరుగుతుంటే విజిలెన్స్ అధికారులు ఏం చేస్తున్నారని వారిని కూడా విచారించాలన్నారు. నేడు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ప్రతిపక్షంలో లేరని అధికారంలో ఉన్నారని ఆధారాలు ఆరా తీసి విచారించాల్సింది పోయి ప్రెస్ మీట్లు పెట్టి జగనన్నను అభాసుపాలు చేయాలని వారు చేసిన ప్రయత్నం రివర్స్ ఫైర్ అయిందన్నారు. ఇకనైనా ఆ గ్రామాలు ఆపి సీబీఐ విచారణకు మేము సిద్ధం అని చంద్రబాబు, పవన్‌కల్యాణ్, పురంధేశ్వరి చెప్పాల్సి న అవసరం ఉందన్నారు.

# జోగి రమేష్ బంధువులమంటూ జెసిబిని గుంజుకున్నారు

## - మంత్రి నారా లోకేష్ 39వ రోజు ప్రజాదర్బార్‌లో ప్రజల విన్నపాలు

**మంగళగిరి,అక్టోబర్ 2,ప్రభాతవార్త :** ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ అండగా ఉంటుందని,ఎవరూ అధైర్యపడోద్దని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్‌కు తరలి వచ్చిన ప్రజలకు భరోసా ఇచ్చారు.ఉండవల్లిలోని నివాసంలోమంత్రి నారా లోకేష్ 39వ ప్రజాదర్బార్ కు తరలివచ్చారు.ఆయా విజ్ఞప్తులను పరిశీలించిన మంత్రి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.



--చేనేత కార్మికుడినైన తాను మగ్గంనేస్తూ జీవనం సాగిస్తున్నానని,అయితే ఇటీవల సంభవించిన వరదలకు మగ్గం దెబ్బతిని నష్టపోయానని మంగళగిరి రత్నాల చెరువుకు చెందిన ఎం.వీరాంజనేయులు మంత్రి లోకేష్‌ను కలసి ఆవేదన వ్యక్తంచేశారు.మగ్గం కోల్పోయిన కార్మికులకు ప్రభుత్వం రూ.25వేలు అందించిందని,అయితే తనది స్టాండ్ మగ్గం కావడంతో పరిహారం అందలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.విచారించి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

--ఉద్యోగం పేరుతో లక్ష వసూలు చేసి మోసం చేసిన కురగంటి జాన్‌పై తగిన చర్యలు తీసుకోవాలని తాడేపల్లికి చెందిన జ్యోతుల మహేష్‌బాబు ఫిర్యాదు చేశారు.నగదు తిరిగి చెల్లించకపోగా భౌతిక దాడులకు పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. --జోగి రమేష్ బంధువుల మంటూ జేసిబిని లాక్కున్నారు.

మాజీమంత్రి జోగి రమేష్ పేరు చెప్పి అద్దెప్రాతిపదికన తాను ఇచ్చిన జేసిబిని వైసీపీ నేతలు బలవంతంగా స్వాధీనం చేసుకోవడంతో పాటు అద్దె కూడా ఎగ్గొట్టారని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం మండలం,కొండపల్లికి చెందిన తలారి రంగారావు మంత్రి నారా లోకేష్‌ను కలసి ఫిర్యాదు చేశారు.వైసీపీ పాలనలో టాటా హిటాచీ ఎక్స్‌కవేటర్‌ను అప్పటి జి.కొండూరు వైసీపీ ఎంపిపి వేములకొండ తిరుపతిరావు,ఎంపిటీసి వేములకొండ సాంబశివరావుకు అద్దెకు ఇచ్చాను.కొంతకాలం బాగానే అద్దె చెల్లించిన సదరు వ్యక్తులు,..అనంతరం అప్పటి మంత్రి జోగి రమేష్ బందువులమంటూ బెదిరించడంతోపాటు కులంపేరుతో దూషించి ఎక్ స్కవేటర్ ను మా నుంచి బలవంతంగా గుంజుకున్నారు.వీరి దురాగతాలు భరించలేక ప్రాణభయంతో ఇల్లు వదిలి పారిపోయాం,

# మహాత్ముడు మన గాంధీజీ

## - మంత్రి పార్థసారధి

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:**:సత్యమే ఆయుధంగా భారత దేశాన్ని దాస్యశృంఖలాలు నుండి విడిపించిన మహాత్మాగాంధీ తరతరాలకు ఆదర్శనీయం రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి అన్నారు. గ్రామ స్వరాజ్యంతో బంగారు భారతావనికి ఆయన వేసిన బాటలో అందరం పయనిద్దాం . దేశ ప్రగతికి స్వర్ణాంధ్ర సాధనకు ప్రతిన పూనుదాం. విశాల భారతదేశానికి విలువలతో కూడిన పునాదులు వేసిన ఆ మహనీయునికి ఇవే మా నివాళులని . రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి. అన్నారు.

# పెనుకొండలో ఉషాశ్రీ చరణ్‌కు ఎదురుగాలి

## - వైఎస్సార్సీ కుమ్ములాటలు - మాలగుండ్ల శంకర్‌నారాయణ, ఉషాశ్రీ చరణ్ మధ్య కోల్డ్ వార్
## - పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవి కోసం తీవ్ర పోటీ - రెండు వర్గాలైన కార్యకర్తలు

**అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు సొంత పార్టీలో ఎదురుగాలి వీస్తోంది. పార్టీ కార్యకర్తలే రెండు వర్గాలు అయిపోయాయి. మాజీ మంత్రులు ఉషాశ్రీ చరణ్, మాలగుండ్ల శంకర్‌నారాయణ మధ్య అనుకున్న అంతర్గత విబేధాలే. మాజీ మంత్రి శంకర్‌నారాయణ, పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవి వైసీపీ తరపున ఆశిస్తున్నారు. ఇందులో భాగంగా మండల స్థాయిలో తన వర్గీయులతో సమావేశాలు పెట్టి మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు వ్యతిరేకంగా మాలగుండ్ల పావులు కదుపుతున్నట్లు తెలియవచ్చింది. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఇతర పార్టీ పెద్దల వద్దకు వెళ్లి నియోకవర్గ ఇన్‌చార్జ్ పదవి శంకర్‌నారాయణకే ఇవ్వాలని పార్టీ కార్యకర్తల ద్వారా ఒత్తిడి తెప్పించాలని యత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా సోమందేపల్లి, గోరంట్ల తదితర మండలాల్లో శంకర్‌నారాయణ వర్గీయులు రహస్యంగా సమావేశం నిర్వహించినట్లు తెలియవచ్చింది. ఈ విషయంలో మాజీ మంత్రి ఉషాశ్రీ కూడా తనదైన శైలిలో ముందుకెళ్తున్నారు. అసమతి కార్యక్రమాలకు తెరలేపుతున్న వారిలో మండలానికి ఒకరిని అయినా పార్టీ రాష్ట్ర నాయకత్వం ద్వారా సస్పెండ్ చేయాలని ఉసాశ్రీ చరణ్ యోచిస్తున్నట్లు తెలియ వచ్చింది. ఇదే సమయంలో ఒకవైపు శంకర్‌నారాయణ, మరోవైపు ఉషాశ్రీచరణ్‌లు నియోజకవర్గంలో పట్టు పోకుండా ఉండేందుకు అవకాశం దొరికినప్పుడల్లా మండలంలో పర్యటిస్తూ కార్యకర్తలను పరామర్శిస్తున్నట్లు తెలియవచ్చింది. గత ఎన్నికల్లో పెనుకొండ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా ఉషాశ్రీచరణ్ దాదాపు 34వేల పైచిలుకు ఓట్లతో ప్రస్తుత రాష్ట్ర మంత్రి సవిత చేతిలో దారుణంగా ఓడిపోయింది. రాష్ట్రంలో మైనార్టీ స్థానాల్లో వైసీపీ ఓడిపోయింది. ఇక్కడ కూడా ఓడిపోయాం అని భావించినా ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకునే స్థితిలో వైసీపీ నేతలు ఉన్నట్లు లేదు. అందుకు పెనుకొండ నియోజకవర్గమే ఉదాహరణ, వైసీపీలో ఉన్న మాజీ మంత్రులు మాడుగుల మాల గుండ్ల శంకర్‌నారాయణ, ఉషాశ్రీ చరణ్ మధ్య అంతర్గతంగా పచ్చగడ్డి వేస్తే భగ్గు మను విధంగా అంతర్గత విభేదాలు కనిపిస్తున్నాయి. ఇద్దరు నేతలు కురువ సామాజిక వర్గాం వారే. ఇద్దరూ పెనుకొండ నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ కోసం గట్టిగా పోటీపడుతున్నారు. పార్టీ అధినాయకత్వం ఉషాశ్రీ చరణ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు, పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డితో మంచి సంబంధాలు ఉన్న చిత్తూరు జిల్లాకు చెందిన పార్టీ ముఖ్యుల





అండదండలు ఉషాశ్రీ చరణ్‌కు ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. పార్టీ నాయకత్వం పెనుకొండలో గ్రూపు తగాదాలు తగ్గేందుకు, పార్టీ బలోపేతం కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. మాలగుండ్ల శంకర్‌నారాయణ2014 ఎన్నికల్లో వైసీపీ తరుపున పెనుకొండ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2019లో మళ్లీ అదే స్థానం నుంచి వైసీపీ తరపున పోటీ చేసి గెలుపొంది, రాష్ట్ర క్యాబినెట్‌లో మూడేళ్ల మంత్రి అయ్యారు. 2024 ఎన్నికల్లో అనంతపురం లోక్ సభ నుంచి వైసీపీ తరుపున పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం మళ్లీ పెనుకొండ నుంచి చక్రం తిప్పాలని శంకర్‌నారాయణ యోచిస్తున ఆనరు. ఉషాశ్రీచరణ్ 2019 ఎన్నికల్లో కళ్యాణదుర్గం స్థానం నుంచి వైసీపీ తరుపున గెలుపొందారు. ఈమె కూడా శంకర్‌నారాయణ తర్వాత రెండేళ్ల రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రిగా చక్రం తిప్పింది. 2024 ఎన్నికల్లో పెనుకొండ నుంచి వైసీపీ

# దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,అక్టోబరు 2,ప్రభాతవార్త** దసరా ఉత్సవాల సందర్భంగా ఆనవాయితీ ప్రకారం అమ్మవారికి నగర పోలీస్ కమీషనర్ రాజశేఖర బాబు దంపతులు బుధవారం పట్టు వస్త్రాలను సమర్పించారు. నేటి నుండి ఈ నెల 12 వరకు ప్రతిష్టాత్మకంగా జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకలను పురస్కరించుకొని పోలీస్ వారి ఆడపడుచు అయిన అమ్మవారికి అనాదిగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం సాంప్రదాయం నేపథ్యంలో చీర,సారెను సిపి దంపతులు సమ ర్పించారు. తొలుత కమీషనర్



అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పిస్తున్న దృశ్యం

దంపతులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రావి చెట్టు వద్ద ప్రత్యేక పూజాదికాలను నిర్వహించారు. అనంతరం మేళతాళాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపుతో అమ్మవారికి చీర,సారెను తీసుకొని దుర్గమ్మ గుడికి వెళ్ళాఆరు. ఈఓ కెఎస్ రామారావు,ఆలయ వైదిక కమిటీ వారు నగర పోలీస్ కమీషనర్ దంపతులను సాదరంగా ఆహ్వానం పలికి పరివేట్టం పలికి వేద పండితుల మంత్రోఛ్ఛారణాల నడుమ ఆయన సతీసమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమ ర్పించారు. డిసిపిలు గౌతమి పాలి,ఉదయరాణి,ఉమామహేశ్వరరాజు,కృష్ణమూర్తి నాయుడు, ఏడిసిపిలు,ఏసిపిలు, సిఐలు,ఎస్ఐలు, పోలీస్ అధికారులుకుటుంబ సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

### ఖండాంతరాలు దాటి అవార్డు తీసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



మాట్లాడుతున్న అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో** ప్రముఖ నిర్మాణ సంస్థ అధినేత కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ప్రతిష్టాత్మకమైన అవార్డును బుధవారం అందుకోవడం విశేషం. అక్టోబర్ 2న భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఎన్నారై వెల్ఫేర్ సొసైటీ వారు యూకెలోని ప్రపంచప్రఖ్యాతి గాంచిన ఆక్స్‌ఫర్డ్‌యూనివర్సిటీ మ్యూజియంలో అక్టోబర్ 2 బుధవారంన గ్లోబల్ ఇండియన్స్ వారికి అందించే ప్రతిష్టాత్మకమైన మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డును కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు అందుకున్నారు. యుకెలో ప్రతి సంవత్సరం గాంధీ జయంతి రోజు మహాత్మా గాంధీ లీడర్‌షిప్ అవార్డును ప్రధానం చేస్తారు. అందులోభాగంగానే బుధవారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి ఈ అవార్డు అందజేశారు. ఎందరో మేధావుల మధ్యన మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డు ఎమ్మెల్యే సురేంద్రబాబు అందుకున్నారు. ఎమ్మెల్యేగా అవార్డు రావడంతో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున ఆనరు. తన నిర్మాణ సంస్థ ద్వారా ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ మరోవైపు సేవా కార్యక్రమాలు చేస్తూ వచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్యే హోదాలో కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని ఒక ఆదర్శవంతంగా అభివృద్ధి చేసి పేరు తెచ్చుకోవాలని సురేంద్రబాబు యోచిస్తున్నారు.




కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు దుర్గమ్మచిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# నేడు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిది:**దసరా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లన్ని పూర్తి చేసి భక్తులకు సౌకర్యాలందించడానికి సర్వం సిద్ధం చేసినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు వెల్లడించారు. విజయవాడలోని ఇంద్రకీలాద్రి మహామండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ సామాన్యభక్తులకు మొదటి ప్రాధాన్యతగా ఏర్పాట్లు చేశామన్నారు. మొదటిరోజు గురువారం 3వ తేదీ దుర్గమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిస్తారన్నారు. భక్తులకు ఉదయం 9 గంటలనుండి దర్శనం ప్రారంభమవుతుందన్నారు. రాత్రి 11 గంటల వరకు దర్శనం చేసుకోడానికి ఏర్పాట్లు చేశామన్నారు. రెండవరోజు శుక్రవారం 4వ తేదీన శ్రీ గాయత్రి దేవిగా, శనివారం 5వ తేదీ శ్రీ అన్నపూర్ణా దేవిగా, ఆదివారం 6వ తేదీ శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి, సోమవారం 7వ తేదీ మహాచండీదేవిగా, మంగళవారం 8వ తేదీ శ్రీ మహాలక్ష్మి దేవిగా, 9వ తేదీ బుధవారం శ్రీ సరస్వతి దేవిగా (మూలా నక్షత్రం), 10వ తేదీ గురువారం శ్రీ దుర్గాదేవిగా, 11వ తేదీ శ్రీ మహిషాసుర మర్ధని దేవిగా, 12వ తేదీ శనివారం శ్రీ రాజరాజేశ్వరి దేవిగా దుర్గమ్మవారు దర్శనమిస్తారని తెలిపారు. ఈ మేరకు దసరా ఉత్సవాల్లో దుర్గమ్మను దర్శించుకునే సామాన్యభక్తులకు ప్రథమప్రాధాన్యతగా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

దుర్గమ్మవారికి దసరా ఉత్సవాల్లో ఉదయం 3 గంటలకు బాలబోగం, ఉదయం 6 గంటలకు చిత్రాన్నం, ఉదయం 10.30 గంటలకు రాజభోగ నివేదన, మధ్యాహ్నం 12 గంటలకు పంచభోగ నివేదన, సాయంత్రం 4 గంటలకు విశేషభోగం, సాయంత్రం 6.30 నుండి 7.30 వరకు మహానివేదన, అనంతరం పంచహారతులు నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఈ నివేదన సమయాల్లో భక్తులకు దర్శనం నిలిపివేస్తామని తెలిపారు. 12వ తేదీ 12 గంటలకు శ్రీ అమ్మవారికి మహానివేదిన జరుగుతాయని, గాలిగోపురం వద్ద వెలసిన శ్రీ కామధేను అమ్మవారికి, ఇంద్రకీలాద్రిపైన వున్న శ్రీశివకామసుందరి తో పాటు అన్ని ఉపాలయాల్లోనూ కూడా ఈ అలంకారములు, నివేదనలు నిర్వహిస్తామన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాల్లో నిర్వహించే ఖడ్గమాల ఉభయ రుసుము రు.5,116లు చెల్లించి దంపతులు పాల్గొనవచ్చని, బంగారు వాకిలి దర్శనం చేసుకోవచ్చన్నారు. వారికి ఒక చీర, పంచె, పెద్దలడ్లూ, 'శ్రీ అమ్మవారి ఫోటో, శ్రీచక్రపీతం, కుంకుమ ప్రసాదం ఇస్తామని మహామండపం 6వ అంతస్తులో ఈ సేవ నిర్వహిస్తామన్నారు. మహామండపం 6వ అంతస్తులో నిర్వహించే ప్రత్యేక కుంకుమార్చనలో రు.3వేల రుసుముతో దంపతులు పాల్గొనవచ్చని, బంగారు వాకిలి దర్శనం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కుంకుమార్చన మూలానక్షత్రం రోజు (9వ తేదీ) రు.5వేలు గా ధర నిర్ణయించామన్నారు. ఉభయ దాతలకు శ్రీ అమ్మవారి చిత్రపటం, ఒక చీర, పంచె, పెద్దలడ్డు, శ్రీచక్రపీతం, కుంకుమభరిణె, శక్తికంకణములు 2, కుంకుమ ప్రసాదం, అక్షతలు అందిస్తామన్నారు. ఈనెల 4 నుండి 12 వరకు తొమ్మిదిరోజులు ఉదయం 7, మరియు 10 గంటలకు రెండు షిఫ్టులుగా కుంకుమార్చనలుంటాయన్నారు. రు.3వేలతో శ్రీచక్రనవణార్చనలో ఉభయ దాతలు పాల్గొన్నారు.ఒక చీరె, పంచె, పెద్దలడ్డు, శ్రీ అమ్మవారి చిత్రపటం, కుంకుమభరిణె, శక్తికంకణం, కుంకుమ ప్రసాదం , బంగారు వాకిలి దర్శనం వుంటాయని ప్రస్తుత లక్ష కుంకుమార్చన వేదిక వద్ద నిర్వహిస్తామన్నారు. చండీయాగశాలలో ప్రతిరోజూ రు.4వేల ఉభయంతో చండీయాగం నిర్వహిస్తామని, ఉదయం 9 నుండి 12వరకు జరుగుతుందని, 1 చీర, పంచె, పెద్దలడ్డు, కుంకుమభరిణె, శక్తికంకణం, కుంకుమప్రసాదం, విభూది ప్రసాదం అందిస్తామని, అదనంగా రు.500 టికెట్లను కొనుగోలు చేసిన ఉభయ దాతలకు బంగారు వాకిలి దర్శనం అందిస్తామన్నారు. దుర్గమ్మను బుధవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి, మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# గాంధీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు పాటించాలి

## - ఎమ్మెల్యే జ్యోతుల



**జగ్గంపేట/గండేపల్లి అక్టోబర్ 2 (ప్రభాతవార్త):** జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలు జగ్గంపేట టిడిపికార్యాలయంలోను,ఆర్యవైశ్య కళ్యాణ మండపంలోను ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొని గాంధీజీ పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త కొండబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గాంధీజీ సిద్ధాంతాలను సంవత్సరానికి ఒక్కరోజైనా పాటించాలని ఆయన సత్యం అహింస ఆయుధాలుగా చేసిన పోరాటంతో స్వాతంత్ర్యం సిద్ధించిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం,పాండ్రంకి రాంబాబు,దేవరపల్లి మూర్తి, వేములకొండ జోగారావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్,ఎస్సై రఘునాథరావు, మానేపల్లి బంగార్రాజు, టిడిపి నాయకులు, ఆర్యవైశ్య సేవా సంఘం ప్రముఖులు,ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.



# 47 సాల్వెంట్ అయిల్ పీపాలు సీజ్

**మామిడికుదురు.అక్టోబర్02 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండలం పాశర్లపూడిలంక లో 47 పీపాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన9,400 లీటర్ల సాల్వెంట్ ఆయిల్ పీపాలను విజిలెన్స్ అధికారులు మంగళవారం రాత్రి సీజ్ చేశారు. సి.ఐ.నాగరాజు ఆధ్వర్యంలో దాడులు చేసి రాచకొండ వెంకటేశ్వరరావు అలియాస్ ఆయిల్ శ్రీనును అదుపులోకి తీసుకున్నారు.ఆయిల్ విలువ రూ.5.86 లక్షలు ఉంటుందని ఎం.ఎస్.ఓ.శ్రీనివాస్ బుధవారం తెలిపారు.సీజ్ చేసిన 47 ఆయిల్ పీపాలతో పాటు 55 ఖాళీ పీపాలను పాశర్లపూడి లోని ఐఒసీ బంకుకు స్వాధీనం చేశామన్నారు.

# రాష్ట్రస్థాయి ఉమెన్ క్రికెట్ పోటీలకు ఓక్ వుడ్ విద్యార్థిని వర్షిణి



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 2 (ప్రభాతవార్త):**
కాకినాడ పి ఆర్ కాలేజీలో జరిగిన జిల్లా స్థాయి అండర్-19 ఉమెన్ క్రికెట్ సెలక్షన్స్ లో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ఓక్ వుడ్ పాఠశాల విద్యార్థిని గంగిశెట్టి వర్షిణి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు ఓక్ వుడ్ పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కె నితిన్ రాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా ఆటల్లో కూడా పాల్గొనడం ద్వారా మానసిక ఆనందాన్ని పొందవచ్చునని అన్నారు.రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని వర్షిణి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.రాజేంద్రనాథ్, పాఠశాల నిర్వహణ అధికారి పి.నగేష్ ఉపాధ్యాయులు అభినందించారు.



# మామిడికుదురులో మహాత్ముని జయంతి వేడుకలు

**మామిడికుదురు.అక్టోబర్02 ప్రభాతవార్త.**

జాతిపిత మహాత్మాగాంధీ జన్మ దినోత్సవ వేడుకలను కూటమి నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా స్థానిక సెంటర్లో ఉన్న మహాత్ముని విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్,పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నామన రాంబాబు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వాతంత్రాన్ని అందించిన జాతిపిత మహాత్మాగాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన మండల పార్టీ అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, జాలెం శ్రీనివాసరాజా,సూదా బాబ్జీ, అడబాల తాతకాపు, చుట్టుగుల్ల కిషోర్,వర్దినేని వెంకట రామయ్య, బోనం బాబు,ఉండ్రు శ్రీరామారావు, ఇంటి గణపతి,కొల్లు ఏడుకొండలు పాల్గొన్నారు.



# పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా

**గండేపల్లి అక్టోబర్ 2 (ప్రభాతవార్త):**

సూరంపాలెం పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ వాకథాన్ ర్యాలీ నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ మహాత్మానికి ఉద్యోగులందరూ పూలతో నివాళులర్పించారు. పవర్ గ్రిడ్ గేట్ నుండి రామేశంపేట జంక్షన్ వరకు ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు, సెక్యూరిటీ సిబ్బందితో స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ వాకదాన్ ర్యాలీ నిర్వహించారు. డీజీఎం పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై అవగాహన కలిగి ఉండాలని మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో పరిసరాలను కూడా అంతే శుభ్రంగా ఉంచుకోవాలని ఇది సమాజ శ్రేయస్సుకి తోడ్పడుతుందని తెలిపారు. ర్యాలీకి ముందుగా రహదారికి ఇరువైపులా శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు కోటేశ్వరరావు,ఎ ఎస్ ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత సేవా సంకల్ప అవార్డు అందుకున్న తాతకాపు

**మామిడికుదురు.అక్టోబర్02 ప్రభాతవార్త.**



స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమంలో భాగంగా అమలాపురం కలక్టరేట్ లో బుధవారం జరిగిన సమావేశంలో మామిడికుదురు మండలం లూటుకుర్రు గ్రామ సర్పంచ్,పి.గన్నవరం నియోజకవర్గం సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛత సేవ సంకల్ప అవార్డు అందుకున్నారు.జె.సి.నిశాంతి ఈ అవార్డును సర్పంచ్ కు అందించారు.అవార్డు అందుకున్న తాతకాపు సర్పంచ్ కు కూటమి నాయకులు,గ్రామస్తులు అభినందించారు.మగటపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టిలింగం కూడా ఈ అవార్డును అందుకున్నారు.

# గ్రామాల అభివృద్ధే నా ఎజెండా

## - నార్కెడిమిల్లి సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు



**కోనసీమ బ్యూరో, అక్టోబర్ 2 ప్రభాతవార్త**
గ్రామాల అభివృద్ధే నా ఎజెండా అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ఆత్రేయపురం మండలం నార్కెడిమిల్లి గ్రామంలో గ్రామస్తులు కూటమి నాయకుల ఆధ్వర్యంలో సత్యానందరావుకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.తొలుత గ్రామంలోనిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో సత్యానందరావు మాట్లాడుతూ విజయోత్సవ ర్యాలీనీ,ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలో నిలిచిపోయే విజయాన్ని ప్రజలు అందించారని తెలిపారు.తనపై అభిమానంతో పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నార్కెడిమిల్లి గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని వివరించారు. నియోజకవర్గంలో 43 వేల 47 మందికి పెన్షనర్లకు 18 కోట్ల 15 లక్షల 85 వేల రూపాయలు నిన్న ఒకటవ తేదీనే పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు.నాపై ఇంత అభిమానం చూపిన నార్కెడిమిల్లి గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని సత్యానందరావు అన్నారు.ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ), కరుటూరి నరసింహారావు, కుదప కృష్ణమూర్తి, తోటకూర సుబ్బరాజు, మద్దింశెట్టి వీర వెంకట సత్యనారాయణ, తుమి గణేష్, పాల పల్లయ్య, పిట్టా సత్తిబాబు, నల్లి నందియ్య మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఆశయాలు ఆచరణీయం..

## - ఎమ్మెల్యే గిడ్డి..

**అంబాజీపేట,అక్టోబర్ 2, ప్రభాతవార్త..**



సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందించిన గాంధీ ఆశయాలు అచరణీయమని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మండలంలోని పుల్లేటికుర్రు సెంటర్లో నూతనంగా ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ విగ్రహం,బస్ షెల్టర్లను ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ జాతిని ఒక్క తాటిపై నడిపి దేశానికి స్వాతంత్యం తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు. బాపూజీ విగ్రహాన్ని స్థానిక వైశ్య నాయకులు గోకవరపు బాబు బహుకరించగా, బస్ షెల్టర్ను గ్రామస్తుల సహకారంతో నిర్మించడం అభినందనీయమన్నారు. అనంతరం పుల్లేటికుర్రు శ్రీ బాలగణపతి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వర్ధిని జువెలరీస్ యజమాని గోకవరపు కృష్ణసాయిబాబు, వారి కుమారులు సహకారంతో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా సత్కరించారు.అంతకుముందు గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ విగ్రహం వద్ద నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మి,ఎంపీటీసీలు వదలి కృష్ణమూర్తి, కుసుమ వెంకటేష్, పబ్బినీడి రాంబాబు,మాజీ సర్పంచ్లు కాండ్రేగుల గోపాలకృష్ణ, నూకపెయ్యి చిన్న, అందె వెంకటముక్తేశ్వరరావు,ఉప సర్పంచ్ వీరా రవి, దాసరి వీర వెంకట సత్యనారాయణ, చిన్నం బాల విజయరావు, దొమ్మేటి సురేష్,ఆకెళ్ళ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో జి. సరోవర్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసిన నివాళులర్పించారు. మాచవరం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుంకర పేరయ్య నాయుడు, కార్యదర్శి జి.జి.వి.కె.కుమార్, వార్డు సభ్యులు, నాయకులు పత్తి దత్తుడు, ఉందుర్తి నాగబాబు,నాగాబత్తుల వెంకట సుబ్బారావు, మట్టా వెంకటేశ్వరరావు, యలమంచిలి బుచ్చిబాబు, మైలా ఆనందరావు,ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

# జగ్గంపేట సిహెచ్.సి అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం

## -చైర్మన్ గా ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట/గండేపల్లి అక్టోబర్ 2 (ప్రభాతవార్త):**
జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నూతన అభివృద్ధి కమిటీ ప్రమాణస్వీకారం నిర్వహించారు.కమిటీ చైర్మన్ గా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రమాణ స్వీకారం చేయగా, మెంబర్లుగా పాండ్రంగి రాంబాబు,బొడ్డేటి సుమన్,నకిరేడ్డి సూర్యావతి,మానేపల్లి బంగార్రాజు ప్రమాణస్వీకారం చేశారు.అనంతరం వారిని హాస్పటల్ వైద్యులు, సిబ్బంది, స్థానిక నాయకులు పూలమాలతో ఘనంగా సత్కరించే శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. అనంతరం జెడ్ రాగం పేటలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ హాస్పటల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా ఆయన కలలుగన్న సామాన్యులకు ఆరోగ్యం అందుబాటులోకి రావాలి అనే ఉద్దేశంతో నేను చైర్మన్ గా కొద్ది మంది సభ్యులను మెంబర్లుగా హాస్పటల్ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసుకున్నామని మొదటి సమావేశం ఏర్పాటు చేసుకుని ఈ కమిటీ ఆధ్వర్యంలో హాస్పిటల్ కు మౌలిక వసతులతో పాటు రోగులకు మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు,దేవరపల్లి మూర్తి, సిఐ వై ఆర్ కె శ్రీనివాస్, ఎస్సై రఘునాథరావు, వేములకొండ జోగారావు పాలకుర్తి సురేష్, హాస్పటల్ వైద్యులు ప్రణీత్, డి ఇ, హాస్పటల్ కాంట్రాక్టర్ సూర్యనారాయణ రాజు, హాస్పటల్ వైద్యులు డాక్టర్ శంకర్, డాక్టర్ వర్మ, డాక్టర్ వినూష, డాక్టర్ శ్రావణ సంధ్య, డాక్టర్ మాధురి, డాక్టర్ భాగ్యలక్ష్మి, టిడిపి నాయకులు హాస్పటల్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పీఠంలో మహాశక్తి యాగం పూజలు

## - 100 కోట్ల కుంకుమార్చన తో అమ్మవారికి పూజ



**కాకినాడ రూరల్,అక్టోబర్ 2(ప్రభాతవార్త):** కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట శ్రీపీఠం లో శ్రీ ఐశ్వర్యాంబిక అమ్మవారి శరన్నవరాత్రులు పురస్కరించుకుని మహాశక్తి యాగం నిర్వహిస్తున్నామని స్వామి పరిపూర్ణానంద సరస్వతి తెలిపారు. బుధవారం శ్రీ పీఠంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శరన్నవరాత్రుల్లో భాగంగా ఐశ్వర్యా%శీ%బికా అమ్మవారికి ప్రతిరోజు వివిధ అవతారాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా పూజలు నిర్వహిస్తామని, సుమారు 35 వేల నుండి 40వేల వరకు మహిళా భక్తులు హాజరవుతారని ఆయన తెలిపారు. 100 కోట్ల కుంకుమార్చన అమ్మవారికి కుంకుమ పూజ చేయాలనే తలంపుతో ఈ కార్యక్రమంను నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని దీనికి పోలీసు, రెవెన్యూ వర్గాలు సహకరించాలని కోరామన్నారు. కాకినాడలో ఈ పూజా కార్యక్రమం చరిత్రగా నిలిచే విధంగా పూజ, యజ్ఞ, యాగాలను గురువారం నుండి 12వ తేదీ వరకు నిర్వహిస్తామని స్వామి పరిపూర్ణానంద చెప్పారు.ప్రతిరోజూ సహస్ర రుద్ర పారాయణం, శత చండిపారాయణాత్మక హోమం, బగళాముఖి హోమం,24వేల మంది విద్యార్థులచే సరస్వతీ పూజ,4లక్షల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.



# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**రాజమహేంద్రవరం రూరల్ అక్టోబర్ 2,ప్రభాతవార్త**

మహాత్మాగాంధీ జన్మదినోత్సవ సందర్భము లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సాయినగర్ లయన్స్ పార్క్ లోని గాంధీ విగ్రహానికి ,గౌతమి జీవకారుణ్య సంఘం లోని గాంధీ విగ్రహాలను పుష్పమాలలతో ఘనం గా సత్కరించారు.సిమెంట్రీ పేట లోని లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పుష్ప మాల తో సత్కరించారు. గాంధీ జయంతి వేడుకలలో భాగం గా గౌతమి జీవకారుణ్య సంఘం లోని వృద్ధులకు పండ్లు, బిస్కెట్స్ పంచి పెట్టారు. డయాబెటిక్ రోగులకు పరీక్షలు నిర్వహించి ,అవసరమైన వారికి మందులు పంపిణీ చేసారు. లెప్రసీ రోగులకు లయన్ నేరెళ్ల రంగయ్య గుప్త గారి సహకారం తో దుప్పట్లు,బట్టలు, బ్యాండేజ్ క్లాత్ లు,మందులు ఉచిత పంపిణీ చేసారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధి గా పూర్వపు గవర్నర్ లయన్ గ్రంధి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ప్రవచించిన అహింసా సిద్ధాంతం ,మనకు స్వాతంత్ర్యం తెచ్చి పెట్టడమే కాకుండా,ప్రపంచానికి మార్గ నిర్దేశం చేసింది అన్నారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ మద్దుల వి ఎస్ శ్రీరామ గుప్త మాట్లాడుతూ మహాత్ముడు ప్రవచించిన సిద్ధాంతాలు నేటి యువతరానికి ఆదర్శప్రాయమని వివరించారు. ఈ కార్యక్రమం లో క్లబ్ కార్యదర్శి లయన్ వెన్నా కుమార స్వామి, ట్రెజరర్ లయన్ ఉలగంటి రాఘవరావు, క్లబ్ అడ్మిన్ లయన్ గ్రంధి వసంత కుమారి, లయన్ మాధవ రావు,లయన్ బుచ్చిరాజు, లయన్ రాఘవులు,లయన్ మద్దుల గౌరి తదితరులు పాల్గొన్నారు.



## ఆదిత్య యూనివర్సిటీ గ్రంథాలయ విభాగం గాంధీజీ కి ఘన నివాళి

**గండేపల్లి అక్టోబర్ 2 (ప్రభాతవార్త):**
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్ర పటానికి యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి పుష్పమాల వేసి నివాళులర్పించారు. గాంధీ మార్గం సర్వులకు శ్రేయోదాయకం అని సత్యం,అహింస ఆయన మనకు చూపిన మార్గాలని అన్నారు. ఆయన స్పూర్తితో స్వచ్ఛ భారత్ కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీన్. వి.సత్యనారాయణ, గ్రంథాలయ అధికారి కె.అశోక్ కుమార్,జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్,గ్రంథాలయ సిబ్బంది సోమరాజు,రమ్య, గిడుతురి వెంకటేష్,హాస్టల్ విద్యార్థులు పాల్గొని గాంధీజీ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు.

## ఘననివాళులు

**అమలాపురం,అక్టోబరు2,ప్రభాతవార్త.**



మహాత్మాగాంధీ , లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా అమలాపురంలో పలువురు ఘనంగా నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీ విగ్రహానికి, లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో దేశాన్ని ముందుకు నడిపించిన నాయకుడు లాల్ బహుదూర్ శాస్త్రిని అన్నారు. మోడీ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని మౌన దీక్ష చేసి గాంధీ విగ్రహానికి వినతిపత్రం అంద జేసారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఇన్చార్జ్ అయితాబత్తుల సుభాషిణి,జిల్లా బీసీ సెల్ చైర్మన్ కుడుపూడి శ్రీనివాస్,ముషిని రామకృష్ణారావు,మెహబూబా షకీల,సుగ్గు ప్రసాద్,కట్టోజు శ్రీను, అయితాబత్తుల కుమార్సింగ్,పేరి శర్మ,వస్కా బాబు తదితరులు పాల్గొన్నారు. గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రిజీ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవనం వేణు ఆధ్వర్యం లో సభ్యుల సమక్షంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోమ వీర్రాజు గడియార స్తంభం వద్ద గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు యాళ్ళ దొరబాబు ఆధ్వర్యంలో జరిగింది



## బాపూకి ఘన నివాళి అర్పించిన బత్తుల

**సీతానగరం అక్టోబర్ 2 ప్రభాతవార్త**
గాంధీజీ జయంతి సందర్భంగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ ఘన నివాళులు అర్పించారు. మండలంలో రఘుదేవపురం గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయంలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితమే నేటి సమున్నత భారతదేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యం అని ఆ స్వాతంత్ర్య సాధనలో శాంతియుతంగా గాంధీజీ పోషించిన పాత్ర దేశ స్వాతంత్ర్యానికి బాటలు వేసింది అన్నారు. గాంధీజీ బాటలో నడిచి ప్రతీ ఒక్కరూ దేశ పురోభివృద్ధి కి పాటు పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ స్టడీ సెంటర్ విద్యార్థుల ప్రభంజనం

**అమలాపురం రూరల్ అక్టోబర్ 2, ప్రభాతవార్త**
అమలాపురం గాంధీ జయంతి నాడు ఒలింపియాడ్ ఎగ్జామ్స్ లో రికార్డ్ స్థాయిలో విద్యార్థులకు ర్యాంక్స్ రావడం జరిగింది. 18 మంది విద్యార్థులకు రికార్డ్ స్థాయిలో మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ మేనేజ్మెంట్ డైరెక్టర్ మోహన్ నారాయణరావు మరియు రుక్మిణి ప్రశ్నల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొంకాపల్లి ఎంపీటీసీ పనస బుజ్జి మరియు రోళ్ళ పాలెం మాజీ సర్పంచ్ నేదునూరి నథానియేలు ఒలింపియాడ్ తరుపున కార్తీక్ విచ్చేసి వారి చేతుల మీదుగా విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.




## బివిసిలో స్వచ్ఛత సేవా కార్యక్రమం

**అమలాపురంరూరల్ ప్రభాతవార్త (అక్టోబర్ 2 )** అమలాపురం మండలం భట్లపాలెం బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛతసేవ 2024 కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ బోనం కనకయ్య మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తుకు ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలని, ప్లాస్టిక్ వినియోగం వల్ల మానవ మనుగడకు ముప్పు వాటిల్లనుందని,ప్లాస్టిక్ వినియోగం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈఅవగాహనా కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్స్ కె.దుర్గారావు.చేగొండి సర్వారాయుడు, ఏఓ జక్కం కృష్ణారావు విద్యార్థులును చైర్మన్ బోనం కృష్ణసతీష్ అభినందించారు.

## ఉపవాస దీక్షలో తుమ్మలపల్లి రమేష్

**కిర్లంపూడి/గండేపల్లి అక్టోబర్ 2 (ప్రభాతవార్త):**



తిరుపతి లడ్డు అపవిత్రమైన కారణంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలో జనసేనపార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఉపవాస దీక్షలో పాల్గొన్నారు. లలితా పారాయణం భజన కార్య క్రమాలు నిర్వహించారు. విష్ణు సహస్రనామ పుస్తకాలను 200 మందికి తుమ్మలపల్లి రమేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయుడు శ్రీను,గోకేడ ప్రసాద్,దొడ్డా శ్రీను,ఎడాలి రాంబాబు,పాలెం బాబీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## భారీ చోరీ కేసును ఛేదించిన పోలీసులు

### ఇద్దరు అరెస్టు.. రూ.13 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం

### - వివరాలు వెల్లడించిన రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్

**కొత్తపేట టౌన్ అక్టోబర్ 2 ప్రభాతవార్త :** అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో ఈ ఏడాది మే నెలలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ చోరికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి




సుమారు రూ.13 లక్షల విలువైన 212 గ్రాముల బంగారు, 2 కేజీల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. కొత్తపేట పోలీసు స్టేషన్ లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రావులపాలెం రూరల్ సిఐ సి.హెచ్. విద్యాసాగర్ వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది మే 5వ తేదీన కొత్తపేట గ్రామంలోని బ్యాంకు కాలనీకి చెందిన రామోజు అనురాధ తన ఇంటికి తాళాలు వేసి కుటుంబ సభ్యులతో కలిసి రాజమండ్రి వెళ్ళారు. 9వ తేదీన తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోని బీరువాలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలతో పాటు విలువైన వాచీ తదితర వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసారు. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఎం. అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో కొత్తపేట డిఎస్పీ వై. గోవిందరావు పర్యవేక్షణలో దర్యాప్తును వేగవంతం చేసిన సిఐ విద్యాసాగర్, ఎస్సై సురేంద్ర ఈ చోరికి పాల్పడిన కొత్తపేట మండలం వాడపాలెంకు చెందిన బండారు మణికంఠ, చింతపల్లి వెంకటరాజులను బుధవారం అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బంగారు, వెండి ఆభరణాలు, వాచీ విలువ సుమారు 13 లక్షలు ఉంటుందని, నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని సిఐ తెలిపారు. నిందితులను అరెస్టు చేయడంలో చురుగ్గా పనిచేసిన సి.సి.ఎస్ సిఐ డి. ప్రశాంత్, ఎస్సై జి. సురేంద్ర, ఏఎస్సై ఏ.బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుళ్లు డి.ఎస్.స్వామి, ఎం. వీర్రాజు, కానిస్టేబుళ్లు ఆర్. సుబ్రహ్మణ్యం, జి. కృష్ణసాయి, డి. అర్జునరావు, ఎస్. బ్లేసన్ తదితర సిబ్బందిని అభినందించారు. దసరా సెలవులు నేపథ్యంలో బంధువుల ఇళ్ళకు వెళ్ళే వారు ముందుగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే చోరీలను అరికట్టేందుకు, నేరాలు జరిగితే నిందితులను గుర్తించేందుకు వీలుగా ప్రతి ఒక్కరూ తమ వీధుల్లో సామూహికంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సిఐ కోరారు.

## ఆరోగ్యకరమైన సమాజమే స్వచ్ఛతా హీ సేవ లక్ష్యం..

### ఎంపీపీ దొమ్మేటి - పారిశుధ్య కార్మికులకు ఘన సత్కారం

**అంబాజీపేట,అక్టోబర్ 2, ప్రభాతవార్త**
ఆరోగ్యకరమైన సమాజంను అందించడమే స్వచ్ఛతా హి సేవ లక్ష్మమని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మాచవరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచి నాగాబత్తుల



శాంతకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో అమూల్యమన్నారు. సమాజ శ్రేయస్సు,ఆరోగ్యం కోసం పారిశుద్ధ్య కార్మికులు ఎనలేని సేవలు అందిస్తున్నారన్నారు. మన ఆరోగ్యం కోసం వారి ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న పారిశుధ్య కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఎంపీపీ తెలిపారు. అనంతరం మాచవరం పంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించి, నూతన దుస్తులు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. సరోవర్, ఈఓపిఆర్డి బి. మమత, కార్యదర్శి జి.జి.వి.కె. కుమార్,ఎంపీటీసీ మట్టా పార్వతి, ఉప సర్పంచి సుంకర పేరయ్య నాయుడు, వార్డు సభ్యులు కోమలి విజయశ్రీ, యలమంచిలి బుచ్చిబాబు, మట్టపర్తి వెంకటేశ్వరరావు, నాయకులు శీలం మోహన్ రావు, పత్తి దత్తుడు, పితాని ఆనందరావు,ఉందుర్తి నాగబాబు, కొల్లూరి దివాకర్, నాగాబత్తుల వెంకట సుబ్బారావు,గోకవరపు సాయి తదితరులు పాల్గొన్నారు.

## సూర్య చంద్రులు ఉన్నంత వరకూ మహాత్ముని ఆశయాలు ఉంటాయి...

### - కొత్తపేట కాంగ్రెస్ ఇన్చార్జి డాక్టర్ రౌతు

**రావులపాలెం అక్టోబర్ 2, ప్రభాతవార్త**
మహాత్మా గాంధీ సూర్యచంద్రులు ఉన్నంత కాలం గాంధీయిజం ప్రపంచంలో ఉంటుందనీ కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి డాక్టర్ రౌతు ఈశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం జాతిపిత



155వ జయంతి సందర్భంగా ఆయనకు రావులపాలెం లో తన కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతదేశం స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యమైన గాంధీ పాత్ర పోషించిన పాత్ర మహోన్నతమైన దన్నారు. ప్రపంచంలో శక్తివంతమైన రాజకీయ నాయకుడుగా భారత దేశ పితామహుడిగా కూడా పరిగణించబడ్డారనీ ఈశ్వరరావు అన్నారు. భారతదేశంలోని పేద ప్రజల జీవితాలను గాంధీ మెరుగుపరిచారనీ ఆయన వివరించారు. ప్రతి సంవత్సరం గాంధీ జయంతిగా ఒక పండుగగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటామన్నారు. సత్యం అహింస యొక్క భావజాలం ప్రపంచంలో చాలా మందిని ప్రభావితం చేసిందన్నారు. మహాత్ముని పోరాట ఉద్యమం చూసి మార్టిన్ లూథర్ కింగ్, నెల్సన్ మండేలా స్ఫూర్తిని పొందారన్నారు.

## కోనసీమ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశం

**అమలాపురం రూరల్ అక్టోబర్ 2, ప్రభాతవార్త**
అమలాపురంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశం ఏర్పాటు చేసుకోవడం మంచి శుభ పరిణామం అని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మధుర్ అన్నారు. బుధవారం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ



జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమలాపురం సత్యనారాయణ గార్డెన్స్ లో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రైస్ మిల్లింగ్ ఇండస్ట్రీ భవిష్యత్తు ప్రణాళిక కోసం టెక్నికల్ అప్గ్రేటేషన్ కొరకు నిపుణుల అభిప్రాయం అభివృద్ధి సదస్సు జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన ఎంపీ హరీష్ మాట్లాడుతూ కోనసీమ ప్రాంతంలో మిల్లర్ల అభివృద్ధికోసం నాటి లోకసభ స్పీకర్ జిఎంసి బాలయోగి విశేష కృషి చేసారనిఅన్నారు. జిల్లాలో ఉన్న మిల్లర్లకు ఎలాంటి సహాయం సహకారాల కోసమైనా నా వంతు పాత్ర ఉంటుందని హరీష్ అన్నారు. అనంతరం అమలాపురం ఎమ్మెల్యే లు అనందరావు మాట్లాడుతూ మిల్లర్ల అసోసియేషన్ నూతన భవనానికి ప్రభుత్వం నుండి స్థలం మంజూరు చేయిస్తానని ఒక ఏడాది కాలంలో బిల్డింగ్ పూర్తి చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. అనంతరం ఎంపీ హరీష్ ఎమ్మెల్యేలు ఆయితాబత్తుల ఆనందరావు,బండారు సత్యానందరావు, దాట్ల బుచ్చిబాబు, గిడ్డి సత్యనారాయణ, దేవవర ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రహ్మణ్యం, యాళ్ల దొరబాబులను మిల్లర్లు అసోసియేషన్ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేశంశెట్టి లక్ష్మి నారాయణ, మిలర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు,మాజీ జడ్పి చైర్మన్ నామన రాంబాబు, అల్లాడ స్వామినాయుడు,ఆకుల రామకృష్ణ, తాడి నరసింహరావు, నల్లా విష్ణుమూర్తి, బోనం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధిలో భాగమే స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

**రావులపాలెం, అక్టోబరు 02 (ప్రభాతవార్త) :** గ్రామాభివృద్ధిలో భాగమే స్వచ్ఛత హి సేవా కార్యక్రమమని సర్పంచ్ బొక్కా కారుణాకరం అన్నారు. రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం స్వచ్ఛత హి సేవా 2024 " కార్యక్రమం ఏర్పాటుచేసి పారిశుధ్య సిబ్బందిని సన్మానించారు. ఈ సంధర్భంగా పంచాయతీ కార్యదర్శి ఎన్ సాయిరామ్ ఆధ్వర్యంలో చట్టబద్ద "గ్రామసభ" ఏర్పాటు చేసి అజెండాలోని అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొక్కా కారుణాకరం, ఎస్ఎంసి చైర్మన్ బడుగు సుబ్బాయమ్మ, ఎంపిటిసి సభ్యులు, వార్డు సభ్యులు, ఆరోగ్య సిబ్బంది, డ్వాక్రా, ఎన్ఆర్జిఈఎస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## ఆదిత్య ఎన్ ఎస్ ఎస్ స్వచ్ఛ తా హి సేవా

**గండేపల్లి అక్టోబర్ 2 (ప్రభాతవార్త):**
యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యములో ప్రారంభించిన "స్వచ్ఛతా హీ సేవా 2024" కార్యక్రమములో భాగంగా స్వచ్ఛ సాగర్ ,సురక్షిత్ సాగర్ /క్లీన్ కోస్ట్ సేఫ్ సీ "కాంపెయిన్ లో భాగంగా ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థులు కాకినాడ లో గల ఎన్ టి ఆర్ బీచ్ సాగర తీరం లో గల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి,పరిసరాలు శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టినట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు అందరు కాకినాడ సమీపంలో సాగర తీరం లో గల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి డంపింగ్ యార్డ్ కు పంపించినట్లు జె ఎన్ టి యూ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డా. జి. శ్యామ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ బి.రాంబాబు, పరిణయ శ్రీ, ప్రశాంతి, విద్యార్థులు,జాతీయ సేవ పధకం వాలంటీర్స్ పాల్గొన్నారు.



## గాంధీ జయంతి వేళ పంచాయతీల్లో గ్రామసభలు

### - గాంధీజీకి ఘనంగా నివాళులు

**ప్రత్తిపాడు అక్టోబర్ 2 ప్రభాతవార్త:** మండలంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని పలుచోట్ల గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలో గల దాదాపు అన్ని పంచాయతీల్లో స్థానిక శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ మరియు అధికారుల ఆదేసానుసారం గ్రామసభలను నిర్వహించారు. మొదటగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం గ్రామ సభ కార్యక్రమములను నిర్వహించడం జరిగింది. స్థానిక శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ, ప్రత్తిపాడు మెయిన్ రోడ్ లో గల గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ లో సిఐ సూర్య అప్పారావు, ఎస్సై లక్ష్మీకాంతం సమక్షంలో గాంధీజీ చిత్రమటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వీరు మాట్లాడుతూ గాంధీజీ సత్యం,అహింస ఆయుధాలుగా చేసుకుని స్వాతంత్ర్యాన్ని సాధించిన గాంధీ మహాత్ముడినీ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఒమ్మంగి గ్రామపంచాయతీలో ఒమ్మంగి గ్రామ తెదేపా నాయకులు రామిశెట్టి సీతారామయ్య (మునసభు) కొప్పన నాని, వెలుగు సిబ్బంది గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అరుణాచలేశ్వర ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవములు..

**ప్రత్తిపాడు అక్టోబర్ 2 ప్రభాతవార్త:** మండలంలో రాచపల్లి జాతీయ రహదారిని అనుకుని ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలసిన శ్రీ అపీత కుచాంబ అరుణాచలేశ్వర ఆలయంలో విజయదశమిని



పురస్కరించుకుని శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ అపీత కుచాంబ అమ్మవారు పది రోజులు దశావతారాలలో భక్తులకు దర్శనమియనున్నారు. నవరాత్రులలో మొదటి రోజు అయిన గురువారం బాల త్రిపుర సుందరి గాను, గాయత్రి దేవి గానూ, అన్నపూర్ణాదేవి గానూ, లలిత త్రిపుర సుందరి దేవి గానూ, మహాశిండి దేవి గానూ మహాలక్ష్మి దేవి గాను సరస్వతి దేవి గాను, దుర్గాదేవి గారు మహిషాసుర మర్దిని దేవి గాను, రాజరాజేశ్వరి దేవి గానూ , ఇలా పది రోజులు పది రూపాలలో భక్తులకు దర్శనం కల్పిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు రామస్వామి తెలిపారు. శరన్నవరాత్రులను పురస్కరిస్తూనే ప్రతిరోజు అమ్మవారికి విశేషమైన కుంకుమ పూజలు నిర్వహించనున్నామని, భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొంది,తీర్థప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# జాతీయ, అంతర్జాతీయ అవార్డులెన్నో..

స్టేజ్ షోలతో ప్రయాణం మొదలుపెట్టి.. జింగిల్స్‌తో అనుభవం అందుకుని.. క్లాసికల్స్ అయినా, గజల్స్ పాడినా.. మంత్రముగ్ధుల్ని చేసే సుస్వరం ఆమెది.. తాజాగా టాలీవుడ్‌ని 'చుట్టమల్లె చుట్టేస్తాందె', అంతకముందే 'నువ్వు కావాలయ్యా' అంటూ అందరికీ దగ్గరైంది. ఆమె మరెవరో కాదు..బాలీవుడ్ గాయని శిల్పారావ్. తెలుగమ్మాయి.



హిందీలో కెరియర్ మొదలుపెట్టాను కానీ.. నేను అచ్చతెలుగమ్మాయినే. తాతయ్య, నాన్న, మామయ్య.. ఇలా మా ఇంట్లో చాలామంది టాటా సంస్థలో పనిచేయడం వల్ల జంషెడ్‌పూర్‌లో స్థిరపడ్డాం. మా ఇంట్లో అన్నీ తెలుగు అలవాట్లే. చిన్నప్పుడు నేను తెలుగు బాగానే మాట్లాడేదాన్ని ఇప్పుడు కాస్త అలవాటు తప్పినా అర్థం చేసుకోగలను. విజయనగరం మా స్వస్థలం. ఇప్పటికి అక్కడ మా బంధువులున్నారు. మా కుటుంబ సభ్యులంతా సంగీతాన్ని అరాధించేవారు. ముఖ్యంగా నాన్న ఘంటసాల పాటలకు పెద్ద అభిమాని. సంగీతంపై ఇష్టంతో ఎంఎ మ్యూజిక్ కూడా చేశారు. నేనూ, తమ్ముడూ స్కూల్లో చేరకముందు నుంచే ఆయన దగ్గర సంగీతం నేర్చుకోవడం ఆరంభించాం. తబలా, హార్మోనియం, సితార వంటి అన్ని రకాల వాద్యాలనూ నాన్న మాకోసం కొనిపెట్టరు.

**కాలేజీలో ఉండగానే...** జంషెడ్‌పూర్‌లో వారాంతాల్లో కాన్సర్ట్‌లు జరిగేవి. దేశంలోని ప్రముఖ కళాకారులంతా అక్కడకు వచ్చి ప్రదర్శనలు ఇచ్చేవారు. మేం వారాంతాలే కాదు, సాయంత్రాలూ వీటికి హాజరయ్యేవాళ్లం. అలాగని చదువుని పక్కన పెట్టలేదండోయ్. కానీ, దీన్నే కెరియర్‌గా తీసుకుంటానని మాత్రం చిన్నప్పుడు అనుకోలేదు. స్కూల్లో మ్యూజిక్ గ్రూప్‌లో ఉండి పలు ప్రదర్శనలు ఇచ్చేదాన్ని. నాకు పదమూడేళ్లున్నప్పుడు ఓసారి హరిహరన్‌ని కలిశా. ఆయన సూచనతో ఉస్తాద్ గులాం ముస్తఫాఖాన్ వద్ద హిందుస్థానీ మ్యూజిక్‌లో శిక్షణ తీసుకున్నా. తరవాత తిరిగి హరిహరన్‌తో లైవ్‌కాన్సర్ట్‌లో పాల్గొనడం ఆరంభించా. ఆ తరవాత జాతీయ స్థాయిలో జరిగిన ఓ టాలెంట్ హంట్‌లో విజేతగా నిలిచా. అప్పుడు శంకర్‌మహదేవన్..ముంబయిలోనే ఉంటే అవకాశాలు వస్తాయని చెప్పడంతో కొన్నాళ్లకి ఆ పనే చేశా. క్యాడ్‌బరీస్, మంచ్, సన్‌సిల్క్, యాంకర్‌జెల్, నోమార్క్ వంటి ఉత్పత్తులకూ పాటలు పాడా. ముంబయిలోని సెయింట్ జేవియర్స్ కాలేజీలో అప్లైడ్ స్టాటిస్టిక్స్‌లో పిజి చేశా. దానికంటే ముందు అంటే, 2001లో ఓ నేషనల్‌టాలెంట్ హంట్‌లో విజేతగా నిలిచా. దాంతో జింగిల్ సింగర్‌గా మూడేళ్ల పనిచేసే అవకాశం లభించింది. తరవాత 2007లో మ్యూజిక్ డైరెక్టర్ మిథున్..అన్వర్ సినిమాలోని 'తోసే సైనా' పాట అవకాశం కల్పించారు. అలా బాలీవుడ్‌లో నా కెరియర్ మొదలైంది. ఆపై రెండేళ్లకే ఉత్తమ మహిళా నేపథ్య గాయనిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకున్నా. ఆ తరవాత హృతిక్ రోషన్ హీరోగా వచ్చిన 'వార్' సినిమాలో గుంగ్రూ పాటతో బాగాగుర్తింపు వచ్చింది. ఆ తరవాత మరికొన్ని సినిమాల్లోనూ పాడా. 2016లో కోక్‌స్టూడియో పాకిస్థాన్ సిరీస్‌లో 'పార్ చనాదే' ప్రదర్శన ఇచ్చా. ఇదో అద్భుత అనుభవం. ఖుదా జానే, వో అజ్ఞాతవాసి, బేషరమ్ రంగ్, నువ్వు కావాలయ్యా, చలేయా వంటి పాటలన్నీ హిట్ కావడంతో సామాజిక మాధ్యమాల్లో నన్ను ఆకాశానికి కెత్తేశారు. తరవాత గుంటూరు కారంలో 'ఓ మైబేబీ', ఇప్పుడు దేవరలో 'చుట్టమల్లె చుట్టేస్తాందె' అంటూ మరోసారి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యే అవకాశం వచ్చింది. ఈ పాటను తెలుగుతో పాటు హిందీలో ధీరే ధీరే, మలయాళం కన్నినాథన్ కమనోట్టం, కన్నడ-స్వాతిముత్తే సికకంగైతే అంటూ నాలుగు భాషల్లోనూ పాడేశా.

**ఎత్తుపల్లాలెన్నో..** విభిన్న శైలిలో, ఎన్నో పిచ్‌లతో పాడాల్సి వస్తుంది. ఓ కొత్త పాట పాడుతున్నప్పుడు కొన్నిసార్లు ఎందుకు పాడుతున్నాయో, ఎవరికోసం పాడుతున్నామో కూడా తెలియదు. అప్పుడు మనసులోకి వచ్చే ఆలోచన ఒక్కటే మనం మెప్పించగలమా అని. కానీ, సాధన చేస్తే కచ్చితంగా సాధించగలం. విమెన్ బేస్డ్ ఆల్బమ్స్ తక్కువ ఉన్నాయి. వైవిధ్యమైన సంగీతాన్ని ప్రయత్నించాలంటే.. బాగా వినాలి. కొత్త సంగీతాన్నీ, శైలినీ అర్థం చేసుకోవాలి. ఇందుకోసం మనం ఓపెన్ మైండ్‌తో ఉండాలి. ఈ సాధనే మనల్ని జీవితంలో ముందుకు నడిపిస్తుంది. నేను రోజుకు కనీసం మూడు గంటలు సాధన చేస్తా కర్ష్‌కాలే, అగ్ని, నూరి, అనౌష్క శంకర్, ఎఆర్ రెహమాన్, ప్రీతమ్, అమిత్ త్రివేది. విశాల్ శేఖర్, ఫరీద్‌కోట్ వంటి పలు ప్రతిభావంతులైన సంగీతకారులతో కలిసి పనిచేశా. 2021లో గ్రామీ అవార్డుకి నామినేట్ అయ్యా. జాతీయ, అంతర్జాతీయ అవార్డులెన్నో అందుకున్నా నిత్యం సోషల్‌మీడియాలో అభిమానులకు దగ్గరగా ఉంటా.

### నేడు అలంకరణ

## బాలత్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ



"హ్రీంకారాసన గర్భితానల శిఖాం సౌః క్లీం కళాం బిభ్రతీం
సౌవర్ణాంబర ధారిణీం వరసుధాదౌతాం త్రినేత్రోజ్జ్వలం
వందే పుస్తక పాశమంకుశధరాం స్రగ్భూషితాముజ్జ్వలం
త్వాంగౌరీం త్రిపురాం పరాత్పర కళాం శ్రీచక్ర సంచారిణీమ్"

శరన్నవరాత్రి ఉత్సవాలలో మొదటి రోజు దుర్గమ్మ బాలాత్రిపుర సుందరిగా భక్తులను కటాక్షిస్తుంది. త్రిపురుని భార్య త్రిపుర సుందరీదేవి, అంటే ఈశ్వరుడి భార్య అయిన గౌరిదేవి అనేది పరమార్థం. మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం త్రిపుర సుందరీదేవి అధీనంలో ఉంటాయి. అభయహస్త ముద్రతో, అక్షమాల ధరించిన ఈమెను ఆరాధిస్తే మనోవికారాలు తొలగిపోతాయి. ఈ తల్లి నిత్యసంతోషం ప్రసాదిస్తుంది. త్రిపుర సుందరీదేవి శ్రీచక్రంలోని త్రిపురాత్రయంలో మొదటి దేవతగా భక్తులచే పూజలందుకుంటుంది. షోడశవిద్యకు ఈమే అధిష్టాన దేవతగా నిలిచివుంటుంది. అందుకే ఉపాసకులు త్రిపుర సుందరీదేవి అనుగ్రహం కోసం బాలార్చన చేస్తారు. సత్సంతానాన్ని అనుగ్రహించే దేవతగా త్రిపురసుందరీదేవి భక్తుల పూజలందుకుని వారిని అనుగ్రహిస్తుంది. ఈ రోజు రెండు నుంచి పదేళ్లలోపు బాలికలను అమ్మవారి స్వరూపంగా పూజచేసి కొత్త బట్టలు పెట్టాలి.

**అలంకారం:** అమ్మవారిని చాక్లెట్ వర్ణంతో లేదా కనకాంబరం వర్ణంతో వున్న పట్టుచీరను అలంకరిస్తారు.

**మంత్రం:** "ఓం ఐం హ్రీం శ్రీం బాలా త్రిపుర సుందర్యైః నమోనమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

**నివేదన:** అమ్మవారికి పాయస ం నివేదన చేసి, త్రిశతీ పారాయణ చేయాలి.

**- భట్టిప్రోలు నటరాజ కుమార్**







## నిమిషాల్లో బిసి బెలే బాత్ !




కన్నడిగుల వంటల్లో మనకు బాగా నచ్చేది బిసి బెలె బాత్. తరచూ చేసి, ఇష్టంగా తింటాం కనుక ఇది మనదే అనిపిస్తుంది. అయితే.. అప్పటికప్పుడు అన్ని దినుసులనూ వేయించి, నూరాలంటే కొంచెం పెద్ద ప్రహసనమని.. పౌడర్ కొనుక్కుంటాం. అందులో నిలవుండేందుకు రసాయనాలు కలుపుతారు. అందువల్ల ఈ పొడిని ఇంట్లోనే చేసుకుందామా.. ఇది చేసేందుకు.. శనగ పప్పు, ధనిరియాలు 4 చెంచాల చొప్పున, ఎండుకొబ్బరి తురుము 3 చెంచాలు, మినపప్పు, గసగసాలు 2 స్పూన్ల చొప్పున, నువ్వులు, ఆవాలు, జీలకర్ర చెంచా చొప్పున ఎండుమిరపకాయలు 12, లవంగాలు 3, యాలకులు 2, ఇంగువ ముప్పావు చెంచా, మిరియాలు అర చెంచా, దాల్చినచెక్క అంగుళం ముక్క, కరివేపాకు ఒక కట్ట, పావు చెంచా మెంతులను సిద్ధంగా ఉంచుకోవాలి. ఎలా చేయాలంటే.. కడాయిలో ఆవాలు, శనగ పప్పు, మినపప్పు, మెంతులు, జీలకర్ర, ధనియాలను ఒక దాని తర్వాత ఒకటి చొప్పున వేసి వేయించాలి. అవి మంచి వాసన వస్తుండగా పల్లెంలోకి తీసి, నువ్వులు, గసగసాలను వేయించి తీయాలి. తర్వాత.. దాల్చినచెక్క, లవంగాలు, మిరియాలు, యాలకులకు వేయించాలి. వాటినికూడా తీసి.. కరివేపాకు, ఎండు మిరపకాయలను.. అవీ వేగాక..కొబ్బరి తురుమును వేయించాలి. అన్నిటినీ చల్లారనిచ్చి.. ఇంగువ జతచేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. దీన్ని తడిలేని, గాలిచొరబడని సీసాలో భద్రం చేసుకుంటే సిర.. ఎప్పుడంటే అప్పుడు 'బిసిబెలెబాత్' చేసుకోవచ్చు.

## పసిడి వన్నెల్లో పగడం !











నవరత్నాల్లో పగడానిది ప్రత్యేక స్థానం.ఎర్రని రంగుతో కళ్లను కట్టిపడేసే వీటి సొగసుని ఎంత వర్ణించినా తక్కువే అనిపిసుతనంది. అందుకేనేమో, ఒకప్పుడు అమ్మ, అమ్మమ్మల తరం ఈ సహజ రత్నాన్ని చేతి ఉంగరంలో చేర్చుకునో, దండలా గుచ్చుకునో ధరించి మురిసిపోయేవారు. ఆ తరవాత కాలంలో అచ్చంగా పగడాల మాలలానే కాదు, ముత్యాలతోనూ కలిపి అల్లించి గొలుసుల్లా వేసుకునేవారు. కాలంతో పాటు అన్ని ఫ్యాషన్లూ మారుతున్నట్లే బంగారు నగల్లోనూ కొత్త హంగులెన్నో వచ్చేస్తుంటాయి. అలా ఇప్పుడు పగడం నేటితరం అమ్మాయిలు మెచ్చే ఫ్యాషన్‌గా మారింది. టెంపుల్ స్టైల్‌లో ఆడంబరంగా కనిపించే పసిడి చెక్కుళ్ల మధ్య అందంగా ఇమిడిపోయి ఆకట్టుకుంటోంది. పొడవాటి హారాలు, మెడను చుట్టేసిన నెక్లెస్‌లు, గాజులు, చెవిపోగులు.. ఇలా ఒకటేమిటి, ఎన్నెన్నో రకాలుగా కనువిందు చేస్తున్నాయి. మనం ఎంచుకున్న నగను బట్టి పగడాన్ని కార్వింగ్ చేస్తూ, సందర్భానికి తగ్గట్లు వేసుకునే వీటిని తీర్చిదిద్దుతూ మెప్పిస్తున్నారు డిజైనర్లు. అందుకే స్టైలిష్‌గా కనిపించాలనుకున్నా. సంప్రదాయంగా తళుక్కుమనాలనుకున్నా.. ఈ కోరల్ జ్యూయెలరీని మించింది లేదంటారు నేటితరం ఆడపిల్లలు. వీటిని చూస్తే కాదనలేం మరి!





### చెలి చిట్కా

పెదవులు కొరికే అలవాటు వలన పెదవి ఎండి పోయి నట్లుగా కనిపిస్తుంది

## నేడు అటుకుల బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో రెండవ రోజైన అశ్వయుజ శుద్ధ పాడ్యమినాడు అటుకులు పెట్టతారు. కాబట్టి అటుకుల బతకమ్మ అని పిలుస్తారు. తంగేడు, గునుగు, తదితర పూలను రెండు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** బెల్లం, అటుకులు.

### వ్యథ

## నిద్రలేమి కారణం కావచ్చు



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న :** నేను ఒక కోచింగ్ కేంద్రాన్ని నడుపుతు న్నాను. మా కేంద్రంలో వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నాము. మంచి నిపుణుల శిక్షణలో, ప్రత్యేకంగా పర్యవేక్షిస్తుంటాము. రాత్రి 11 గంటల వరకు చదివిస్తుంటాము. ఉదయం నాలుగు గంటలకు నిద్రలేపి చిక్కటి పాలు, కాఫీ, టీ లాంటివి ఇచ్చి చదువమంటాంటాము. గదులలో మంచి గాలి, వెలుతురు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటాము. అయినా కొంత మంది పిల్లలు ఏకాగ్రత, జ్ఞాపక శక్తి తగ్గిందని బాధపడుతున్నారు. చదివే సమయంలో బుర్రకు ఎక్కడం లేదని కొందరు చెపుతున్నారు. ఎంత చదివినా టెస్టులు రాసేటపుడు గుర్తుకు రావడం లేదంటుంటారు.కోచింగ్ సమయంలో అందరికి ప్రేరణ కల్పిస్తుంటాము. లక్ష్యసాధనపై గురిపెట్టమని చెపుతుంటాము. దాదాపు న ప్రతి ఒక్కరు ఉన్నత లక్ష్యంతోనే కోచింగ్ తీసుకుంటారు. ఇష్టపడి చదివితే కష్టం తెలియదని పెద్దలు చెపుతారు. ఇష్టం లక్ష్యం ఉన్నప్పటికి కొందరికి ఏకాగ్రత ఎందుకు కుదరడం లేదు.ఎందుకు మరచి పోతుంటారో అర్థం కావడం లేదు.కొంత మంది తీవరమైన ఒత్తిడికి గురవుతుంటారు. ఒక రిద్దరు డిప్రెషన్ బారిన పడుతుంటారు. గత రెండు నెలలుగా ఒక అమ్మాయి విచిత్రంగా ప్రవర్తిస్తుననది.ఉదయం, సాయంత్రం అనవసరంగా ఏడుస్తూ కూర్చుంటుంది. కారణం అడిగితే తనకే తెలియదు అంటోంది. ఆ సమయంలో శరీరం అంతా చల్లబడుతుంది. అరిచేతుల చెమట పడుతాయి పెదాలు తడారిపోతాయి. అయితే ఆమెచాలా తెలివైనది. పరీక్షల్లో మార్కులు బాగా వస్తున్నాయి.అయితే ఎందుకు ఏడుస్తుందో అర్థం కావడం లేదు.ఎక్కువ ఒత్తిడి గురవుతున్న వారికి కౌన్సెలింగ్ కూడ ఇస్తుంటాము.రోజు ఉదయం సాయంత్రం పావుగంట చొప్పున ధ్యానం చేయిస్తుంటాము. అయినా కొందరిలో ఏకాగ్రత, జ్ఞాపక శక్తి ఎందుకు లోపిస్తుందో అర్థం కావడంలేదు. దీనికి గల కారణాలు, పరిష్కార మార్గాలు తెలపండి.

**- ఒక సోదరి, హైదరాబాదు.**



**జవాబు :** అమ్మా, ఇష్టం, లక్ష్యం ఉన్నంత మాత్రాన అనుకున్నది సాధిస్తామని చెప్పలేము. ఉడకని అన్నంలో ఎంత రుచికరమైన కూర కలిపినా తినలేము. ఒక వేళ తిన్నా కడుపు నొప్పి రావచ్చు. శారీరక దారుఢ్యం ఉన్న పదునులేని గొడ్డలితో చెట్టును నరకలేము. ఒకే విధమైన ఇష్టం, లక్ష్యంతో పలువురు క్రీడాకారులు పోటీపడినా ఒకరే విజేత అవుతారు. కాబట్టి విద్యార్థులు పోటీ పరీక్షల్లో నెగ్గాలంటే వారి శారీరక ఆరోగ్యం, మానసిక సామర్థ్యాలను మెరుగుపరచాలి. మీ కోచింగ్ కేంద్రంలో అన్ని సౌకర్యాలు తీసుకుంటున్నప్పటికి, అందరిని నిద్రలేమికి గురిచేస్తున్నారు. శారీరక శ్రమకంటే మానసిక శ్రమవల్ల ఎక్కువగా అలసిపోతుంటారు. నిద్ర విశ్రాంతిని విస్మరించి చదివే వారిలో ఏకాగ్రత, జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది. మీరు తెలిపిన సమాచారం ప్రకారం మీ విద్యార్థులు ఐదు గంటలుకూడా సరిగా నిద్రపోవడం లేదు. రాత్రి 11 వరకు చదివిస్తున్నారు. వారువెళ్లి నిద్రకు ఉపక్రమించేందుకు కనీసం అర్థ గంట అయినా పడుతుంది. ఉదయం నాలుగు గంటలకే నిద్రలేపుతు న్నారు. అంటే వారు కేవలం నాలుగిన్నర గంటలు మాత్రమే నిద్రపోతున్నారు.కనీసం ఎనిమిది తొమ్మిది గంటలు నిద్రపోతే తప్ప మెదడు చురుగ్గా పని చేయదు. ఉదయం పాలు ఇచ్చి,పావుగంట ధ్యానం చేయించినంత మాత్రాన నిద్రలేమిని తగ్గించలేము. దీర్ఘకాలం నిద్రలేమికి గురయిన వారిలో మానసిక ఒత్తిడి, డిప్రెషన్,ఇతర రుగ్మతలు తలెత్తే ప్రమాదం ఉంది.కాబట్టి అన్ని సౌకర్యాలతో పాటు తగిన నిద్ర, విశ్రాంతి సమకూర్చితే ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుందని గుర్తించండి.

## పర్లేదు.. ఏడవనివ్వండి !

ఏదైనా కావాలి అని పిల్లలు ఏడవడం ఆలస్యం.. 'అమ్మమ్మా.. వద్దమ్మా' అని బతిమాలేస్తాం. అన్నం తిననానో మరింకెలాగో



మొండికేస్తే చాలు కోరిందల్లా తెచ్చి చేతిలోపెడతాం. ఇలాగైతే వాటి విలువ వాళ్లకెలా తెలుస్తుంది? కాబట్టి.. కిందపడో ఏదైనా గాయం తగిలో ఏడుస్తుంటే వాళ్ల ధ్యాస మళ్లించాలిసందే. బుజ్జగించి ఏడుపు ఆపేలా చూడాల్సిందే. వద్దన్న పనిచేసో.. లేదన్న వస్తువు కావాలనో ఏడుస్తోంటే మాత్రం వాళ్లనలా వదిలేయండి. మనసు చివుక్కుమన్నా.. ఆ గోలకి తల నొప్పి వచ్చినా పట్టించుకోవద్దు. అప్పుడే భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం, తమని తాము సంభాళించుకోవడం వంటివి పిల్లలకు తెలుస్తాయి. అలాగే ప్రతి చిన్నదానికీ ఏడుపే పరిష్కారం కాదని తెలుస్తుంది. ఇక అలక! వాళ్లకి వాళ్ల హాని తలపెట్టుకోవడం, ఇంట్లో వస్తువులను పగులుకొట్టడం వంటివి చేయనంతవరకూ దాన్నీ పట్టించుకోవాల్సిన పనిలేదు. అలాగని అలా చేస్తే ఇవ్వమనీ కాదు. వారించాలి, ఆపడానికి ప్రయత్నించాలి. అంతేకానీ అడిగింది ఇవొవ్వద్దు. అలాకాకుండా అన్నం తినకున్నా, మాట్లాడకుండా కూర్చున్నా, కిందపడి ఏడుస్తున్నా పట్టించుకోవద్దు. లేదంటే 'ఇలా చేస్తేనే కావాల్సినవి వస్తా'యన్న భ్రమలోకి వెళ్లిపోతారు. తీరా పెద్దయ్యాక మార్చాలన్నా కష్టమే కాబట్టి, వదిలేయండి. అంతకుముందు ఇస్తానన్నవీ ఇవ్వొద్దు. అప్పుడు గోలచేస్తే అడిగినవి రాకపోగా.. వచ్చేవీ దక్కకుండా పోతాయని అర్థమవుతుంది.

## ఇంట్లో తమలపాకు ..

హృదయాకారంలో పచ్చగా నిగనిగలాడే తమల పాకులు తెలియనివారుండరంటే అతిశయోకి కాదేమో, వీటికి ఔషధగుణాలే కాదు, సాంస్కృతిక ప్రాధాన్యమూ ఎక్కువే. మరి ఇంకేం, దీన్ని పెంచే విధానమే కాదు, మరెన్నో ఆసక్తికర విషయాలూ తెలుసుకుందామా!

తమలపాకుల్నే నాగవల్లి ఆకులనీ పిలుస్తారు. దక్షిణాసియా మొత్తం విరివిగా కనిపించే ఈ మొక్కను ఒక్కసారి నాటితే చాలు ఏళ్ల బతికేస్తుంది. దీన్ని ఆంగ్లంలో బీటల్ అని పిలుస్తారు. ఇది తమిళంలో వెట్టిల అనే పదం నుంచి వచ్చింది. దీనికి మూలం పోర్చుగీసు భాషట. తమలపాకుల్ని ఉత్తర భారతంలో పానా ఆకులుగా పిలుస్తారు. హిందూ సంస్కృతి పూజల్లో, శుభ సందర్భాల్లో వీటిది అగ్రస్థానం. ఈ మొక్కను నాటడానికి నీరు నిలవని సారవంతమైన మట్టి అవసరం. అయితే, నేల పొడిబారకుండా తేమగా ఉంచుకోవడమూ ముఖ్యమే. కొద్దిగా ఆమ్లతత్వం ఉంటే ఇవి చక్కగా ఎదుగుతాయి. ఇది పెప్పర్ కుటుంబానికి చెందినది కావడంతో మాస్ పోల్స్, ఎత్తైన చెట్లు, గ్రిల్స్ వంటివాటిపైకి సులువుగా ఎగబాకుతుంది.



**సులువుగా పెరుగుతుందిలా...** తమలపాకు మొక్కను నాటితే ఎక్కువ శ్రద్ధ పెట్టాలేమా అన్న భయం అక్కర్లేదు. దీన్ని పెంచేందుకు నీరు నిలవని సారవంతమైన మట్టి అవసరం. నీళ్లూ రోజు పోయాలి. తేమ నిలిచి ఉండేందుకు మొక్క చుట్టూ ఉన్న మట్టిలో కోకోపీట్ కలిపితే సరి. దీనికి ప్రత్యక్ష సూర్యకాంతి అవసరం లేదు. నీడలోనూ ఆరోగ్యంగానే ఎదుగుతుంది. తమలపాకు మొక్కకు ఎరువుల అవసరం పెద్దగా లేకపోయినా పెద్దగా, నాణ్యంగా ఆకులు రావాలంటే మాత్రం ప్రతి ఇరవై రోజులకోసారి నైట్రోజన్ ఎక్కువగా ఉండే ఫెర్టిలైజర్‌ని వేయాలి. దీన్ని కొమ్మ కత్తిరింపుల ద్వారానూ పెంచుకోవచ్చు.

ఎండిన కొమ్మలు, కింది భాగంలో ఉన్నవి తీసేస్తూ ఉంటే పైవి నిగనిగలాడుతూ వస్తాయి. ఇక, చీడపీడల విషయానికి వస్తే తెల్లదోమ కనిపిస్తే.. చెంచా వేపనూనెను లీటరు నీటిలో కలిపి స్ప్రే చేస్తే సరి. ఎక్కడైనా ఆయిలీ ప్యాచెస్ కనిపిస్తే ప్రూనింగ్ చేసేయండి చాలు.

**ఎన్నెన్నో ప్రయోజనాలు :** తమలపాకుల్లో కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ,సి,లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఫైబర్ కూడా ఎక్కువే నూనెలు, ఇతర పదార్థాలు ఆక్సీకరణకు గురై చెడిపోవడాన్ని ర్యాన్సిడిటీ అంటారు. ఈ ప్రక్రియను తమలపాకు అడ్డుకుంటుంది. నువ్వుల నూనె, ఆవనూనె, వేరుశనగనూనెలు పాడవకుండా వాటిల్లో ఓ తమలపాకు వేసి నిల్వ చేస్తే సరి.




# ప్రిన్స్, నరేష్ అగస్త్య పర్‌ఫార్మెన్స్ 'కలి'



యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా కలి. ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా ఈ నెల 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర విశేషాలను తన ఇంటర్వ్యూలో తెలిపారు చిత్ర సమర్పకులు కె.రాఘవేంద్ర రెడ్డి. తెలుగు చిత్ర పరిశ్రమలో పాత్రికేయుడిగా, పిఆర్ఒగా మూవీ రైట్స్ కన్సల్టెంట్‌గా, రచయితగా పాతికేళ్లుగా జర్నీ చేస్తున్నాను. ఈ క్రమంలో నా మనసుకు నచ్చిన కథలు విన్నప్పుడు వాటికి చిత్ర సమర్పకుడిగా పనిచేశాను. గతంలో అలాంటి సిత్రాలు అనే సినిమాకు ప్రెజెంటర్‌గా వ్యవహరించారు. కలి సినిమా కథ విన్నప్పుడు బాగా ఇంప్రెస్ అయ్యి ఈ మూవీకి వర్క్ చేయడం జరిగింది. కరోనా పాండమిక్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలకు పాల్పడే వారి సంఖ్య పెరిగింది. మన దేశంలో కూడా ఇది ఎక్కువగా ఉంది. ఆత్మహత్య ప్రయత్నం చేసినప్పుడు ఎవరైనా అడ్డుకుని, వారికి ఆ ఆలోచనను దూరం చేస్తే బాగుంటుంది. ఆత్మహత్య చేసుకోవాలని అనుకునేవారికి మరోసారి అలాంటి ఆలోచనలు రావు. దర్శకుడు శివ శేషు ఈ పాయింట్‌తో కలి సినిమా కథ రాసుకున్నాడు. కథ విన్నప్పుడు నాకు కొత్తగా అనిపించింది. ఇలాంటి నేపథ్యంతో సినిమా ఎవరూ చేయలేదనిపించింది. నేపథ్యం కొత్తగా ఉంది. కలి లాంటి సినిమా చేస్తే మనకూ పేరొస్తుందని అనిపించింది. ఈ సినిమాకు ప్రెజెంటర్‌గా వ్యవహరించారు. థియేటర్స్ మల్టీప్లెక్స్‌లతో పాటు ఒటిటిలోనూ ఆదరణ పొందేలా మా సినిమా ఎవరూ చేయలేదనిపించింది. నేపథ్యం కొత్తగా ఉంది. కలి లాంటి సినిమా చేస్తే వరకూ పేరొస్తుందని అనిపించింది. కలి సినిమా ట్రైలర్ రిలీజ్ అయ్యాక చాలా మంది దగ్గర నుంచి ప్రశంసలు వచ్చాయి. కలి సినిమా టీజర్‌ను కల్కి దర్శకుడు నాగ్ అశ్విన్ రిలీజ్‌చేశారు. ప్రభాస్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దాంతో ఒక్కసారిగా మా సినిమా అందరికీ రీచ్ అయ్యింది. ట్రైలర్ దర్శకుడు ప్రశాంత్ వర్మ రిలీజ్ చేశారు. ట్రైలర్ రిలీజ్ తర్వాత ఒటిటి సహా బిజినెస్ ఎంక్వయిరీస్ జరిగాయి. ఆ వివరాలు మూవీ రిలీజ్ తర్వాత చెబుతాం. ప్రిన్స్, నరేష్ అగస్త్య ప్రతిభ గత నటులు. ఇప్పటికే పలు చిత్రాలతో వారు ప్రూవ్ చేసుకున్నారు.

# పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో 'దీక్ష'


ఆర్.కె.ఫిలింస్, స్నిగ్ధ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రముఖ దర్శక, నిర్మాత, తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం దీక్ష. పినిశెట్టి అశోక్ కుమార్, ఆర్.కె.గౌడ్ నిర్మాతలు. కిరణ్ కుమార్, అలేఖ్యరెడ్డి జంటగా నటిస్తున్నారు. తాజాగా జరిగిన కార్యక్రమంలో ఈ చిత్ర ప్రోగ్రెస్‌ను తెలిపారు దర్శక నిర్మాత ఆర్‌కె గౌడ్. ఈ సందర్భంగా దర్శక నిర్మాత ఆర్.కె.గౌడ్ మాట్లాడుతూ, మా దీక్ష సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, గ్రాఫిక్ వర్క్, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో 5 పాటలున్నాయి. సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ అద్భుతమైన మ్యూజిక్ అందించారు. మంచి కంటెంట్ ఉన్న సినిమా. అక్సఖాన్ స్పెషల్ సాంగ్‌లో అద్భుతమైన డాన్స్ చేసింది. జెవి ఆర్ మంచి క్యారెక్టర్‌లో నటించారు. దీక్ష ఉంటే ఏదైనా సాధించగలం అనే పాయింట్‌తో మూవీని తెరకెక్కించాం. ఈ పాయింట్ ప్రతి ఒక్క ప్రేక్షకుడికి కనెక్ట్ అవుతుంది. ఎందుంటే మన లైఫ్‌లో కూడా ఏదో ఒకటి సాధించాలనే తపనతోనే ఉంటాయి. ఈ మూవీలో హీరో కిరణ్ పర్‌ఫార్మెన్స్ ఆకట్టుకుంటుంది. ఆయనకు హీరోగా మంచి పేరు తెచ్చే చిత్ర మిది. మా ప్రొడ్యూసర్ అశోక్ కుమార్ వెనకుండి మమ్మల్ని నడిపిస్తున్నారు. ఆయనకు థాంక్స్ చెబుతున్నా అన్నారు. నటి అక్సాఖాన్ మాట్లాడుతూ, దీక్ష సినిమాలో మంచి క్యారెక్టర్ చేశాను. మంచి కాన్సెప్ట్ ఉన్న మూవీ ఇది. ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన ఆర్కే గౌడ్‌కి థాంక్స్. ఈ చిత్రంతో పాటు 18 భాషల్లో వస్తున్న మహిళా కబడ్డీ మూవీలోనూ ఆర్కే గౌడ్ అవకాశం ఇచ్చినందుకు సంతోషంగా ఉంది అన్నారు. నటుడు జెవిఆర్ మాట్లాడుతూ దీక్ష సినిమాలో ప్రిన్సిపాల్‌గా మంచి క్యారెక్టర్ చేశాను. కామెడీ, సీరియస్ కలగలసిన పాత్ర నాది. డైరెక్టర్ ఆర్‌కె గౌడ్ నాకు గొప్పపాత్రలో నటించే అవకాశం ఇచ్చారు. కొత్త పాత నటీనటులతో రూపొందుతున్న ఈచిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు.






# 'రష్మిక మందన్నా'కు సల్మాన్‌ఖాన్‌తో ఛాన్స్

క్యూట్ లుక్‌లో కాక పుట్టించేలా అడ్వాటైజ్‌మెంట్ అలా చేయగలిగింది కాబట్టి నేడు సల్మాన్ ఖాన్‌తో ఛాన్స్ అందుకుంది. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హాట్ అప్పిరియన్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు బాలీవుడ్‌కి వెళ్లిన నాటి నుంచి తనలో కొత్త యాంగిల్‌ని బయటకు తీసింది. అక్కడ కల్చర్‌కి తగ్గట్టు మూవ్ అవుతుంది. నార్త్ భామల నుంచి పోటీని తట్టుకుని మార్కెట్‌లో నిలబడలంటే ఆ మాత్రం తప్పని సరి. అలా చేయ గలిగింది కాబట్టి నేడు సల్మాన్‌ఖాన్ తో ఛాన్స్ అందుకుంది. స్టార్స్ చిత్రాల్లో భాగమవుతుంది. అప్పటి నుంచి సోషల్ మీడియా యాక్టివిటీని మరింత స్పీడప్ చేసింది. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో ట్రెండ్‌కి తెరతీస్తుంది. తాజాగా అమ్మడు క్యూట్ లుక్ ఫోటోలు కొన్ని షేర్ చేసింది. జర్నీ చేస్తూ క్యాబిన్ నుంచి ఫోటోలు పంచుకుంది. ఇందులో అమ్మడు తన మార్క్ చేష్టలతో అలరించింది. రెండు చేతుల వెళ్లను కలిపి లవ్ సింబల్ చేసింది. ముఖం నుంచి రకరకాల హావభావాలు ఒలికించింది.



# 'శ్వాగ్' సక్సెస్ ఇస్తుంది: నిర్మాత టిజి విశ్వప్రసాద్

కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ శ్వాగ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. శ్వాగ్ అక్టోబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌ఆ నిర్వహించారు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ, అందరికీ వెల్ కమ్. శ్వాగ్ సినిమా రాజ రాజ చోరఎడింగ్‌కి వచ్చినప్పుడు చేద్దామని అనుకున్నాం. హసిత్ అరేడు నెలల తర్వాత స్క్రిప్ట పూర్తి చేసి చెప్పాడు. కథ విని ఆశ్యర్యపోయా అన్నారు. నిర్మాత టిజి విశ్వప్రసాద్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ప్రతి సినిమాకి ఒక కమర్షియల్‌మీటర్, స్పాన్‌ఉంటుంది. ఒక్కొక్కసారి కంటెంట్ ఉన్నప్పుడు, మార్కెట్‌కి మించిన స్పాన్ ఉన్నప్పుడు చేసి సినిమాలు కొన్ని ఉంటాయి. అలా చేసిన వాటిలో మాకు గూఢచారి, ఓ బేబీ, కార్తికేయ2 చాలా పెద్ద సక్సెస్ ఇచ్చాయి. శ్వాగ్ కూడా లాంటి కేటగిరీలోకి వస్తుంది అన్నారు. హీరోయిన్ రీతు వర్మ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. శ్వాగ్ లాంటి మంచి కథని నమ్మి సినిమాని నిర్మించిన మానిర్మాత విశ్వప్రసాద్‌కి థాంక్‌యూ అన్నారు. మూవీ డైరెక్టర్ హసిత్ గోలి మాట్లాడుతూ, శ్రీ విష్ణు, వివేక్ నాకు గురు సమానులు. వాళ్ల సపోర్ట్‌తోనే ఈ జర్నీ కంటిన్యూ చేస్తున్నాను అన్నారు. డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మాట్లాడుతూ, రాజ రాజ చోరా సినిమా జరుగుతున్నప్పుడే మంచి విజయం సాధిస్తుందని విశ్వకి చెప్పాను. శ్వాగ్ సినిమా కూడా చాలా మంచి హిట్ చొట్టబోతుంది అన్నారు. హీరోయిన్ దక్ష మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన నిర్మాత విశ్వ ప్రసాద్‌కి థాంక్‌యూ అన్నారు. డైరెక్టర్ అను దీప్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. శ్రీ విష్ణు ఎప్పటికప్పుడు వైవిధ్యమైన సినిమాలు చేస్తున్నారు. శ్వాగ్‌లో ఆయన గెటప్స్ చాలా బావున్నాయి ఈ సినిమా మరో హిట్ కావాలి.

# 'దేవర' లో అనిరుద్ మ్యూజిక్‌కి పాజిటివ్ రెస్పాన్స్



సినిమాలో సాంగ్స్ మాత్రం హిట్ అయ్యాయి. మరల చాలా గ్యాప్ తర్వాత తాజాగా దేవర సినిమాతో అనిరుద్ తెలుగు ప్రేక్షకులకి తన సంగీతం రుచి చూపించారు. ఈ సినిమాలో సాంగ్స్, బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌కి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. దేవర మరో రైటర్ వర్క్ చేశాడా? కథ కొంత వీక్‌గా ఉన్నా అనిరుద్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌తో సినిమాకి హైప్ వచ్చిందనే టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం తెలుగులో విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పాన్ ఇండియా మూవీకి అనిరుద్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇదిలా ఉండగా అనిరుద్ మరోసారి నేచురల్ నానితో వర్క్‌చేయబోతున్నాడని టాక్ వినిపిస్తోంది. నాని హీరోగా శ్రీకాంత్ ఓదేల దర్శకత్వంలో వచ్చిన దసరా ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికీ తెలిసందే. హరిహర వీరమల్లు మళ్లీ అదే జరిగిందా? మరోసారి వీరిద్దరి కాంబోలో సినిమా తెరకెక్కబోతోంది. ఇప్పటికే నాని ఈ సినిమాపై క్లారిటీ ఇచ్చేశాడు. ప్రస్తుతం చేస్తోన్న హిట్3 కంప్లీట్ అయిన వెంటనే శ్రీకాంత్ ఓదేల దర్శకత్వంలో మూవీ సెట్స్‌పైకి వెళ్తుందని చెప్పారు. ప్రస్తుతం ఈ మూవీ ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. దసరాకి మించిన ఇంటరెస్టింగ్ కథాంశంతో శ్రీకాంత్ ఓదేల నానితో నెక్స్ట్ మూవీ చేయబోతున్నట్లు స్పష్టం చేశాడు. ఇదిలా ఉండగా, ఈ మూవీకి మ్యూజిక్ డైరెక్టర్‌గా అనిరుద్‌ని కన్ఫర్మ్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలో దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావొచ్చని అంటున్నారు.




# 'ఫణి' టైటిల్ లాంచ్

టాలెంటెడ్ డైరెక్టర్ డాక్టర్ విఎన్ ఆదిత్య రూపొందిస్తున్న పాన్ ఇండియా సినిమాకు ఫణి అనే టైటిల్ ఖారారు చేశారు. ఈ థ్రిల్లర్ సినిమాను ఒ.ఎం.జి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎయు అండ్ ఐ స్టూడియో సమర్పణలో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఫణి సినిమాలో బ్యూటిఫుల్ హీరోయిన్ కేథరీన్ ట్రెసా లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఫణి సినిమాను విడుదల చేయబోతున్నారు. తాజాగా ఫణి సినిమా టైటిల్ ఒ.ఎం.జి ప్రొడక్షన్స్ బ్యానర్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం అమెరికాలోని డల్లాస్‌లో జరిగింది. ఫణి సినిమా టైటిల్‌ను డాక్టర్ తోటకూర ప్రసాద్‌లాంచ్ చేయగా, ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర బ్యానర్ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, డాక్టర్ ఇస్మాయిల్ సుహైల్ పెనుగొండ అతిథులుగా పాల్గొని ఫణి సినిమా టీమ్‌కు తమ బెస్ట్ విశెష్ అందించారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్, నిర్మాత డా.మీనాక్షి అనిపిండి మాట్లాడుతూ నేను ఇప్పటి వరకూ మీకు బాగా మ్యూజిక్ చేస్తారని, పాటలు పాడతానని తెలుసు. ఫణి సినిమాతో విఎన్ ఆదిత్య దర్శకత్వంలో మా ఒ.ఎం.జి ప్రొడక్షన్ బ్యానర్‌పై తొలి ప్రయత్నం చేస్తున్నాము అన్నారు. యాక్టర్ మహేశ్ శ్రీరామ్ మాట్లాడుతూ, ఫణి మూవీలో నటించే అవకావం రావడం అదృష్టంగా భావిస్తున్నా. డాక్టర్ విఎన్ ఆదిత్య దర్శకత్వంలో నటించడం ఎంతో సంతోషంగా ఉంది. ఆయన సినిమాలను మనం ఎంత గానో ఇష్టపడతాం అన్నారు. నటీ నేహాకృష్ణ మాట్లాడుతూ, ఫణి మూవీ టైటిల్ లాంచ్‌కు వచ్చిన మీ అందరికీ థాంక్స్. మీరు మా మూవీకి ఇలాగే సపోర్ట్ అందిస్తూ ఉండాలి. ఫణి మూవీతో నాకు నటిగా మంచి గుర్తింపు వస్తుందని ఆశిస్తున్నా అన్నారు. అతిథిగా వచ్చిన ప్రొడ్యూసర్ అనిల్ సుంకర మాట్లాడుతూ, ఒ.ఎం.జి ప్రొడక్షన్స్ టాలీవుడ్ మూవీమేకింగ్ లోకిరావడం హ్యాపీగాఉంది. ఈ రోజు 90 శాతం టాలీవుడ్ మూవీ ప్రొడక్షన్ చేస్తున్నది అమెరికాలో ఉంటున్న తెలుగు ప్రొడ్యూసర్సే. ఫణి మూవీ టైటిల్ బాగుంది అన్నారు. హీరోయిన్ కేథరీన్ ట్రెసా మాట్లాడుతూ ఫణి మూవీ కథ విన్న వెంటనే ఈ మూవీ చేస్తానని చెప్పాను. కథ నన్ను అంతగా ఇంప్రెస్ చేసింది. నా కెరీర్‌లో చేస్తున్న ఛాలెంజింగ్ క్యారెక్టర్ ఇదేనని చెప్పగలను. దర్శకుడు డాక్టర్ విఎన్ ఆదిత్యతో వర్క్ చేయడం వండర్ ఫుల్ ఎక్స్‌పిరియన్స్ ఇచ్చింది అన్నారు. డైరెక్టర్ డాక్టర్ విఎన్ ఆదిత్య మాట్లాడుతూ, ఫణి మూవీ టైటిల్ లాంచ్ చేసిన డాక్టర్ తోటకూర ప్రసాద్‌కి, బ్యానర్ లాంచ్ చేసిన ప్రొడ్యూసర్ అనిల్ సుంకర్ కి, ఇతర గెస్ట్‌లు అందరికీ థాంక్స్. మీనాక్షి మ్యూజిక్ డైరెక్టర్‌గా నాకు బాగా తెలుసు. తను సినిమా ప్రొడ్యూస్ చేస్తానని అన్నప్పుడు ముందు ఒక షార్ట్ ఫిలిం చేయి, ప్రొడ్యూసర్ ఇబ్బందులు తెలుస్తాయి అన్నాను. కథ చెప్పండి అంది. అలా ఒక కథ చెప్పి సాయంత్రమే షూటింగ్ అంటే వెంటనే ఏర్పాట్లు చేసింది. అప్పుడు అనుకున్నా తను ప్రొడ్యూసర్‌గా రాణిస్తుందని ఫణి సినిమాకథ చెప్పగానే కేథరీన్ నాకు బాగా నచ్చింది అన్నారు. నిర్మాత డాక్టర్ మీనాక్షి అనిపిండి త్వరలోనే వాకో సిటీలో తను నిర్మించబోయే ఫిష్ ఐ స్టూడియో బ్రోచర్‌ని మాస్టర్ ధన్విన్ పాకా, మాస్టర్ శ్రీకర్ కల్లూర ఆవిష్కరించారు.



# 'సత్యం సుందరం' సక్సెస్ మీట్

హీరో కార్తీ, అరవింద్ స్వామి లేటెస్ట్ బస్టర్ హిట్ సత్యం సుందరం. 96 ఫేమ్ సి ప్రేమ్ దర్శకత్వంలో, 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక ఈ చిత్రాన్ని నిర్మించారు. ఏసియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. సెప్టెంబర్ 28న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులు, విమర్శకుల ప్రసంశలు అందుకొని యూని మాస్ బ్లాక్ బస్టర్ విజయంతో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా టీం సక్సెస్ మీట్‌ని నిర్వహించింది. సక్సెస్ మీట్‌లో హీరో కార్తీ మాట్లాడుతూ ఇది సక్సెస్ మీట్‌లా లేదు. ఫ్యామిలీ ఫంక్షన్‌లా ఉంది. మీరంతా ఎంతో ప్రేమతో అప్రిషియేట్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మంచి సినిమాలు చేసినప్పుడు అప్రిషియేట్ చేస్తారు. కానీ సత్యం సుందరంకు ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమ కొత్త అనుభూతిని ఇచ్చింది. ఇంతప్రేమని ఇస్తున్న అందరికీ థాంక్ యూ. మీరు చూపించిన లవ్‌కి చాలా ఎమోషనల్ అయ్యాను. ముందుగా కె విశ్వనాథ్, బాలచందర్, కమల్‌హాసన్, దాసరి లాంటి గొప్పవారికి థాంక్స్ అన్నారు. డైరెక్టర్ సి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, అందరికీ థాంక్ యూ సో మచ్. ఈ సినిమాకి మీడియా, ప్రేక్షకులు ఇచ్చిన అప్రిషియేషన్స్ నాకు చాలా కొత్త అనుభూతిని ఇచ్చాయి. ఈ సినిమా కార్తిపై మీరు చూపిస్తున్న ప్రేమకు థాంక్ యూ. ఆర్య, జడగం సినిమాలతో తెలుగులోనే కెరీర్ మొదలుపెట్టాను. తెలుగు నా సెకండ్ హోమ్. అందరికీ థాంక్ యూ అన్నారు. హీరోయిన్ శ్రీ దివ్య మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సినిమాకి మీడియా ఇన్ని మంచి ప్రసంశలు రావడం చాలా బావుంది. సినిమాని ఇంత సక్సెస్ చేసిన ఆడియన్స్‌కి థాంక్ యూ. ఆడియన్స్ చూసి సక్సెస్ చేస్తేనే ఇలాంటి బ్యూటీఫుల్ ఫిలిమ్స్ ఇంకా వస్తాయి. కార్తితో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. మా డైరెక్టర్‌గా ఐ ఫీస్ట్ లా సినిమా చేశారు. మా సినిమాకి వర్క్ చేసిన అందరికీ థాంక్ యూ అన్నారు. రాకేందు మౌళి మాట్లాడుతూ, ఈ సినిమాని ఇంత మంచి సక్సెస్ చేసిన మీడియా, ఆడియన్స్‌కి థాంక్ యూ. ఈ సినిమా ఇచ్చిన కార్తి, సూర్య, జ్యోతికకి థాంక్ యూ. ఈ సినిమాలో భాగం కావడం చాలా ఆనందంగా అనిపించింది. తెలుగు ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టు ఈ సినిమా చూపించాలని డైరెక్టర్‌కి ఒక ఎడిట్ అడిగాను. దానిని అంగీకరించిన ఆయనకు థాంక్ యూ. చాలా మంచి సినిమా ఇది.



## ప్రతి తండా, బస్తీ, గూడాలలో సభ్యత్వ నమోదు చేయాలి

### బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.కళ్యాణ నాయక్

**హైదరాబాద్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రతి తండాలో, బస్తీ, గూడాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టాలని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు కళ్యాణ నాయక్ కార్యకర్తలకు సూచించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో బిజెపి గిరిజన మోర్చా ఆధ్వర్యంలో అక్టోబరు 15వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాలను చేప ట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కళ్యాణ నాయక్ మాట్లాడుతూ తండాలు, గూడాలు, బస్తీలు గిరిజన ప్రాంతాలలోతెలంగాణ వ్యాప్తంగా 500 సభ్యత్వ నమోదు క్యాంపులను ప్రారంభిస్తా మన్నారు. ఈ సందర్భంగా అన్ని ప్రాంతాలలో తిరిగి సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పధాధికారులు, జిల్లా అధ్యక్షులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

## డిజిపి కార్యాలయంలో జాతిపిత జయంతి

### మహాత్ముడి చిత్ర పటానికి నివాళులర్పించిన మహేష్ భగవత్



బుధవారం డిజిపి కార్యాలయంలో జరిగిన జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలు డిజిపి కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్ జాతిపిత చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రపంచ చరిత్రలో గొప్పనాయకుల్లో మహాత్మా గాంధీ ఒకరని ఆయన కొనియాడారు. అహింసను ఆయుధంగా వాడి దేశానికి స్వాతంత్రం సాధించడంలో తనదైన పోరాటం కనబరిచారని మహేష్ భగవత్ తెలిపారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా అప్పట్లో జాతిపిత అడుగు జాడల్లో అందరు నడిచారని ఆయన అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల నాయకులకు జా తిపిత ప్రేరణగా నిలిచారని ఆయన వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐజి రమణ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జాతిపితకు బిజెఎల్పీనేత మహేశ్వర్‌రెడ్డి నివాళి

**హైదరాబాద్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆయనకు నివాళులు అర్పించారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అహింస మార్గాన్ని చూపించి,ఆచరించి, ప్రపంచానికే శాంతి దూతగా నిలిచిన మహాత్మగాంధీ సిద్ధాంతాలు, ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడు స్ఫూర్తిని స్తాయన్నారు. సత్యం,సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతోనే బపూజీ జీవితం గడిచిందని మహాత్ముడి సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

## అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేద్దాం

### మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో మహేష్‌కుమార్‌గౌడ్



బుధవారం గాంధీ భవన్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మహేష్

**హైదరాబాద్,అక్టోబరు 2,ప్రభాత వార్త:** ఆరోగ్య తెలంగాణ నిర్మాణంకు బాపూజీ ఆశయాలతో అడుగేద్దామని సత్యనిష్ఠతో అహింసతో అణగారి నవర్గాల అభివృద్దికి కృషి చేద్దామని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో మహాత్మాగాంధీ భారత రెండవ ప్రధాని లాల్ బహద్దూర్ శాస్త్రీ జయంతిని ఘనంగా జరిపారు. మహేష్ కుమార్‌తోపాటు మంత్రి పొన్నం ప్రభాకర్, కొండసురేఖ ఎంపి అనిల్‌క మార్ యాదవ్, విప్ లక్ష్మణ్ కుమారు కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి మెట్టు సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. సేవాదళ్ అధ్యక్షుడు జితేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని లాంఛనంగా మహేష్‌కుమార్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం గాంధీభవన్ రెనోవా ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన మెగా హెల్త్‌క్యాంపును ప్రారంభించారు. ఈశిబిరంలో రెనోవా డైరెక్టర్ నగేష్ మాజీ ఎంపి హనుమం తరావు, తదితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఒకే రాష్ట్రం ఒకేకార్డు ద్వారా అందులో ప్రజలహెల్త్ ప్రొఫైల్ కూడా నిర్వహిస్తామని తెలిపారు.

## వరద నష్టంలో తెలంగాణకు మొక్కుబడి సాయం

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** ఇటీవల తెలంగాణలో కురిసిన అతి భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో భారీగా ప్రాణ, ఆస్థి నష్టం సంభవించింది. అయితే ఈ నష్టం నుండి రాష్ట్రాన్ని ఆదుకోవడంలో కేంద్రం మొండి చెయ్యి చూపించిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నష్టం కొండంత, సాయం గోరంత అన్న చందంగా తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపింది. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా 10,320.72 కోట్ల రూపాయల మేర భారీగా నష్టం సంభవించింది. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ ఈ స్థాయిలో భీకర వరదలు రాలేదని, ఈ నేపథ్యంలో జరిగిన నష్టం నుండి ఆదుకుంటుందని కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఆశలు పెట్టుకుంది. కానీ వాటన్నింటినీ నీరు గారుస్తూ కేంద్రం రాష్ట్రానికి మొండి చెయ్యి చూపించింది. అయితే కేంద్రం మాత్రం జాతీయ విపత్తుల సహాయ నిధి నుండి కేవలం 416.8 కోట్ల రూపాయల మొక్కుబడి ఆర్థిక సాయాన్ని తెలంగాణకు విడుదల చేసింది. కేంద్రం తాజాగా విడుతల చేసిన ఈ ఆర్థిక సాయం ఏ మూలకూ సరిపోదని ప్రభుత్వ అధికారవర్గాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. కాగా మంగళవారం విడుదల చేసిన జాతీయ విపత్తుల సహాయ నిధి నుండి బిజెపి, ఎన్డీయే పాలిత రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, అస్సాం, బీహార్, గుజరాత్‌లకు అధిక నిధులు అందించింది. విపక్షాల పాలనలో ఉన్న తెలంగాణ,కేరళ, హిమాచల్‌ప్రదేశ్ తదితర రాష్ట్రాలకు నిధుల విడుదల చేయడంలో వివక్ష చూపిందనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.

## స్నేహితుని మోసగించిన ముగ్గురికి రిమాండ్



మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసిన నిందితులు

**హైదరాబాద్ (బోడుప్పల్), అక్టోబర్ 2 ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలో ఉద్యోగం ఇపిస్తామని స్నేహితుని కుటుంబాన్ని మోసం చేసిన ఐదుగురు నిందితులలో ముగ్గురిని మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం మావురపు గోపాల్ అతని భార్య శ్రావణి మేడిపల్లి ఓం విహార్ కాలనీలో ఉంటున్నారు. గోపాల్ స్నేహితులు వనస్థలిపురం నివాసి బూసి ప్రవీణ్ సాయి. శాలిబండ నివాసి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇసిఐఎల్‌కు చెందిన వంచ ప్రవీణ్ రెడ్డి, వేణు, సంజీవలు తమకు పెద్ద రాజకీయ నాయకులతో పరిచయాలు ఉన్నాయని గోపాల్ భార్య శ్రావణికి రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పారు. ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్ చూపించి 8 లక్షల రూపాయలు తీసుకున్నారు. మోసపోయామని తెలుసుకున్న గోపాల్ దంపతులు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు బుధవారం రోజు పీర్జాదిగూడ కమాన్ వద్ద బూసి ప్రవీణ్ సాయి, కిరణ్ కుమార్‌రెడ్డి, వంచ ప్రవీణ్ రెడ్డిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక కారు, మూడు సెల్ ఫోన్లు, ఒక గ్రీన్ పెన్, కలర్ ప్రింటెడ్ ఫేక్ అపాయింట్‌మెంట్ ఆర్డర్‌ను సీజ్ చేశారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించారు. బూసి ప్రవీణ్ సాయి అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో భూమి విషయంలో మోసం చేసినందుకు గాను గతంలో పోలీసులు జైలుకు పంపారు.

## ఆ అంగన్వాడీలకు నాసి రకం ఆహారం

**హైదరాబాద్,అక్టోబరు2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాలకు నాసికరం ఆహారం సరఫరా అవుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాలింతలు, గర్భిణులతో పాటు, చిన్నారుల కోసం ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారం తింటే తినండి లేదంటే పొండి అన్నట్లు సాగుతోంది. చేసేది ఏమీ లేక అంగన్వాడీ టీచర్లు ఇబ్బందులు పడుతున్నారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరాచేసే సరుకుల పంపిణీలో గుత్తేదారుల ఇష్టారాజ్యమైంది. ప్రధానంగా పలు కేంద్రాలకు కుళ్లిన కోడిగుడ్ల సరఫరా అవుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పోషక విలువలు అందించడం కోసం అంగన్వాడీల ద్వారా గర్భిణులు, బాలింతలతో పాటు, చిన్నారులకు అందించే గుడ్ల సరఫరాలో కొందరు కాంట్రాక్టర్లు కక్కుర్తి పడుతున్నారు. కుళ్లిన, గడువు ముగిసి పాడైపోయిన గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఫలితంగా లబ్దిదారుల్లో పోషక విలువలు లోపిస్తునట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో ప్రభుత్వం విడుదల చేసే నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. కాగా పలు చోట్ల గుత్తేదారులు సరఫరా చేసే సరుకుల నాణ్యతను జిల్లా స్థాయిల్లో పరిశీలించే వ్యవస్థ లేదు. సరుకుల నాణ్యతను పరిశీలించకుండా వడ్డించడంతో దాని ప్రభావం మాతా శిశువులపై తీవ్రగా చూపుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# హైడ్రాకు, రాహుల్‌కు ఏం సంబంధం?

### కెటిఆర్‌కు కామన్‌సెన్స్ ఉందా?: టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

### 317 జివో తెచ్చినోళ్లే ప్రభుత్వంపై విమర్శలా: మంత్రి పొన్నం విసుర్లు

**హైదరాబాద్, అక్టోబరు2,ప్రభాతవార్త:** హైడ్రాకు, రాహుల్ గాంధీకి ఏం సంబంధం ఇంతకు కెటిఆర్‌కు కామన్‌సెన్స్ ఉందా అని టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గాంధీభవన్‌లో మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఏఐసిసి కావొచ్చు, టిపిసిసి కావొచ్చు రాష్ట్ర పరిపాలనలో జోక్యం చేసుకోదని పార్టీ వేరు ప్రభుత్వాలు వేరని అయన స్పష్టం చేశారు. హైడ్రా విషయంలో రాహుల్‌గాంధీపై కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు.బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 800 చెరువులు కబ్జా చేశారని అందువల్లే కూల్చివేతలపై భయపడుతన్నారని మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మూసీ నది డిపిఆర్ ఇంకా తయారు కానప్పుడు అవినీతి ఎలా జరుగుతుందని ఫైర్ అయ్యారు. మూసి ప్రవాహాన్ని అడ్డుగా ఉన్నవాటిని తొలగిస్తున్నట్లు చెప్పారు. ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో ఉన్న వాటిని హైడ్రా కూల్చివేస్తుందని, మూసీ వేరు హైడ్రా వేరని వెల్లడించారు. ప్రభుత్వ చర్యలతో హైదరాబాద్‌లో చెరువులకు పూర్వవైభవం వస్తుందని అన్నారు. మూసి ప్రక్షాళన చేస్తామని గతంలో కెసిఆర్ చెప్పారని గుర్తుచేశారు. కెసిఆర్ ఎక్కడ దాక్కున్నారో కెటిఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రాదూకుడుతో బాధపడుతున్నది బిఆర్ఎస్ వాళ్ళేనని అందువల్ల ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్‌లో నిర్మాణాలనే హైడ్రా కూల్చుతుంటే సోషల్ మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మహేష్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



**317 జివో ను వెంటనే పరిష్కరిస్తాం : మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ:** 317 జివోను వెంటనే పరిష్కరిస్తామని మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ హామి ఇచ్చారు. 317జివో సమస్యను పరిష్కరించాని తమకు న్యాయం చేయాలని గాంధీభవన్ ఎదట రహదారిపై ఉద్యోగ ఉపాధ్యాయులు నిరసన చేయగా వారితో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండసురేఖ, టిపిసిసి అధ్యక్షుడు వారితో చర్చలు జరిపారు. 317జివోపై దృష్టిసారించామని మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో ఉపసంఘం సైతం వేశామని తెలిపారు. 2021 డిసెంబరులో ఈ జివో అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిందని సమస్యను తాము పరిష్కరిస్తామని హామి ఇచ్చామని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 317 జివో తెచ్చిన వాళ్ళే ఇప్పుడు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆరోపిం చారు. ఎట్టిపరిస్థితిలో 317 జివో బాధితులకు న్యాయం చేస్తామని హామి ఇచ్చారు. కమిటి సభ్యులు శ్రీధర్ బాబు అమెరికాకు వెళ్ళారని అసెంబ్లీ సమావేశాల వల్ల కమిటీ సమావేశాలు జరగలేదని చెప్పారు. సబ్‌కమిటీ అధ్యయనం తరువాత ఉద్యో గుల న్యాయమైన కోర్కెను పరిష్కరిస్తామని తెలిపారు.

## చేనేత వృత్తి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం

### కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



బుధవారం ప్రదర్శనలో ఏర్పాటు చేసిన రాట్నంను తిప్పుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 2,ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన చేనేత వృత్తి అతిపురాతనమైనదని, చేనేత వృత్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిదని తెలంగాణ అగ్రికల్చర్, హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్ మినిస్టర్ తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం అమీర్‌పేట్ కమ్మసంఘంలో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్పెషల్ ఈవెంట్ ఎక్స్‌పో పేరిట ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లా డుతూ చేనేత వృత్తులు కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయని,ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా ఉంటుందన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో చేనేతలకు మార్కెటింగ్ అందించేలా కృషి చేస్తామన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, చేనేత వృత్తి కోసం పాటుపడిన అంజయ్య సలహాలు, సూచనలు తీసుకుని చేనేత వస్త్ర పరిశ్రమ అభివృద్ధి పథకంలోకి తీసుకువస్తామన్నారు. చేనేత కారుల ప్రోత్సాహనికి ముందుకు వచ్చిన మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కృషిని మంత్రి అభినందించారు. దేశంలోని పలురాష్ట్రాలకు చెందిన నిష్ణాతులైన చేనేత కారుల సిల్క్ కాటన్ వస్త్రాలు ఎక్స్‌పోలో ఉన్నాయన్నారు. ఈనెల15వ తేదీవరకు ఈచేనేత పరిశ్రమ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ వీవర్స్ సర్వీస్ డాక్టర్ అరుణ్‌కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో కమ్మసంఘం ఫౌండర్ సిబీరావు, స్టేట్ హ్యాండ్లూమ్ అడిషనల్ డైరెక్టర్ వెంకటేషమ్, శివ కుమార్, పోచంపల్లి కోఆపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్లరరాజకీయాలు మానుకో కెటిఆర్

### మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరిక

**హైదరాబాద్,అక్టోబరు 2,ప్రభాతవార్త:** రాష్ట్ర పాలనలో రాహుల్‌గాంధీ ప్రస్తావన తేవడం కెటిఆర్ అవివేకమని చిల్లర రాజకీయాలు మానుకో అంటూ రాష్ట్ర బిసి,రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గాందీభవన్‌లో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ మాట్లా డిన తీరు అభ్యంతరంగా ఉందని అసలు మూసీ ప్రక్షాళనపై బిఆర్ఎస్ వైఖరీ ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. మూసి బాదితులకు ప్రత్యామ్నయం చూపకుండా ఒక్క ఇల్లుకూడా కూల్చబోమని కూలగొట్టమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పేదల పార్టీ కాంగ్రెస్ రాష్ట్రాన్నిఅన్నిరంగాలలో అభివృద్ధి చేశామని తెలిపారు. వీలైతే ప్రతిపక్షంగా బాధ్యతతో నిర్మాణాత్మక సూచనలు ఇవ్వండి అని కోరారు. రాహుల్‌గాంధీ ప్రస్తావన చేయడం ఆయన అవివేకానికి నిదర్శనం అని అన్నారు.

## మహిళలు తలుచుకుంటే బిఆర్ఎస్ నేతలు రోడ్లపై తిరగరు

### మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, అక్టోబరు 2,ప్రభాతవార్త :** భారత రాష్ట్రసమితి వర్కింగ్ ప్రసిడెంట్ మహిళపట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారని ఆయన తన పద్ధతులను మార్చుకోవాలని లేదంటే చెప్ప దెబ్బలు తప్పవని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ఒక వీడియో ప్రకటనలో హెచ్చరించారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క,ఇతర నాయకులపై బిఆర్ఎస్ సోషల్ మీడియా ట్రోల్ చేస్తూ వ్యక్తిత్వ హననంకు పాల్పడుతున్నారని ఇది సభ్యసమాజం ఆయన ప్రవర్తన తీరుతో తలవంచుకొంటున్నదని అన్నారు. బస్సుల్లో తిరిగే మహిళలను క్యాబరే డాన్సర్స్‌గా చిత్రీకరిస్తూ బ్రేక్ డ్యాన్స్‌లు అంటు సెటైర్లు వేసి మనోభావాలు దెబ్బతీశారని ఆవేదన చెందారు. మహిళలను కించపరిచిన ఎవ్వరూ కూడా చరిత్రలో బాగుపడలేదని ఆమె అన్నారు. మహిళలను అవమాన పరుస్తూ జీవితాలతో చెలగాటం ఆడుకున్న కెటిఆర్‌ను సభ్యసమాజం నుంచి వెలివేయాలని ఆమె అన్నారు. ఇప్పటికైనా కెటిఆర్ తన విధానాలు మార్చుకోవాలని మంత్రి కొండ సురేఖకు అదే విధంగా సీతక్కకు భేషరుతుగా క్షమాపణచెప్పాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ పార్టీ ఏనాడు కూడా మహిళలను గౌరవంగా చూడలేదని గతంలో ఆయన మంత్రి మండలిలో మహిళలకు చోటు కూడా ఇవ్వలేదని ఆమె తెలిపారు. మహిళలు తలుచుకుంటే బిఆర్ఎస్ నాయకులు రోడ్లపై తిరుగరని ఇకనైనా ఒళ్ళు దగ్గరపెట్టుకొని వ్యవహరించాలని ఆమె హెచ్చరించారు.

## డాటా సరిగా లేక రుణమాఫీ ఆలస్యం

### హామీ ప్రకారం సిఎం రుణమాఫీ చేశారు, కేంద్రం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు: మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 2,ప్రభాతవార్త:** కాంగ్రెస్ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నా సిఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేశారని రూ.31 వేల కోట్ల రూపాయల రుణమాఫికి తీర్మానం చేసి 18వేల కోట్లు బ్యాంకుల ఖాతాలో వేశారని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో మాట్లాడుతూ ఎనిమిది నెలల లోపే రుణమాఫీ చేశాం మిగితావి డాటా సరిగా లేకపోవడంతో బ్యాంకు ఖాతాలో వేయడంలో ఆలస్యం అవుతుందని అన్నారు. బిజెపి నేతలు రాజకీయంగా ఉనికిని పెంచుకోవడానికి తెలంగాణలో బలంపెంచుకోవాలని రుణమాఫి జరగలేదని దీక్ష చేశారు అయితే అంతకంటే ముందు గత పదేళ్ళ క్రితం నల్లధనం బయటి దేశాలనుంచి తీసుకొచ్చి ప్రతి ఒక్కరి అకౌంట్లలో లక్షల రూపాయల డబ్బుల వేస్తా అని మోడీ ఇచ్చిన హామి ఇంతవరకు ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఏడాడికి రెండు కోట్ల చొప్పన 22కోట్ల మంది యువతకు ఉపాధి ఎందుకు చూపలేదని ఆయన నిలదీశారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తా అని చెప్పిన రైతుల నడ్డివిరిగిపోయే నల్లచట్టాలు చేసింది మీ మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కాదా అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. దీక్షచేస్తున్న రైతులను తొక్కి చంపిన చరిత్ర మీ పార్టీ నేతలదే కదా అని ఆయన అన్నారు.గ్యాస్ ధర పెంచారు డీజిల్ ధర పెంచారు బిజెపి వాళ్ళ కండ్లు నెత్తికెక్కాయి అని అన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రాక్టికల్‌గా ఉంటారు బిజెపి నేతలు నటనలోపుట్టి నటనలో పెరిగారని ఆయన అన్నారు. బిజెపి నేతలు డ్రామా నేతలు అని అన్నారు. రాహుల్‌గాంధీపై నిందవేయడం సరికాదు గాంధీ కుటుంబం గురించి అందరికి తెలుసు అని జగ్గారెడ్డి అన్నారు. మూసి డబ్బులతోనే రాహుల్‌గాంధీ బతుకాలిఅని అనుకుంటాడా అని ఆయన ఆశ్చర్యం వ్యక్తంచేశారు. మా ప్రభుత్వాని చెడ్డపేరు తేవాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. హైడ్రా మీద ఆచితూచి సిఎం ఆలోచన చేస్తున్నారు జాగ్రత్త చేసేందుకే నేను ప్రకటన చేశానని అన్నారు. కొందరు అధికారులకు బిఆర్ఎస్‌తో సోపతి పోలేదు అని ఆయన అన్నారు.




## ఎక్సైజ్ శాఖ అంటేనే వెన్నులో వణుకు పుట్టించాలి

### గత నెలలో సిబ్బంది పనితీరు అభినందనీయం

### ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు2, ప్రభాతవార్త :** చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారికి ఎక్సైజ్ శాఖ అంటేనే వెన్నులో వణుకు పుట్టించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. సెప్టెంబర్ నెలలో ఎక్సైజ్ శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్షలో ఉత్తమ పనితీరు కనబరచినందుకు గాను సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టడానికి నిరంతరం శ్రమిసున్న ఎక్సైజ్ శాఖ ఒకే నెలలో భారీ మొత్తంలో గంజా, డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకోవడం, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ రవాణాకు కళ్లెం వేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెలలో హైదరాబాద్ నగరంలోని ధూల్‌పేటతో పాటు పలు ప్రాంతాలు, ఖమ్మంతో పాటు వివిధ జిల్లాలలో భారీగా గంజా పట్టుబడటం మిగతా నెలలతో పోలిస్తే గత నెలలో ఎక్కువగా నమోదు కావడం పట్ల సిబ్బందికి విధుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. ప్రధానంగా పెద్ద అంబర్‌పేటలో 170 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం, బంజారాహిల్స్, మాదాపూర్ ప్రాంతాల్లో ఉన్న పబ్బుల్లో తనిఖీలు నిర్వహించి డ్రగ్స్ వినియోగించిన వారిని గుర్తించడానికి డిటెక్షన్ కిట్స్‌తో పరీక్షలు నిర్వహించగా, నలుగురికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఢిల్లీ, హర్యానా, గోవా ప్రాంతాలకు చెందిన మద్యం అంటూ ఖరీదైన మద్యం బాటిళ్లలో కల్తీ మద్యం నింపి అమ్మకాలు జరపడం, పసుపు పాకెట్లలో గంజాయి అమ్మకాలు చేపట్టడం వంటి కేసులను నమోదు చేయడం పట్ల సిబ్బందిని అభినందించారు. వీటన్నింటితో పాటు గోవాకు టూరిస్టులుగా వెళ్లి తిరుగు ప్రయాణంలో మూడు విమానాల్లో రూ.12 లక్షల విలువ చేసే 415 ఖరీదైన మద్యం బాటిళ్లను తీసుకు రాగా, రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో జరిపిన తనిఖీల్లో వాటిని పట్టుకోవడం జరిగిందని వివరించారు. హైదరాబాద్ నగరానికి గంజాయికి కేంద్రంగా ఉన్న ధూల్‌పేటలో గంజాయి దందాకు కళ్లెం వేయగలిగామనీ ఇందుకోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది అంకితభావంతో అలుపెరుగని పోరాటం చేశారని చెప్పారు.

## ఉత్తమ్‌కు ఫోన్ చేసి సంతాపం తెలిపిన రాహుల్

**హైదరాబాద్,అక్టోబరు 2,ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బుధవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఫోన్ చేసి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. మూడు రోజుల క్రితం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి స్వర్గస్తులవడంతో ఆయన మరణంకు దారితీసిన ఆరోగ్యపరిస్థితులను ఆయన అడిగి తెలుసుకున్నారు. మీ కుటుంబంలో చోటు చేసుకున్న పూడ్చలేని ఈ లోటును ఎదుర్కొనేందుకు భగవంతుడు మీకు మనోధైర్యం కల్పించాలని అన్నారు.పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడి లెటర్ హెడ్‌పై రాహుల్ సంతాప సందేశంతో కూడిన లేఖను మంత్రికి పంపారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కూడా ఉత్తమ్ నివాసంకు వెళ్ళి పురుషోత్తమ్‌రెడ్డి చిత్రపటంకు నివాళ్ళు అర్పించారు.

## లీగల్ నోటీసులు ఎన్ని పంపినా అక్రమాలు బయటపెడుతూనే ఉంటా

### ఎక్స్‌వేదికపై ఎంపి అనీల్‌కుమార్ యాదవ్

**హైదరాబాద్,అక్టోబరు 2,ప్రభాతవార్త:** హరీష్ రావు ఎన్ని లీగల్ నోటిసులు పంపినా పదేళ్ళలో నువ్వు చేసిన అక్రమాలను బయటపపెడుతూనే ఉంటాయని 'ఎక్స్"వేదికపై ఎంపి అనీల్ యాదవ్ ట్వీట్ చేశారు.సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలో రంగనాయక సాగర్ ప్రాజెక్టు పక్కనే ఉన్న హరీష్‌రావు విలాసవంతమైన ఫాంహౌజ్ అక్రమాల చిట్టా చెప్పాలంటే అనేకం ఉన్నాయని తెలిపారు. రంగనాయకసాగర్ ప్రాజెక్టు కోసం సర్వేనెంబర్ 402లో 2.36ఎకరాలభూమి సేకరణ చేయలేదు కానీ పక్కనే ఉన్న రైతువి 2.08 ఎకరాలు సేకరించారని అన్నారు. హరీష్‌రావు ఇరిగేషన్ మంత్రి అయినందుకు సేకరించలేదా అని ప్రశ్నించారు. అదే విధంగా 13 ఎకరాల మీ గెస్టహౌజ్‌భూమి సేకరించలేదు మా అళ్ళులు పోటి పడి ఫాంహౌజ్‌లు కట్టుకున్నారని అన్నారు.

## తెలంగాణ పర్యాటక రంగానికి నూతన జవసత్వాలు

### పర్యాటక బ్రాండింగ్, ప్రమోషన్‌పై ఫోకస్

### టూరిజం ప్రమోషన్‌లో అన్ని వర్గాలకు భాగస్వామ్యం

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త :** తెలంగాణ పర్యాటక రంగానికి నూతన జవసత్వాలు సంతరించేలా పర్యాటక శాఖ వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ప్రపంచ పర్యాటక ముఖ చిత్రంలో తెలంగాణ కీలక స్థానంలో ఉండాలనే సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా పర్యాటక రంగ అభివృద్ధి బ్రాండింగ్ వంటి అంశాల దృష్టి సారించింది. ఇందులో భాగంగా రాష్ట్ర పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి తగిన ప్రాచుర్యం కల్పించి ప్రోత్సహించేందుకు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా జిల్లాల్లోని పర్యాటక ప్రదేశాల్లో విస్తృతంగా పర్యటిస్తూ టూరిజం ప్రమోషన్‌లో సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేస్తున్నారు. మరోవైపు, ఐటీ ఉద్యోగులు, యువత వివిధ సంఘాల నేతలు స్థానికుల సహకారంతో తెలంగాణ పర్యాటక ప్రాంతాల గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. టూరిజం ప్రమోషన్‌లో భాగంగా ఐటీ ఉద్యోగులకు హరిత హోటల్స్‌లో 15 శాతం డిస్కౌంట్ కల్పిస్తున్నారు. దీంతో ఐటీ ఉద్యోగులు వారాంతాల్లో పర్యాటక ప్రాంతాలను సందర్శించడంతో పాటు తద్వారా పర్యాటక శాఖకు భారీగా ఆదాయం సమకూరుతుందని భావిస్తున్నారు. ఈ ప్రయోగం విజయవంతమైతే దీన్ని మరిన్ని ప్రైవేట్ కంపెనీ ఉద్యోగులకు విస్తరించనున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో ప్రత్యేకమైనవనీ, చరిత్ర, వారసత్వ సంపద, ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన జలపాతాలు, జలవనరులు, సెలయేర్లు, దేవాలయాలు, ఎకో టూరిజం, ట్రైబల్ టూరిజం, ట్రైబల్ సంస్కృతి, మెడికల్ టూరిజం వంటి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని టూరిజం శాఖ అధికారులు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నో వైవిద్యమైన ప్రదేశాలు ఉన్న తెలంగాణలో పర్యాకట రంగం కనీస అభివృద్ధికి కూడా నోచుకోలేదని దేశవ్యాప్తంగా వివిధ విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, ఇతర ప్రాంతాల్లో తెలంగాణ పర్యాటక ప్రాంతాలను ప్రదర్శించి విస్తృత ప్రచారం నిర్వహించనున్నారు. త్వరలోనే కొత్త పర్యాటక శాఖ వెబ్‌సైట్‌ను లాంచ్ చేసేందుకు పర్యాటక శాఖ అధికారులు యోచిస్తున్నారు.

## సన్న ధాన్యం అవుట్ టర్న్ రేషియోను తేల్చండి

### రా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి

**హైదరాబాద్,అక్టోబరు 2, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం మార్కెటింగ్ సీజనుకు సంబంధించి సన్న రకసం ధాన్యం విషయంలో అవుట్ టర్న్ రేషియోను తేల్చాలని రా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అవుట్ టర్న్ తేల్చకుండా ముందుకెళ్తే సిఎమ్మార్ బియ్యంకు సమస్యలు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు హైదరాబాద్‌లో గణపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన రా రైస్ మిల్లర్ల రాష్ట్ర స్థాయి సమావేశంలో పలు కీలక తీర్మానాలు చేసింది. వానాకలం ధాన్యంలో అవుట్ టర్న్ రేషియోను తేల్చిన తదుపరి ధాన్యం దించాలని సూచించింది. ఇందుకోసం టెస్ట్ మిల్లింగ్ చేయించాలని తెలిపింది. టెస్టు మిల్లింగ్‌లో ఎంత శాతం బియ్యం వస్తే అంత ఇస్తామని స్పష్టం చేసింది. ఇప్పటికే వానాకాలం ధాన్యం దించుకోబోమని రైస్ మిల్లర్లు కలెక్టర్లుకు వినపత్రాలు సమర్పించినట్లు పేర్కొంది. ఇదే బాటలో రా రైస్ మిల్లర్లు కూడా నడవాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

# నేడే మహిళల ప్రపంచ కప్ స్టార్ట్



**టైటిల్ ఫేవరెట్‌గా భారత్ టీం**

**తొలిసారి వరల్డ్ కప్పు కొట్టడంపై గురి**

**ఢిల్లీ:** అభిమానులందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల టీ20 వరల్డ్ కప్ టోర్నీకి రంగం సిద్ధమైంది. దుబాయ్ వేదికగా ఈ నెల 3వ తేదీన మహిళల టీ 20 ప్రపంచ కప్ ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో టీమిండియా మహిళల జట్టు హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. 15 ఏళ్ల సుదర్ఘీ నిరీక్షణకు తెరదించి ఎలాగైనా ఈసారి దేశానికి కప్పు అందించాలనే పట్టుదలతో భారత్ మహిళా జట్టు బరిలోకి దిగుతోంది. అన్ని విభాగాల్లోనూ సమిష్టిగా రాణించి టీ20 వరల్డ్ కప్ టైటిల్‌ను ఎగరేసుకుపోవాలని హర్మన్ సేన ఉవ్విళూరుతోంది. ఈ క్రమంలో టీమిండియా మహిళా జట్టు మంచి బ్యాటింగ్ లైనప్, పటిష్టమైన బౌలింగ్ విభాగంతో పాటు అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో టీమిండియా బలమైన జట్టుగా ఈ మెగా టోర్నీ బరిలోకి దిగుతోంది. విధ్వంసకర బ్యాటర్లు, విన్నింగ్ ఆల్ రౌండర్లు టీమిండియా సొంతం. ఇక హర్మన్ ప్రీత్ కౌర్ ప్రస్తుతం టీమ్ కెప్టెన్‌గా ఉంది. తనదైన దూకుడు బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పేయగల సామర్థ్యం ఉన్న బ్యాటర్. 2017 ప్రపంచ కప్‌లో ఓ మ్యాచ్‌లో 171 పరుగులు బాది సత్తా చాటింది. 173 టీ20ల్లో 3,426 పరుగులు చేసింది. అందులో ఒక సెంచరీ, 12 అర్ధ శతకాలు ఉన్నాయి. కాగా 2023 ప్రపంచ కప్‌లో 5 మ్యాచ్‌ల్లో 118 పరుగులు చేసి ఫర్వాలేదనిపించింది. ఇక ప్రపంచ క్రికెట్‌లో అత్యంత నిలకడైన బ్యాటర్లలో స్మృతి మంధన ఒకరు. ఆమె భారత్ మహిళా జట్టు టాప్ ఆర్డర్‌కు ప్రధాన బలం. అద్భుతమైన స్ట్రోక్ ప్లేతో దూకుడుగా బ్యాటింగ్ చేయడంలో మంధన దిట్ట. ఒత్తిడిని ఎదుర్కొని రాణించగలగడం స్మృతిలో ఉన్న స్పెషల్. 141 టీ20లు ఆడిన మంధన 3,493 పరుగులు చేసింది. అందులో 26 అర్థ శతకాలు ఉన్నాయి. 2023 టీ20 మహిళల వర్డ్ కప్‌లో 4 మ్యాచ్‌లోలన 151 పరుగులతో రాణించింది. కాగా టీమిండియాలో దూకుడైన బ్యాటర్ షఫాలీ వర్మ, ఈ యువ ప్లేయర్ ఇటీవల కాలంలో నిడకడగా రాణిస్తోంది. ప్రత్యర్థి జట్ల అగ్ర బౌలర్లను సౌతం ఎదుర్కొని భారీ పరుగులు చేస్తోంది. 81 టీ20 ఆడిన షఫాలీ 1,948 పరుగులు చేసింది. అందులో 10 అర్థ శతకాలు ఉన్నాయి. అలాగే బౌలింగ్‌లో 10 వికెట్లు పడగొట్టింది. గత ఏడాది 2023 టీ20 వరల్డ్ కప్‌లో షఫాలీ 5 మ్యాచ్‌ల్లో 102 పరుగులు చేసింది. అలాగే భారత మహిళల జట్టుకు దొరికిన అద్భుతమైన ఆల్ రౌండర్ దీప్తి శర్మ. ఆమె బ్యాట్, బంతితో అదరగొడుతుంది. మిడిల్ ఓవర్లలో ఆమె ఆఫ్ స్పిన్‌తో ప్రత్యర్థి జట్లు బ్యాటర్లను ముప్పుతిప్పలు పెడుతోంది. 117 టీ20ల్లో పాల్గొన్న దీప్తి 1,020 పరుగులు చేసింది. అందులో 2 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే 131 వికెట్లు పడగొట్టింది. గత ఏడాది టీ20 వరల్డ్ కప్‌లో దీప్తి 5 మ్యాచ్‌ల్లో 27 పరుగులు, 6 వికెట్లు తీసింది. కాగా యువ పేసర్ రేణుకా సింగ్ ఠాకూర్ బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగలదు. తనదైన శైలిలో బంతులను వేసి ప్రత్యర్థి టాప్ ఆర్డర్‌ను ఇబ్బంది పెటుతుంది. ముఖ్యంగా యూఏఈ వంటి ఫాస్ట్ ట్రాక్ పిచ్‌లపై రేణుక రెచ్చిపోవడం విశేషం. ?ఇప్పటి వరకూ 47 టీ20లు ఆడిన రేణుక 50 వికెట్లు పడగొట్టింది.

## మహిళల వరల్డ్ కప్ వార్మప్ మ్యాచ్‌లో..

# దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన భారత్

**ఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 వరల్డ్ కప్-2024 సన్నాహాల్లో భాగంగా జరిగిన వార్మప్ మ్యాచ్‌ల్లో భారత్ జట్టు అదరగొట్టింది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ప్రత్యర్థులను భారత్ చిత్తు చేసింది. దుబాయ్ వేదికగా జరిగిన దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో ప్రాక్టీస్ మ్యాచ్‌లో టీమిండియా 28 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హర్మన్ ప్రీత్ కౌర్ సేన 7 వికెట్లు నష్టానికి 144 పరుగులు చేసింది. భారత్ బ్యాటర్లలో దీప్తి శర్మ 2 ఫోర్లు, 35 పరుగులతో నాటౌట్‌గాను, రిచా ఘోష్ 36 పరుగులు, 2 ఫోర్లు, 2



సిక్స్‌లతోను, జెమీమా రోడ్రిగ్స్ 30 పరుగులు, 3 ఫోర్లతోను రాణించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో అయిబొగా ఖాక 25 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టింది. 145 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 116 పరుగులు చేసింది. ఇక దక్షిణాఫ్రికా బ్యాటర్లలో లారా వోల్వార్ట్ 29 పరుగలతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. భారత్ బౌలర్లలో ఆశా శోభన 2 వికెట్లు పడగొట్టగా, దీప్తి శర్మ 2 వికెట్లు, శ్రేయంకా పాటిల్ 2 వికెట్లు, హర్మన్ ప్రీత్ కౌర్ 2 వికెట్లు సాధించారు. ఇక ప్రధాన టోర్నీ ఈ నెల 3వ తేదీ నుండి ప్రారంభం కానుంది. టీమిండియా తమ తొలి మ్యాచ్‌ను 4వ తేదీన న్యూజిలాండ్‌తో తలపడనుంది.




# భారత్ వేదికగా ఖో ఖో తొలి వరల్డ్ కప్

**ఢిల్లీ:** భారత్ చరిత్రలో మొట్ట మొదటి సారిగా ఖో ఖో వరల్డ్ కప్-2025ను నిర్వహించనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాట్లు చేస్తోంది. భారత్ వేదికగా 2025లో ఖో ఖో ప్రపంచ కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ టోర్నీలో 24 దేశాలు పాల్గొననున్నాయి. మొత్తం 16 పురుష, మహిళల జట్లు పోటీల్లో తపడే అవకాశాలు ఉన్నాఇయ. 2032 ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా ఈ వరల్డ్ కప్ ఖో ఖో పోటీలను నిర్వహిస్తోంది. అయితే ప్రపంచ కప్‌కు ముందు ఈ ఆటను మరింత ఎక్కువ మందికి చేరేలా ఖో ఖో ఫెడరేషన్ ప్రణాళిక రచిస్తోంది. ఇందులో భాగంగా దాదాపు 10 నగరాల్లో 200 పాఠశాలల్లో ఖో ఖో గేమ్‌ను ప్రమోట్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వరల్డ్ కప్ పోటీలకు ముందు ఒక ప్రత్యేకమైన డ్రైవ్‌తో దేశంలో కనీసం 50 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యానిననిర్ధారించుకుంది. కాగా ఖో ఖో క్రీడకు సంబంధించి దాని మూలాలు భారత్‌లోనే ఉన్నాయి. భారత్‌లో ఈ ఆటకు సూపర్ క్రేజ్ ఉంది. ఇక్కడ ఈ గేమ్ ఆడే అథ్లెట్లు కూడా ఎక్కువగానే ఉన్నారు. భారత సంస్కృతిక క్రీడ అయినటువంటి ఖో ఖో ఇప్పుడు సరిహద్దులు దాటి వివిధ ప్రపంచ దేశాలకు విస్తరించింది. ప్రస్తుతం ఖో ఖో ప్రపంచ వ్యాప్తంగా 54 దేశాల్లో ఆడుతున్నారు. ఈ సందర్భంగా ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ సుదాంశూ మిత్తల్ మాట్లాడుతూ భారత్‌లో తొలి ప్రపంచ కప్ నిర్వహించేందుకు సంతోషిస్తున్నట్లు తెలిపారు. ఈ వరల్డ్ కప్ కేవలం పోటీల కోసమే కాకుండా ప్రపంచంలోని వివిధ దేశాలను ఒక్కతాడిపైకి తెచ్చి, ఈ క్రీడకు విశ్వ వ్యాప్తంగా క్రేజ్‌తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో ఖో ఖో ఆటను చూడడం మా కల అని, దాన్ని సాకారం చేసుకోవడానికి ఈ వరల్డ్ కప్ నిర్వహణ తొలి అడుగని తెలిపారు.

# గెలుపు దిశగా యువ భారత్

**ఢిల్లీ:** అండర్-19 యూత్ టెస్ట్ మ్యాచ్‌లో యువ భారత్ ఆటగాళ్లు గెలుపు దిశగా సాగుతున్నారు. చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఈ యూత్ టెస్ట్ మ్యాచ్‌లో యంగ్ ఇండియా మరో 85 పరుగులు చేస్తే విజయ తీరాలకు చేరుతుంది. భారత్ చేతిలో మరో 5 వికెట్లు ఉన్నాయి. వైభవ్ సూర్యవంశీ 1 పరుగులు, విహాస్ మల్హోత్రా 11 పరుగులు, నిత్య పాండ్యా 51 పరుగులు, కేపీ కార్తికేయ 35 పరుగులు, సోహమ్ పట్వర్ధన్ 10 పరుగులతో ఔట్ కాగా, అభిగ్యాస్ కుందు 11 పరుగులు, నిచల్ కుమార్ 1 పరుగుతో ప్రస్తుతం క్రీజ్‌లో ఉన్నారు. మూడో రోజు టీ విరామ సమయానికి భారత్ జట్టు స్కోరు 5 వికెట్లు నష్టానికి 127 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లలో ఎయిడెన్ ఓ కాన్నర్, విశ్వ రామ్‌కుమార్ తలో 2 వికెట్లు పడగొట్టగా, థామస్ బ్రౌన్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. అంతకు ముందు యువ స్పిన్నర్ మొహమ్మద్ ఎనాన్ ధాటికి ఆస్ట్రేలియా సెకండ్ ఇన్నింగ్స్‌లో 214 పరుగులకు ఆలౌట్ అయింది. ఎనాన్ 6వికెట్లు తీసిఆస్ట్రేలియా పతనాన్నిశాసించాడు. సోహమ్ పట్వర్ధన్ 3 వికెట్లు, ఆదిత్య సింగ్ ఒక వికెట్ పడగొట్టారు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో రిలే కింగ్‌సలో 48 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇక ఓపెనర్ వైభవ్ సూర్య వంశీ సుడిగాలి శతకంతో 62 బంతుల్లో 104 పరుగులు చేసి విరుచుకుపడటంతో యువ భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 296 పరుగులు చేసింది. మరో ఓపెనర్ విహాన్ మల్హోత్రా 76 పరుగులతో అర్ధ సెంచరీ చేసి రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో విశ్వరామ్ కుమార్4 వికెట్లు, థామస్ బ్రౌన్ 3 వికెట్లు, అడ్డిసన్ షెరీఫ్ 2 వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 293 పరుగులకు ఆలౌట్ అయింది. రిలే కింగ్సెల్ 53 పరుగులు, ఎయిడెన్ ఓ కాన్నర్ 61 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించారు. భారత్ బౌలర్లలో సమర్థ్ నాగరాజ్ 3 వికెట్లు, మొహమ్మద్ ఎనాన్ 3 వికెట్లు పడగొట్టగా, ఆదిత్య రావత్ 2 వికెట్లు, ఆదిత్య సింగ్, సోహమ్ పట్వర్ధన్ తలో వికెట్ దక్కించుకున్నారు.



## రంజీ ట్రోఫీకి హైదరాబాద్


# కెప్టెన్‌గా తిలక్

**ఢిల్లీ:** దేశవాళీ ఫస్ట్ క్లాస్ క్రికెట్ టోర్నీ రంజీ ట్రోఫీని తొలి రెండు మ్యాచ్‌ల్లో పాల్గొనే హైదరాబాద్ జట్టును ప్రకటించారు. భారత్ యువ క్రికెటర్ ఠాకూర్ తిలక్ వర్మ హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇక వైస్ కెప్టెన్‌గా రాహుల్ సింగ్‌ను నియమించారు. గ్రూప్ బిలో ఉన్న హైదరాబాద్ జట్టు తమ తొలి మ్యాచ్‌ను హైదరాబాద్‌లో ఈ నెల 11వ తేదీ నుండి గుజరాత్ జట్టుతో తలపడనుంది. అలాగే రెండో మ్యాచ్‌ను డెహ్రాడూన్‌లో ఈ నెల 18వ తేదీ నుండి ఉత్తరాఖండ్‌తో ఆడుతుంది. ఇక హైదరాబాద్ రంజీ జట్టులో తిలక్ వర్మ (కెప్టెన్), రాహుల్ సింగ్ (వైస్ కెప్టెన్), సీవీ మిలింద్, తన్మయ్ అగర్వాల్, రోహిత్ రాయుడు, తనయ్ త్యాగరాజన్, అనికేత్‌రెడ్డి, కన్నాల నితేశ్, అభిరత్‌రెడ్డి, హిమ తేజ, రాహుల్ రాధేశ్, రక్షణ్‌రెడ్డి, కార్తికేయ కక్, శరణు నిశాంత్, ధీరజ్‌గౌడ్ ఉన్నారు. కాగా స్టాండ్ బైస్ లో బుద్ధి రాహుల్, వరుణ్‌గౌడ్, రిషబ్ బస్లాస్, భగత్ వర్మ, అజయ్ దేవ్‌గౌడ్, హెడెచ్ కోచ్‌గా వినీతన సక్సేనా, అసిస్టెంగ్ కోచ్‌గా ఎస్ఎస్ అమిత్, ఫీల్డింగ్, స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ అర్జున్ హోయ్‌సాలా, ఫిజియో సవ్యసాచి, వీడియో ఎనలిస్గ్‌గ కృష్ణారెడ్డి, మసాజర్ సయ్యద్ సాజిద్‌లను నిమించారు.

# వాణిజ్యం

# రియాల్టీరంగంపై సంస్థాగత ఇన్వెస్టర్ల జోష్!

**ముంబయి, అక్టోబరు 2:** రియల్ ఎస్టేట్ రంగంలో సంస్థాగత పెట్టుబడులు జులై-సెప్టెంబరు మాసాల మధ్య 1148.7 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో 793.4 మిలియన్ డాలర్లుగా ఉన్న ఈ సంస్థాగత ఇన్వెస్టర్ల పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి. మొత్తంగా చూస్తే 45శాతం పెరిగి జులై -సెప్టెంబరులో 1.15 బిలియన్ డాలర్లకు చేరినట్లు డీలర్లు అంచనాలు వేస్తున్నారు. కాల్లీర్స్ కంపెనీ చేసిన సర్వే ప్రకారంచూస్తే 45శాతం పెట్టుబడులు పెరిగాయంటే భవిష్యత్తులో మంచి డిమాండ్‌ఉంటుందని విశ్లేషించారు. ఒక్క మూడో త్రైమాసికంలోనే ఈ రంగానికి 616.3 మిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. గత ఏడాది 79.1 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఏడురెట్లు పెట్టుబడులు పెరిగాయి. కోవిడ్ తర్వాత గృహనివాసాల విభాగంలో మాత్రం 72శాతం తగ్గింది. 340.3 మిలియన్ డాలర్లవరకూ వచ్చిన పెట్టుబడులు ఈ త్రైమాసికంలో 95.2 మిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఇక బహుళ వినియోగ ప్రాజెక్టుల్లో అయితే పెట్టుబడులు పెరిగాయి. 52.4 మిలియన్ డాలర్లకు చేరాయి. గతంలో కేవలం 27.2 మిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నాయి. ఇక డేటా సెంటర్లు, లైఫ్‌సైన్సెస్, సీనియర్ హౌసింగ్, హాలిడే హోమ్స్, స్టూడెంట్‌హౌసింగ్, స్కూళ్లు ఇతరవిభాగాలపరంగా చూస్తే జులై- సెప్టెంబరులో ఎలాంటి ఫండింగ్ రాలేదు. గత ఏడాది ఉన్న 72.2 మిలియన్ డాలర్లవద్దనే స్థిరంగా నిలిచాయి. మొత్తంగాచూస్తే కల్లీర్స్ అంచనాలప్రకారం దేశీయ పెట్టుబడులు 0.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. మొత్తం పెట్టుబడుల్లో 44శాతంగా మాత్రమే ఉన్నట్లు తేలింది. ఈ పెట్టుబడుల్లో కూడా అధికభాగం చెన్నై, ముంబయి ప్రాంతాల్లోనే ఎక్కువ ఉన్నాయి. 57 శాతం ఈ నగరాల్లోనే ఉన్నట్లుతేలింది. సంస్థాగత పెట్టుబడుల్లో బహుళ నగరాల్లో పెట్టుబడులు వాటా 30శాతానికి పెరిగింది. గురుగ్రామ్‌లోని 4ఎస్ సంస్థ ఎండి సంజు భదానా మాట్లాడుతూ పాలసీ వాతావరణం సానుకూలంగా ఉంది అన్నారు.



# అజాక్స్ ఐపిఒకు ఇన్వెస్టర్ల మద్దతు


**ముంబయి, అక్టోబరు 2:** అజాక్స్ ఇంజినీరింగ్ ఐపిఒపై ఇన్వెస్టర్ల ఆసక్తి పెరిగింది. దేశీయ స్టాక్ మార్కెట్లలో ఈకంపెనీకి కేదారా ఇన్వెస్ట్‌మెంట్స్ మద్దతు ఉండటంతో మార్కెట్‌లో ట్రేడర్ల దృష్టి ఈ కంపెనీపై పడింది. ఐపిఒను విడుదల చేసేందుకు సెబీ వద్ద కంపెనీ డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసింది. బెంగళూరు కేంద్రంగా వ్యాపారం కొనసాగిస్తున్న కంపెనీ మంచి ఆర్థిక పరిపుష్టితో ఉంది. ఐపిఒ ద్వారా 2.28 కోట్ల షేర్లను విక్రయిస్తుందని సమాచారం. ఐపిఒ నుంచి కంపెనీకి ఎలాంటి ఆదాయం ఉండదు. ఆఫర్‌ఫర్‌సేల్ కింద విక్రయిస్తోంది. ఎన్ఎస్ఇ, బిఎస్ఇల్లో ఏకకాలంలో లిస్టింగ్ చేయాలని భావిస్తోంది. ఐపిఒలో కేద్రా క్యాపిటల్‌కు చెందిన 74,36,800 షేర్లను విక్రయిస్తుంది. ఇదే క్రమంలో ఒఎఫ్ఎస్‌కింద 28,60,170 వాటాలను కృష్ణస్వామి, వవిజయ్, కళ్యాణి విజయ్‌లు విక్రయించనున్నారు. జాకబ్ టిటెన్‌జాన్‌ద్వారా 22,88,136 ఈక్విటీషేర్లు, జాకబ్ హాన్సెన్ ఫ్యామిలీ ట్రస్ట్‌కు ఉన్న 60,06,357 షేర్లు, సుసీజాన్ ద్వారా 14,30,085 ఈక్విటీషేర్లను విక్రయిస్తున్నా




యి. 1992లో ప్రారంభించిన అజాక్స్ ఇంజినీరింగ్ కంపెనీ సెల్ఫ్‌లోడింగ్ కాంక్రీట్ మిక్చర్లు, కాంక్రీటు ఉత్పత్తి బ్యాచింగ్ ప్లాంట్లు, కాంక్రీటు రవాణాకోసం ట్రాన్సిట్ మిక్సర్లు, బూమ్‌పంపులు, కాంక్రీటు పంపులు తయారీ, విక్రయాలు చేస్తుంది. కర్ణాటకలో కంపెనీకి నాలుగు అసెంబ్లీ, తయారీ ప్లాంట్లు ఉన్నాయి. 2025నాటికి మరో ఫెలిసిటీ అందుబాటులోకి తెస్తామని, 23 రాష్ట్రాల్లో 51 డీలర్‌షిప్‌లున్నాయని చెపుతున్న కంపెనీ లాభాల్లోనే ఉన్నట్లు సెబీకి చేసిన దరఖాస్తులో వివరించింది.

# ఔషధ పరిశోధన రంగం వృద్ధికి సూచనలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2:** దేశీయంగా ఫార్మాస్యూటికల్ పరిశోధన, అభివృద్ధి భవిష్యత్‌ను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తాయని డెలాయిట్, అసోచామ్ సంయుక్త నివేదిక తెలిపింది. ఈ దిశగా అనుమతుల ప్రక్రియను సులభతరం చేయడం, మేధో సంపత్తి హక్కులను కాపాడడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం కీలకమని పేర్కొంది. ఫార్మాస్యూటికల్స్ పరిశ్రమలో పరిశోధన, అభివృద్ధికి ఇప్పటికీ విధానపరమైన సవాళ్లు నెలకొంటున్నట్లు తెలిపింది. నియంత్రణ కార్యాచరణను ఆధునికీకరించడం, అంతర్జాతీయ నియంత్రణ సంస్థలతో భారత ఫార్మా రంం సమన్వయం చేసుకుంటుందని నివేదిక తెలిపింది. అయితే ఈ రంగం మరింత వృద్ధి చెందేందుకు ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లను అధిగమించాలని సూచించింది. నివేదికలోని వివరాల ప్రకారం, ఔషధ నియంత్రణల పరంగా అత్యాధునిక పరీక్షా కేంద్రాల కొరత ఉంది. తయారీ యూనిట్లలో క్వాలిటీ నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు బలమైన కార్యాచరణ లేదు. దాంతో ఫార్మాస్యూటికల్ పరిశోధన, అభివృద్ధి వెనకబడుతోంది. ఏకరూప నియంత్రణ నిబంధనలు అమలు చేసేందుకు కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయానికి అవకాశాలున్నాయి. ఇప్పటికే ఉన్న వివిధ నియంత్రణ సంస్థల మధ్య సమన్వయలోపం ఉంది. పాలనాపరమైన సమస్యల వల్ల ఔషధాలు, క్లినికల్ ట్రయల్స్ అనుమతులకు అదనపు సమయం అవసరమవుతుంది. ఫలితంగా అత్యున్నత నాణ్యతతో కూడిన క్లినికల్ పరిశోధనలకు భారత్ ఆకర్షణీయ కేంద్రంగా నిలవలేకపోతుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే నిబంధనల అమలుకు భారత్‌లో అధికంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇది సూక్ష్మ, చిన్న ఫార్మాస్యూటికల్ సంస్థలకు భారంగా మారుతుంది. అంతర్జాతీయంగా ఫార్మాస్యూటికల్ ఆర్అండ్‌డిలో భారత్‌ను మెరుగైన స్థానంలో నిలిపేందుకు స్పష్టమైన నియంత్రణలు, సరళీకృత ప్రక్రియలు అవసరమని ఈ నివేదిక సూచించింది.



# ఈస్ట్‌కోస్ట్ రైల్వేపై ఇన్వెస్టర్ల ఫోకస్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** ప్రభుత్వరంగ సంస్థ రైల్ వికాస్‌నిగమ్ మంగళవారం తూర్పుకోస్తారైల్వే నుంచి 283.69 కోట్ల ఆర్డర్ దక్కించుకోవడంతో ఇపుడు ఈ కంపెనీ స్టాక్ ఫోకస్‌లో ఉంది. 24నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తిచేయాల్సి ఉందని స్టాక్‌ఎక్ఛేంజీలకు ప్రాజెక్టు వివరాలను అందించింది. మార్కెట్లు చివరినిమిషంలో ఈ స్టాక్ వెలుగులోకి రావడంతో పాజిటివ్ ట్రెండ్‌లోకి సంస్థ స్టాక్స్ పరుగులు తీస్తున్నాయి. కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం 1.13 లక్షలకోట్లుగా ఉంది. కంపెనీ స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ.647 వద్ద ఉంటే 52 వారాల కనిష్టధర రూ.142.15 వద్ద ఉంది. పిఇ రేషియో 75.30గా ఉంది. డివిడెండ్ రాడులు 0.40శాతంగా ఉన్నాయి. ఈ స్టాక్ మంగళవారం నాటి ట్రేడింగ్‌లో పాజిటివ్‌గా ప్రారంభించినా చివరకు నష్టాల్లోనే ముగిసింది. ఆరునెలల స్టాక్ తీరు చూస్తే 100శాతం పెరిగి ఇన్వెస్టర్ల సొమ్మును రెండింతలు చేసింది. ఈ ఏడాది తొమ్మిదినెలల్లోనే కంపెనీ 188 శాతం లాభాలు అందించిందని తెలుస్తోంది. గత ఏడాది కూడా కంపెనీ 204 శాతం లాభాలు అందించిందని ట్రేడర్లు చెపుతున్నారు. ఐదేళ్లక్రితం లక్ష పెట్టి షేర్లు కొంటే ఇపుడు ఆ విలువ రూ.21.81 లక్షలకుపైగా చేరుతుందని కంపెనీ అధీకృత ట్రేడర్లు చెపుతున్నారు.



# బంగారు రుణాలిచ్చే వారికి ఆర్‌బిఐ హెచ్చరిక..


**న్యూఢిల్లీ, అక్టోబర్ 2:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బంగారంపై రుణాలు ఇచ్చే సంస్థల పనితీరులో అనేక అవకతవకలను గుర్తించిందని, వారి విధానాలు, పోర్ట్‌ఫోలియోలను సమీక్షించాలని కోరింది. రుణదాతలకు పంపిన సందేశంలో సెంట్రల్ బ్యాంకు మార్గదర్శకాలకు కట్టుబడి ఉండడంపై ఇటీవలి సమీక్షలో బంగారు ఆభరణాలు, ఆభరణాలపై ఇచ్చిన రుణాలకు సంబంధించి అనేక లోపాలు వెల్లడయ్యాయి. ఆర్‌బిఐ ప్రకారం, రుణాల సోర్సింగ్, వాల్యుయేషన్ కోసం థర్డ్ పార్టీలను ఉపయోగించడంలో లోపాలు, కస్టమర్ లేనప్పుడు బంగారం మదింపు, తగిన శ్రద్ధ లేకపోవడం, డిఫాల్ట్‌ల సందర్భంలో బంగారు రుణాలు, బంగారు ఆభరణాల ముగింపు వినియోగాన్ని ట్రాక్ చేయలేకపోవడంలో పారదర్శకత లేకపోవడం వంటి లోపాలు వేలం సమయంలో గుర్తించింది ఆర్‌బిఐ. రేటింగ్ ఏజెన్సీ ఇక్రా ఇటీవలి అధ్యయనం ప్రకారం, ఆర్‌బిఐ ఇటీవలి చర్యలు తీసుకున్నప్పటికీ, బంగారు రుణాలలో మంచి వృద్ధి ఉంది. మార్చి 2025 నాటికి వ్యవస్థీకృత రుణదాతల పోర్ట్‌ఫోలియో రూ.10 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. బంగారంపై రుణాలు ఇచ్చే వ్యాపారంలో నిమగ్నమైన అన్ని సంస్థలు తమ విధానాలను సమగ్రంగా సమీక్షించాలని, లోపాలను గుర్తించి, సకాలంలో సరైన దిద్దుబాటు చర్యలను ప్రారంభించాలని ఆర్‌బిఐ సూచించింది. ఆర్‌బిఐ నోటిఫికేషన్ ప్రకారం, అవుట్‌సోర్సింగ్ కార్యకలాపాలు, థర్డ్ పార్టీ సర్వీస్ ప్రొవైడర్లపై ఈ సంస్థలకు తగిన నియంత్రణ ఉందని కూడా నిర్ధారించుకోవాలని, గోల్డ్ లోన్ లెండింగ్ సంస్థలు తమ చర్య గురించి మూడు నెలల్లోగా ఆర్‌బిఐ సీనియర్ సూపర్‌వైజర్ మేనేజర్‌కి



తెలియచేయవచ్చని పేర్కొంది. ఈ విషయంలో మార్గదర్శకాలను పాటించకపోవడాన్ని రిజర్వ్ బ్యాంకు తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించింది.

# గిఫ్ట్ సిటీలో కాగ్నిజెంట్ సెంటర్

**అహ్మదాబాద్, అక్టోబరు 2:** గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజం కాగ్నిజెంట్ గుజరాత్ ఇంటర్నేషనల్ టెకిసిటీ (గిఫ్ట్ సిటీ) గాంధీనగర్‌లో టెక్‌ఫిన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. 2025




ఫిబ్రవరిలో ప్రారంభించనున్న ఈ కేంద్రాన్ని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సొల్యూషన్ల వ్యూహాత్మక కేంద్రంగా వినియోగించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ప్రధానంగా బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసులు, బీమా పరిశ్రమలకు సంబంధించిన క్లయింట్లకు ఆధునిక సాంకేతిక సొల్యూషన్లు అందిస్తామని తెలిపింది. ప్రాథమికంగా ఈ సెంటర్‌లో 500 మంది ఉద్యోగులకు ఉపాధి కల్పిస్తారు. వచ్చే మూడేళ్లలో ఈ సంఖ్య 2000కు పెంచుతామని కంపెనీ ప్రకటించింది. ప్రపంచ స్థాయి కంపెనీలను ఆకట్టుకోవడంలో గుజరాత్ మొదటిస్థానంలో ఉంది. గిఫ్ట్‌సిటీలో కాగ్నిజెంట్ కొత్తకేంద్రం ప్రతిబింబిస్తున్నట్లుగుజరాత్ సీఎం భూపేంద్రపటేల్ అన్నారు. కొత్త ఆవిష్కరణలు అభివృద్ధికి అత్యుత్తమ వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. కాగా టెక్‌ఫిన్ కేంద్రం ద్వారా బిఎఫ్ఎస్ఐ క్లయింట్లకు డిజిటల్ పరివర్తనంలో తోడ్పాటునిస్తామని కాగ్నిజెంట్ ప్రకటించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.